VASAVI GROUP
You dream. We deliver.

నిష్పక్షపాత వార్తల నిలయం
21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం
# నేటిధాత్రి
తెలుగు వార్త పత్రిక

## న్యాయవాదులకు ఆహ్వానం

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాలలో 21 సంవత్సరాల అనుభవం కలిగిన "నేటిధాత్రి" పత్రికలో "లీగల్ టీం" లో చేరడానికి జిల్లాల వారీగా ఐదు సంవత్సరాల అనుభవం కలిగిన ఆశావాహులైన న్యాయవాదులకు ఆహ్వానం.

ఆసక్తి కలిగిన న్యాయవాదులు బయోడేటాను కింది నెంబర్లకు వాట్సాప్ ద్వారా పంపించగలరు.

"నేటిధాత్రి" కార్యాలయము. రోడ్ నెం. 3, బంజరహిల్స్,హైదరాబాద్
9908658888, 9989138678, 6281849354

శుక్రవారం 19-12-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 223 రూ॥ 6.00



ఎక్స్‌క్లూసివ్ exclusive

# త్యాగాలెవరివి.. భోగాలెవరికి!!





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

## •త్యాగాలకు ఎదురుచూపులు.. భోగాలకు అవకాశవాదులు!!

## •పార్టీలన్నీ రంగులు మార్చే ఊసరవెల్లులే!

- 14 ఏళ్ల ఉద్యమానికి అక్కరకొచ్చిన వాళ్ళు పాలనకు పనికిరాలేదు.
- "జై తెలంగాణా" అని ఒక్కనాడు అనని వాళ్ళు పదవులు పొందారు?
- ఆస్తులమ్ముకొని పార్టీ కోసం పని చేసిన వాళ్ళు బికారిలైంద్రు?
- కనీసం గుర్తింపు రాక మానసికంగా కుంగిపోయింద్రు?
- పదేళ్లు ఆశతో ఎదురుచూసిన వాళ్లు ఎంతో మంది వున్నారు!

- ఇంకా "బీఆర్ఎస్" పెద్దల పల్లకి మోస్తూనే వున్నారు?
- ఆశల పల్లకిలో ఊరేగుతున్నారు?
- పార్టీ పెద్దలు ఇంకా మభ్యపెడుతూనే వున్నారు?
- ఉద్యమ కాలంలో జైలు పాలైనవారు పదవులు దక్కక కుమిలి పోతున్నారు?
- మధ్యలో వచ్చిన వారు పదవులు దక్కించుకున్నారు?
- పార్టీలో పెత్తనం వాళ్లే చేస్తున్నారు?
- మంచి రోజులొస్తాయని ఉద్యమ కారులను ఇంకా మోసం చేస్తూనే వున్నారు?



- "అనంచిన్ని" మీద భౌతిక దాడులు చేశారు?
- ప్రాణాలు తీయాలనీ అనేక సార్లు ప్రయత్నించారు?
- మార్పు కోసం "అనంచిన్ని" కాంగ్రెస్ పార్టీకి సపోర్ట్ చేశారు?
- మనతొలి వెలుగు "రఘు" కు ఏం దక్కింది?
- తెలంగాణా "విఠల్" కు ఏ పదవి వచ్చింది?
- "క్రాంతి దళ్ పృథ్వీరాజ్ యాదవ్" కృషి ఎందుకు మర్చిపోయారు?
- ప్రాణాలకు తెగించి నిజాలు రాసారు?
- "కల్వకుంట్ల" అవినీతిని చీల్చి చెండాడారు?
- అధికారం లోకి వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోయింది?

- "కాంగ్రెస్" పార్టీ అందుకు ఏమీ తీసిపోలేదు?
- "బీఆర్ఎస్" కంటే గొప్పగా కార్యకర్తలను గుర్తించింది లేదు?
- పదేళ్లు "బీఆర్ఎస్" మీద కొట్లాడిన వాళ్ళు వున్నారు?
- రాష్ట్ర స్థాయిలో "బీఆర్ఎస్" ను ఎండగట్టిన వారున్నారు?
- "బీఆర్ఎస్" కు వ్యతిరేకంగా, నిజాలు రాసి జైలు పాలైన జర్నలిస్టులున్నారు?
- అందరికంటే ఎక్కువగా జైలు జీవితం అనుభవించిన "అనంచిన్ని" వెంకటేశ్వర రావు వున్నారు?
- ఒక సారి కాదు నాలుగు సార్లు జైలు పాలయ్యారు?

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

- ప్రతిపక్షం లో వున్నప్పుడు అందరూ అక్కరకొచ్చారు?
- అధికారం లోకి వచ్చాక అందర్నీ మర్చిపోయారు?
- పార్టీలంటే అంతే... త్యాగాలు చేసిన వారి గతి ఇంతే!!
- అన్ని పార్టీలు ఆ తాను ముక్కలే?
- అవసరం తీరాక కరివేపాకులుగా తీసి పడిసుడే?

**హైదరాబాద్, నేటిధాత్రి:**
రాజకీయ పార్టీలను చూసి రంగులు మార్చే ఊసరవెళ్లులు కూడా సిగ్గుపడతాయని ఊరికే అనలేదు. అందుకు ఆ పార్టీ, ఈ పార్టీ అనే తేడా లేదు. అన్ని పార్టీలు ఆ తాను ముక్కలే. ఆ జాడ లెక్కలే. ఎందుకంటే పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఉద్యమకారులకు పెద్ద పీట దక్కలేదు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో బిఆర్ఎస్‌తో కొట్లాడిన వారికి స్దానం దక్కలేదు. రాజకీయంగా పార్టీల నాయకులకు కూడా కొన్ని సార్లు దిక్కులేకుండాపోయింది. కేసిఆర్ జై తెలంగాణ అన్న నాడు తనతో ఎవరూ లేరని చెప్పారు. కాని కేసిఆర్ నిలబడానికి పెద్ద పెద్ద నాయకులు ఎవరూ రాలేదు. కేసిఆర్ పంచన ఎవరూ పెద్ద నాయకులు చేరలేదు. ఒక్క మాటలో చెప్పాలంటే కేసిఆర్ నమ్మడానికి ఏ నాయకుడు ఇష్టపడలేదు. కేసిఆర్‌ను నమ్మింది తెలంగాణ ఆకాంక్ష వాదులు. తెలంగాణ కోసం పోరాటం చేయాలన్న కసి వున్న వాళ్లు కేసిఆర్‌ను ఆదరించారు. అంతే కాని కేసిఆర్ వారిని ఆదరించలేదు.

12 లో

VASAVI GROUP
You dream. We deliver.

నిష్పక్షపాత వార్తల నిజరూపం
# నేటిధాత్రి
తెలుగు వార్త పత్రిక
21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

## న్యాయవాదులకు ఆహ్వానం

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాలలో 21 సంవత్సరాల అనుభవం కలిగిన "నేటిధాత్రి" పత్రికలో "లీగల్ టీం" లో చేరడానికి జిల్లాల వారీగా ఐదు సంవత్సరాల అనుభవం కలిగిన ఆశావాహులైన న్యాయవాదులకు ఆహ్వానం.

ఆసక్తి కలిగిన న్యాయవాదులు బయోడేటాను కింది నెంబర్లకు వాట్సప్ ద్వారా పంపించగలరు.

"నేటిధాత్రి" కార్యాలయము. రోడ్ నెం. 3, బంజరహిల్స్,హైదరాబాద్
9908658888, 9989138678, 6281849354

శుక్రవారం 19-12-2025 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 223 రూ॥ 6.00

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

నిష్పక్షపాత వార్తల నిజరూపం
నేటిధాత్రి

# 21వ వసంతపు తోరణం

**చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"**

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్లు " దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "21 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

## "నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో

**మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్పూర్తిగా కోరుకుంటూ....**



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



వసంతాల అక్షరోద్యమం



మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

Corporate Office Address :

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

VASAVI GROUP
You dream. We deliver.

నిష్పక్షపాత వార్తల నిలయం

# నేటిధాత్రి

21st ANNIVERSARY 2004-2025
తెలుగు వార్త పత్రిక

## న్యాయవాదులకు ఆహ్వానం

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాలలో 21 సంవత్సరాల అనుభవం కలిగిన "నేటిధాత్రి" పత్రికలో "లీగల్ టీం" లో చేరడానికి జిల్లాల వారీగా ఐదు సంవత్సరాల అనుభవం కలిగిన ఆశావాహులైన న్యాయవాదులకు ఆహ్వానం.

ఆసక్తి కలిగిన న్యాయవాదులు బయోడేటాను కింది నెంబర్లకు వాట్సఅప్ ద్వారా పంపించగలరు.

"నేటిధాత్రి" కార్యాలయము. రోడ్ నెం. 3, బంజరహిల్స్,హైదరాబాద్
9908658888, 9989138678, 6281849354

శుక్రవారం 19-12-2025 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 223 రూ॥ 6.00

## ప్రధాని మోడీకి మరో గౌరవం

### ఆర్డర్ ఆఫ్ ఒమన్' పురస్కారం ప్రదానం



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
భారత ప్రధాని నరేంద్ర మోదీకి అంతర్జాతీయ స్థాయిలో మరో అరుదైన గౌరవం దక్కింది. బుధవారం ఇథియోపియా అత్యున్నత పురస్కారాన్ని అందుకున్న ప్రధాని మోదీ.. మరుసటి రోజే మరో అరుదైన ఘనతను దక్కించుకున్నారు. ఒమన్ దేశం కూడా తన అత్యున్నత పౌర పురస్కారంతో ప్రధాని మోదీని గౌరవించడం విశేషం. ప్రధాని మోదీ తన మూడు దేశాల పర్యటనలో భాగంగా చివరిగా ఒమన్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య పలు ఒప్పందాలు ఖరారయ్యాయి. భారత్, ఒమన్ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో చేసిన కృషికి గుర్తింపుగా ఒమన్ సుల్తాన్ హైతం బిన్ తారిక్.. మోదీకి 'ఆర్డర్ ఆఫ్ ఒమన్' పురస్కారాన్ని ప్రదానం చేశారు. 'ఆర్డర్ ఆఫ్ ఒమన్' అనేది ఒమన్, విదేశీయులకు ఇచ్చే అత్యంత విశిష్టమైన పౌర పురస్కారం. భారత్ – ఒమన్ దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మోదీ ఒమన్‌లో పర్యటిస్తున్నారు. కాగా, ప్రధాని మోదీ ఇప్పటివరకు వివిధ దేశాల నుంచి 29 అత్యున్నత పౌర పురస్కారాలను అందుకున్నారు. ఇటీవల కువైట్ ప్రభుత్వం కూడా 'ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్–కబీర్'తో ఆయనను గౌరవించింది. బుధవారం ఇథియోపియా తన అత్యున్నత పురస్కారమైన 'నిషాన్ ఆఫ్ ఇథియోపియా'తో ప్రధాని మోదీని సత్కరించింది.




●రెండేళ్ల మా పాలన పట్ల ప్రజల్లో సానుకూలత
●కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సైతం ఆదరించారు
●వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఇవే ఫలితాలు రిపీట్ అవుతాయి
●బీఆర్ఎస్, బిజెపి కూటమికి 3–శాతం కూడా సీట్లు దక్కలేదు
●ఇప్పటికైనా బీఆర్ఎస్ బుద్ధిగా మసలుకోవాలి
●మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

# పంచాయితీ ఫలితాలు
# మా పాలనకు గీటు రాయి

హైదరాబాద్, నేటిధాత్రి:
మూడు దశల్లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతమైన ఫలితాలను సాధించిందని.. 2029 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృత మవుతాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మా రెండేళ్ల పాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు ఈ ఫలితాలని ఆయన అభివర్ణించారు. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పార్టీ విజయం కోసం కష్టపడిన కాంగ్రెస్ కార్యకర్తలందరి కీ ధన్యవాదాలు తెలిపారు. జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, ఉత్తమ్ కుమార్ రెడ్డిచ దామోదర్ రాజనర్సింహలతో కలిసి సీఎం మాట్లాడారు. మూడు విడతల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అద్భుత ఫలితాలు సాధించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ గెలుపునకు కష్టపడిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు శుభాకాంక్షలు చెప్పారు. ఈ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. 12,702 పంచాయతీలకు గాను 7,527 పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచిందన్నారు. 808 కాంగ్రెస్ రెబల్స్ నెగ్గారని వివరించారు. 66 శాతం ఫలితాలను కాంగ్రెస్ సాధించిందని తెలిపారు. 3,511 కాంగ్రెస్ , 710 బీజేపీ మొత్తంగా 33 శాతం గెలిచాయని పేర్కొన్నారు. 94 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎన్నికలు జరిగాయని.. 87 నియోజక వర్గాల పరిధిలో కాంగ్రెస్ మెజారిటీ సాధించిందని స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయన్నారు. తమ ప్రభుత్వంపై ప్రజలు సంపూర్ణ విశ్వాసం కనబరిచారని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ కూటమిగా పోటీ చేశాయని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ కూటమికి 33శాతం విజయాలు మాత్రమే దక్కాయన్నారు. బీఆర్ఎస్‌కు 3,511 సర్పంచ్ స్థానాలు, బీజేపీ 710 చోట్ల గెలిచాయని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ కూటమికి 4,221 స్థానాలు మాత్రమే దక్కాయని సీఎం రేవంత్ తెలిపారు. ఇటీవల ప్రజాపాలన రెండేళ్ల సంబురాలు నిర్వహించుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలోని 12వేలకు పైగా గ్రామపంచాయతీల్లో ఎన్నికలు ప్రశాంతంగా, ప్రజాస్వామ్య బద్ధంగా జరిగాయి. ఎన్నికలు సజావుగా నిర్వహించిన అధికారులకు అభినందనలు తెలిపారు. దాదాపు 146 గ్రామ పంచాయతీలు (ఒక శాతం) సీపీఐ, సీపీఎం, ఇతరులు గెల్చుకున్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన తర్వాత జరిగిన ఎన్నికల్లోనూ ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలు మా రెండేళ్ల పాలనపై తీర్పుగా భావిస్తున్నాం అని సిఎం అన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే పెద్దల సూచనను పాటిస్తాం. కానీ, ప్రతిపక్షంలో ఉన్న వారికి ఇంకా అహంకారం తగ్గలేదు. ఇప్పటికైనా ప్రజా తీర్పును గౌరవించి.. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు సహకరించాలని రేవంత్ రెడ్డి అన్నారు. పేదలకు మేం అందిస్తున్న సంక్షేమ పథకాలే మా విజయానికి కారణం. ఈ ఫలితాలను చూసి భారత రాష్ట్ర సమతి నేతలు అద్భుతం అంటున్నారు. సంతోషం.. మీరు కోరుకున్నట్టే ఈ అద్భుతం 2029లో కూడా జరుగుతుంది. 2/3 మెజార్టీతో 2029లో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వస్తుంది. 1/3తో భారత రాష్ట్ర సమితి ఉంటే.. 2/3 మెజార్టీతో కాంగ్రెస్ ఉంటుంది. ఈ తీర్పు 2029లో కూడా పునరావృతం కాబోతోందని సీఎం అన్నారు.

### జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో
## వీబీ జీ రామ్ జీ' బిల్లుకు
## లోక్‌సభ ఆమోదం



●లోక్‌సభలో ప్రతులు చించి నిరసన తెలిపిన విపక్షం
●వెల్‌లోకి దూసుకెళ్లి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన
●మహాత్ముడి పేరు మార్పు దుర్మార్గమని విమర్శలు
●గాంధీ ఆశయాలను ముందుకు తీసుకు వెళుతున్నమన్న శివరాజ్‌సింగ్

04 లో

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో 'వీబీ జీ రామ్ జీ' పేరుతో తీసుకువచ్చిన బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ప్రతిపక్ష ఎంపీల

# నదీ జలాలలపై బీఆర్ఎస్ ద్రోహం

### దమ్ముంటే కేసీఆర్ చర్చకు రావాలి

●అసెంబ్లీలో ఎప్పుడైనా చర్చిస్తాం
●మీడియా ముందుకు వచ్చినా వివరిస్తాం
●కేసీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి సవాల్



హైదరాబాద్, నేటిధాత్రి:
నదీజలాల విషయంలో ద్రోహం చేసిందెవరో మీడియా ముందకు వస్తే నిజాలు వెల్లడిస్తానని సిఎం రేవంత్ సవాల్ చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. నదీ జలాల విషయంలో మాట్లాడేందుకు కేసీఆర్ మీడియా ముందుకు రానున్నారని వార్తలు వస్తున్న నేపథ్యంలో.. సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. నదీ జలాలు, ప్రాజెక్టులపై చర్చిద్దాం రండి అంటూ కేసీఆర్‌కు ముఖ్యమంత్రి ఛాలెంజ్ విసిరారు. కేసీఆర్ ఎప్పుడు కోరితే అప్పుడు అసెంబ్లీ సమావేశాలు పెడతానని అన్నారు. బురదజల్లి పారిపోవడం కాదు.. నీటి వాటాల్లో ఎవరి హయాంలో అన్యాయం జరిగిందో చర్చిద్దాం రావాలంటూ కేసీఆర్‌కు సవాల్ విసిరారు. కృష్ణా జలాలపై ప్రతిపక్ష నేతగా లేఖ రాయండి. కృష్ణా జలాల్లో ఎవరు అన్యాయం చేశారో చర్చకు సిద్ధం. గోదావరి, కృష్ణా జలాలపై సభలో చర్చకు సిద్ధంగా ఉన్నాం. ఉమ్మడి రాష్ట్రంలో కంటే బీఆర్ఎస్ హయాంలోనే ఎక్కువ ద్రోహం చేశారు. మీరు చేసిన ద్రోహాన్ని ఆధారాలతో సహా నిరూపిస్తాం అని రేవంత్ అన్నారు. తెలంగాణలో పంచాయతీ ఎన్నిక పోరు ముగిసింది. ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ హవా చాటింది. పెద్ద సంఖ్యలో సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా గురువారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియా ముందుకు వచ్చారు. కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు.. రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలపైనా కీలక కామెంట్స్ చేశారు. కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత జరిగిన ఏ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ పార్టీ గెలవలేదని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. కేటీఆర్‌ను తప్పించాలని హరీష్ రావు వర్గం సోషల్ మీడియాలో ప్రచారం మొదలు పెట్టిందని.. అందుకే ఆ విషయం చర్చకు రాకుండా కేటీఆర్ జిల్లాల పర్యటనలు మొదలు పెట్టారని అన్నారు. ఇదిలాఉంటే.. ఫార్ములా ఈ రేస్ కేసుపైనా సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసుపై దర్యాప్తు జరుగుతోందన్నారు. అరవింద్ కుమార్‌కు సంబంధించి అనుమతి రావాల్సి ఉందన్నారు. డీవోపీటీ నుంచి అనుమతి రాగానే చర్యలు తీసుకుంటామని సీఎం తెలిపారు. మెస్సీ ఈవెంట్ పూర్తిగా ప్రైవేట్ కార్యక్రమం అని సీఎం మరోమారు స్పష్టం చేశారు. మెస్సీ ఈవెంట్‌కు తాను గెస్ట్ మాత్రమేనని చెప్పారు. సింగరేణి యాజమాన్యం అడ్వర్టైజ్‌మెంట్ ఇచ్చిందన్నారు. ఫుట్‌బాల్ ఆడించాలనే తన మనవడిని తీసుకెళ్లినట్లు సీఎం వివరించారు. తాము పబ్బులు, గబ్బుల చుట్టూ తిప్పలేదన్నారు.





## ఈ క్రెడిట్ అంతా సహచరులు..అధికారులదే

●ఏపీని పారిశ్రామికంగా అభివృద్ధి పట్టాలకు ఎక్కిస్తున్నాం
●ఎకనమిక్ టైమ్స్ సురస్కారంపై కలెక్టర్ల సమావేశంలో చంద్రబాబు

అమరావతి, నేటిధాత్రి:
ప్రతిష్టాత్మకమైన 'బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డుకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడును ప్రముఖ దినపత్రిక ఎకనామిక్ టైమ్స్ ఎంపిక చేసిన విషయం తెలిసిందే. ఈ అవార్డుపై కలెక్టర్ల సదస్సులో సీఎం స్పందించారు. ఈ తరహా అవార్డులు ఎప్పుడూ తాను తీసుకోలేదని.. విదేశీ యూనివర్సిటీలు డాక్టరేట్ ఇస్తామన్నా సున్నితంగా తిరస్కరించినట్లు చెప్పారు. ఈ అవార్డు రావటం వెనుక క్రెడిట్ అంతా తన సహచరులు, అధికారులు, కలెక్టర్లదే అని తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విషయంలో గతంలో గుజరాత్ మొదటిస్థానంలో నిలిచిందని... ఆ తర్వాత ప్రతీ ఏడాది ఏపీనే అగ్రస్థానంలో నిలిచిందని సీఎం చెప్పుకొచ్చారు. ఎన్నిసార్లు నిబంధనలు మార్చినా ఏపీనే నెంబర్ వన్‌గా ఉందన్నారు. ఇప్పుడు గేర్ మార్చి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని సీఎం తెలిపారు. 18 నెలల్లో 25 పాలసీలను తీసుకువచ్చి పరిశ్రమలను, పెట్టుబడులను తీసుకువస్తున్నామన్నారు. ప్రతీ నెలా ఎస్ఐపీసీ, ఎస్ఐపీబీల ద్వారా పెట్టుబడులకు ఆమోదం తెలియ చేస్తున్నామని చెప్పారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పూర్తి సహకారం అందిస్తున్నారని.. ఇక కేంద్రం ఇస్తున్న సహకారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ మరువకూడదని ముఖ్యమంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వంలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించగలుగుతారా అని చాలా మంది అనుమానాలు వ్యక్తం చేశారని.. రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని చెప్పాం.. చేసి చూపిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రజలు, పరిశ్రమలు ఏపీని విశ్వసిస్తున్నాయన్నారు. దేశంలోని ఏ రాష్ట్రం తీసుకురాని విధంగా పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం ఎస్క్రో ఖాతాను తీసుకువచ్చామని.. దీనికి త్వరలోనే మార్గదర్శకాలు జారీ చేస్తామని వెల్లడించారు. లేబర్ కోడ్ గైడ్ లైన్స్ విషయంలోనూ కేంద్రం ఏపీని సంప్రదించిందన్నారు. అందుకే ఇప్పుడు గేర్ మార్చి స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్‌ను అమలు చేయాలని నిర్ణయించామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## మహాత్ముడిని అవమానించారు

### రాష్ట్రాలపై భారం మోపేలా బిల్లు: ప్రయాంక



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
మహాత్మాగాంధీని అవమానించేందుకే కొత్తగా జి రామ్ జీ బిల్లును తీసుకుని వచ్చారని కాంగ్రెస్ ఎంపి ప్రియాంకగాంధీ ఆరోపించారు. సభ వాయిదా పడిన తరువాత పార్లమెంట్ వెలుపల ప్రియాంక గాంధీ వాద్రా మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీ రామ్‌జీ బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయన్నారు. 'బిల్లులోని వివరాలను చదివిన ఎవరికైనా గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎలా పూర్తి కాబోతోందో అర్థమవుతుంది. ఈ బిల్లు వలన రాష్ట్రాలపై మరింత ఆర్థిక భారం పడనుంది. రాష్ట్రాలు ఆర్థికంగా ఇబ్బంది పడే అవకాశం ఉంది. నరేగా పథకం పేదలకు అండగా ఉండేది. కానీ, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన బిల్లు పేదలకు పూర్తి వ్యతిరేకంగా ఉంది.' అంటూ కేంద్ర ప్రభుత్వం తీరుపై ప్రియాంక తీవ్ర విమర్శలు చేశారు.

# జిల్లా పరిషత్ ఎన్నికలకు సిద్ధం కావాలి

### బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపు

●భువనగిరి కోటపై గులాబీ జెండా ఎగరాలి
●సర్పంచ్ ఎన్నిక లఫలితాలతో వెయ్యి ఏనుగుల బలం
●ఇదే స్ఫూర్తితో ముందుకు సాగితే మనదే విజయం
●యాదాద్రి జిల్లాలో గెలిచిన సర్పంచ్‌ల అభినందనలో కేటీఆర్



హైదరాబాద్, నేటిధాత్రి:
జిల్లా పరిషత్ ఎన్నికలకు సిద్ధం కావాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులతో

04 లో

## సభలో విపక్షం తీరు దారుణం

●ప్రతులను చించివేయడం సభను అవమానించడమే
●కేంద్రమంత్రులు బఘేల్, చిరాగ్ పాశ్వాన్



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
కేంద్ర మంత్రి ఎస్పీ సింగ్ బఘేల్ మాట్లాడుతూ.. లోక్‌సభలో విపక్ష సభ్యులు వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో బిల్లు కాగితాలను చించివేశారని.. ఇది ఖండించాల్సిన అంశమన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలకు చోటు లేదన్నారు. జీ రామ్‌జీ బిల్లుపై సుదీర్ఘంగా చర్చించారని.. అయినప్పటికీ విపక్ష సభ్యులు బిల్లు ప్రతులను చించడం దారుణమన్నారు. ప్రజల ప్రయోజనాల కోసమే ఈ బిల్లును తీసుకురావడం జరిగిందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ మాట్లాడుతూ.. లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులు వ్యవహరించిన తీరు ఏమాత్రం ఆమోదనీయం కాదన్నారు. 'మీకు వ్యతిరేకించే హక్కు ఉంది. కానీ, ఈ రకమైన ప్రవర్తన సరికాదు. బిల్లు ప్రతులను చించివేయడం, విమానాలు తయారు చేయడం, స్పీకర్‌పై విసరడం సరికాదు. దేశంలోనే అతిపురాతన పార్టీగా చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ సభ్యులు.. ఇలా ప్రవర్తించడం గర్హనీయం. బిల్లుకు పెట్టిన పేరును విపక్ష సభ్యులు వ్యతిరేకిస్తున్నారు. కానీ, రాముడి పేరు ఆ మహాత్మా గాంధీకి ఎంతో ఇష్టమైన పేరు. ఆయన తుదిశ్వాస విడిచే సమయంలోనూ 'హే రామ్' అనే అన్నారు.' అంటూ కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

## రేవంత్‌కు దిమ్మ తిరిగేలా పల్లె ప్రజలు తీర్పునిచ్చారు : హరీశ్‌రావు





హైదరాబాద్, నేటిధాత్రి:
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి దిమ్మ తిరిగేలా తెలంగాణ పల్లె ప్రజలు తీర్పును ఇచ్చారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం అన్నారు. మెదక్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో గెలిచిన నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమానికి హాజరమయ్యారు. ఈ సందర్భంగా సర్పంచులను సత్కరించి, అభినందించారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. గెలిచిన సభ్యులందరికీ శిరస్సు వంచి అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. ఇది మామూలు విజయం కాదని, ఎప్పుడైనా ఏ రాష్ట్రంలోనైనా రూలింగ్ పార్టీ సర్పంచ్‌లు 80 నుంచి 90 శాతం గెలుస్తారని.. కాంగ్రెస్ అధికారంలో ఉంటే బీఆర్ఎస్ పార్టీ 40 శాతం సర్పంచులను గెలిచిందని.. అంటే ఇది దేనికి సంకేతం? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఒకవైపు రేవంత్ రెడ్డి కాలికి బలపం కట్టుకొని

04 లో

## చంద్రబాబుకు మరో అరుదైన గౌరవం


●బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు
●పురస్కారాన్ని ప్రకటించిన ఎకనమిక్ టైమ్స్
●అభినందించిన డిప్యూటి సీఎం పవన్ తదితరులు



హైదరాబాద్, నేటిధాత్రి:
నదీజలాల విషయంలో ద్రోహం చేసిందెవరో మీడియా ముందకు వస్తే నిజాలు వెల్లడిస్తానని సిఎం రేవంత్ సవాల్ చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. నదీ జలాల విషయంలో

04 లో

# రైల్వేలో 311 ఉద్యోగులకు నోటిఫికేషన్!



హైదరాబాద్, నేటిధాత్రి:
నిరుద్యోగులకు రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు తీపికబురు చెప్పింది. ఐసోలేటెడ్ కేటగిరీస్ విభాగంలో 311 ఉద్యోగాల కు నోటిఫికేషన్‌ను విడుదల చేసింది,ఈ మేరకు షార్ట్ నోటీస్ విడుదల చేసింది. ఎంప్లాయిమెంట్ న్యూస్ వివరాల ప్రకారం... డిసెంబర్ 30 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమవుతుంది. జనవరి 29, 2026వ తేదీ రాత్రి 11.59 గంటల వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నారు. అభ్యర్థుల వయోపరిమితి 18 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలని బోర్డు స్పష్టం చేసింది. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు ఉండవల్సిన అర్హతల పూర్తి వివరాలతో త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుంది.
ఎంపికైన వారికి పోస్టును బట్టి నెలకు రూ. 19,900 నుంచి రూ. 44,900 వరకు వేతనం చెల్లిస్తారు. ఈ నోటిఫికేషన్ ద్వారా రైల్వే బోర్డు వివిధ రైల్వే రిజియన్లలో సీనియర్ పబ్లిసిటీ ఇన్‌స్పెక్టర్, ల్యాబ్ అసిస్టెంట్ గ్రేడ్-3, చీఫ్ లా అసిస్టెంట్, జూనియర్ ట్రాన్స్‌లేటర్, స్టాఫ్ అండ్ వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్, సైంటిఫిక్ సూపర్‌వైజర్ పోస్టులను భర్తీ చేయనుంది. ఆన్‌లైన్ రాత పరీక్షలు 2 దశలు ట్రాన్స్‌లేషన్ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్ తదితరాల ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది.

**ఖాళీల వివరాలు ఇవే..**
సీనియర్ పబ్లిసిటీ
ఇన్‌స్పెక్టర్ పోస్టుల సంఖ్య: 15
ల్యాబ్ అసిస్టెంట్ గ్రేడ్-3 పోస్టుల సంఖ్య: 39
చీఫ్ లా అసిస్టెంట్ పోస్టుల సంఖ్య: 22
జూనియర్ ట్రాన్స్‌లేటర్ పోస్టుల సంఖ్య: 202
స్టాఫ్ అండ్ వెల్ఫేర్
ఇన్‌స్పెక్టర్ పోస్టుల సంఖ్య: 24
పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టుల సంఖ్య: 7
సైంటిఫిక్ సూపర్‌వైజర్ పోస్టుల సంఖ్య: 2

# వీబీ జీ రామ్‌జీ బిల్లుకు లోక్‌సభ ఆమోదం..



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో 'వీబీ జీ రామ్ జీ' పేరుతో తీసుకువచ్చిన బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ప్రతిపక్ష ఎంపీల ఆందోళనలు, నిరసనల మధ్య ఈ బిల్లును ఆమోదించారు. అయితే, బిల్లును స్టాండింగ్ కమిటీకి పంపించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకొచ్చి నిరసన వ్యక్తం చేశారు. విపక్ష సభ్యుల నిరసనలపై స్పందించిన స్పీకర్.. బిల్లుపై సుధీర్ఘంగా చర్చించారని చెప్పారు. దీంతో మరింత ఆగ్రహానికి గురైన విపక్ష సభ్యులు.. బిల్లు ప్రతులను చించి పడేశారు. వీరి ఆందోళనల మధ్యే బిల్లు ఆమోదం పొందినట్లు స్పీకర్ ప్రకటించారు. ఇక లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో.. ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు.

**లోక్‌సభలో గందరగోళం..**
కాంగ్రెస్ పార్టీ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా, డీఎంకే నాయకులు టీఆర్ బాలు, సమాజ్‌వాదీ పార్టీ నాయకులు ధర్మేంద్ర యాదవ్ సహా పలువురు విపక్ష పార్టీల సభ్యులు.. జీ రామ్‌జీ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించారు. బిల్లుకు వ్యతిరేకంగా సభలో ఆందోళన చేపట్టారు. ఈ పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగించడం అంటే జాతిపితను అవమానించడమేనని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ బిల్లుతో రాష్ట్రాలపై మరింత భారం పడుతుందని ఆరోపించారు.
మరోవైపు జీ రామ్‌జీ బిల్లును కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సమర్థించారు. బిల్లుపై లోక్‌సభలో మాట్లాడిన శివరాజ్ సింగ్.. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలకు నెహ్రూ పేరును పెట్టిందని గుర్తుచేశారు. ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తోందని విమర్శించారు. ప్రభుత్వానికి పేర్లు మార్చాలనే దురుద్దేశం ఉందంటూ ప్రియాంక గాంధీ చేసిన వ్యాఖ్యలను సైతం ఆయన ఖండించారు. పేర్లు మార్చాలనే ఉద్దేశం కేవలం ప్రతిపక్ష పార్టీలకు మాత్రమే ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని తమ ప్రభుత్వం కేవలం పనిపై మాత్రమే దృష్టి పెడుతోందని చెప్పుకొచ్చారాయన. %వీ+చీ=జు+ూా% అవినీతి సాధనం తప్ప మరొకటి కాదని, అందరితో చర్చించిన తర్వాతే కొత్త చట్టాన్ని తీసుకువచ్చామని కేంద్రమంత్రి ఉద్ఘాటించారు.
కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కామెంట్స్‌పై ప్రతిపక్ష సభ్యులు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు ఎంపీలు సభ వెల్‌లోకి ప్రవేశించి.. బిల్లుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. బిల్లు ప్రతులను చించేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ఓం ప్రకాశ్ బిర్లా మాట్లాడుతూ.. 'కాగితాలను చించివేయడానికి ప్రజలు మిమ్మల్ని ఇక్కడికి పంపలేదు. దేశం మిమ్మల్ని చూస్తోంది.' అని విపక్ష సభ్యులను హెచ్చరించారు. అనంతరం సభను వాయిదా వేశారు.
సభ వాయిదా పడిన తరువాత పార్లమెంట్ వెలుపల ప్రియాంక గాంధీ వాద్రా మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీ రామ్‌జీ బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయన్నారు. 'బిల్లులోని వివరాలను చదివిన ఎవరికైనా గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎలా పూర్తి కాబోతోందో అర్థమవుతుంది. ఈ బిల్లు వలన రాష్ట్రాలపై మరింత ఆర్థిక భారం పడనుంది. రాష్ట్రాలు ఆర్థికంగా ఇబ్బంది పడే అవకాశం ఉంది. MGNREGA పథకం పేదలకు అండగా ఉండేది. కానీ, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన బిల్లు పేదలకు పూర్తి వ్యతిరేకంగా ఉంది.' అంటూ కేంద్ర ప్రభుత్వం తీరుపై తీవ్ర విమర్శలు చేశారు ప్రియాంక.
కేంద్ర మంత్రి ఎస్పీ సింగ్ బఘేల్ మాట్లాడుతూ.. లోక్‌సభలో విపక్ష సభ్యులు వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో బిల్లు కాగితాలను చించివేశారని.. ఇది ఖండించాల్సిన అంశమన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలకు చోటు లేదన్నారు. జీ రామ్‌జీ బిల్లుపై సుదీర్ఘంగా చర్చించారని.. అయినప్పటికీ విపక్ష సభ్యులు బిల్లు ప్రతులను చించడం దారుణమన్నారు. ప్రజల ప్రయోజనాల కోసమే ఈ బిల్లును తీసుకురావడం జరిగిందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.
కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ మాట్లాడుతూ.. లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులు వ్యవహరించిన తీరు ఏమాత్రం ఆమోదనీయం కాదన్నారు. 'మీకు వ్యతిరేకించే హక్కు ఉంది. కానీ, ఈ రకమైన ప్రవర్తన సరికాదు. బిల్లు ప్రతులను చించివేయడం, విమానాలు తయారు చేయడం, స్పీకర్‌పై విసరడం సరికాదు. దేశంలోనే అతిపురాతన పార్టీగా చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ సభ్యులు.. ఇలా ప్రవర్తించడం గర్హనీయం. బిల్లుకు పెట్టిన పేరును విపక్ష సభ్యులు వ్యతిరేకిస్తున్నారు. కానీ, రాముడి పేరు ఆ మహాత్మా గాంధీకి ఎంతో ఇష్టమైన పేరు. ఆయన తుదిశ్వాస విడిచే సమయంలోనూ 'హే రామ్' అనే అన్నారు.' అంటూ కేంద్ర మంత్రి పేర్కొన్నారు..


# ఘాట్ రోడ్డులో అదుపుతప్పిన ఆర్టీసీ బస్సు!

కెరమెరి, నేటిధాత్రి:
కుమురంభీం జిల్లాలో ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురయ్యింది. ఆదిలాబాద్ డిపోనకు చెందిన బస్సు.. కెరమెరి మండలం పరందోలి నుంచి ఆదిలాబాద్‌కు బయల్దేరింది. మార్గమధ్యంలో పరందోలి ఘాట్ వద్ద అదుపుతప్పి పక్కనే ఉన్న పత్తి చేనులోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో బస్సులో ఉన్న 30 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు.



# వచ్చే మూడు రోజులు జాగ్రత్తగా ఉండండి

## వాతావరణ శాఖ అలర్ట్



హైదరాబాద్, నేటిధాత్రి:
వచ్చే మూడు రోజులు ఆంధ్రప్రదేశ్, యానాంలలో భారీగా ఉష్ణోగ్రతలు పడిపోతాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అమరావతి వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణంలో ఈశాన్య దిశగా గాలులు వీస్తున్నాయని తెలిపింది. ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజులు తీవ్రమైన చలిగాలులు వీచే అవకాశముందని పేర్కొంది.
రాయలసీమ, ఉత్తర, దక్షిణ కోస్తా, యానాంలో గురువారం, శుక్రవారం, శనివారం పొడి వాతావరణం ఉంటుందని తెలిపింది. రాగల 5 రోజుల్లో రాయలసీమలో కనిష్ట ఉష్ణోగ్రతలు ఒకటి లేదా రెండు చోట్ల సాధారణము కంటే 2-3 డిగ్రీల సెంటీగ్రేడ్ తక్కువగా నమోదయ్యే అవకాశముందని వెల్లడించింది.
ఇక, రాబోయే 2 రోజుల్లో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3°C నుండి 4°C తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది. ఉత్తర తెలంగాణ, మధ్య తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో ఈ రోజు, రేపు చలిగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది..

# స్థలాన్ని సర్వే చేయించి, ఆసుపత్రి నిర్మాణానికి అవసరమైన నివేదికలు సిద్ధం చేయాలి

**వర్ధన్నపేటలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి సన్నాహాలు :ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చొరవ..**




వర్ధన్నపేట, నేటిధాత్రి:
నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా, పట్టణ కేంద్రంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు కీలక అడుగులు వేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గురువారం జిల్లా నాయకులు , వర్ధన్నపేట మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అనిమిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పట్టణవాసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తహసీల్దార్ విజయ భాస్కర్ కలిసి చర్చించారు.
పట్టణంలోని నెంబర్ కోల్ వద్ద ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఆసుపత్రి నిర్మాణానికి అనుకూలంగా ఉండేటట్లు, తహసీల్దార్‌తో ఫోన్ ద్వారా మాట్లాడిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వెంటనే సదరు స్థలాన్ని సర్వే చేయించి, ఆసుపత్రి నిర్మాణానికి అవసరమైన నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.
గత కొంతకాలంగా పట్టణంలో పెద్ద ఆసుపత్రి కావాలనే ప్రజల కోరికను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని, వర్ధన్నపేట పట్టణంలోనే 100 పడకల ఆసుపత్రిని నిర్మించాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పట్టుదలతో ఉన్నారు. పట్టణ ప్రజలకు రవాణా పరంగా, సౌకర్యాల పరంగా ఈ స్థలం ఎంతో అనుకూలంగా ఉంటుంది. ఆసుపత్రి సాకారం దిశగా ఇది తొలి అడుగు...



ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంగోతు బిక్షపతి నాయక్, సిలివేరు శ్రీధర్ యాదవ్, పులి శ్రీనివాస్ గౌడ్, తుమ్మల రవీందర్, మంచాల రామకృష్ణ, బెజ్జం పాపారావు, బొంత కాంతం,భూమ శ్రీకాంత్, అయిత సుధాకర్, కొండేటి సుధాకర్, లింగాల రంజిత్ కుమార్, నందిపాక భాస్కర్, బానోత్ బిక్షపతి నాయక్, బక్కతట్ల వెంకన్న,వీరన్న నాయక్,చంద్రగిరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఛీ మీరసలు మనుషులేనా..


## గండిపేట చెరువులో పాడు పనికి యత్నం..




మనుషుల్లో స్వార్థం పెరిగిపోయింది. ప్రాణాలు నిలుపుతున్న ప్రకృతినే పాడు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. దారుణమైన పనులకు తెగబడుతున్నారు. పట్టణాలలోని కొంతమంది చేస్తున్న పనులు చూస్తే ... 'వీళ్లసలు మనుషులేనా?' అనిపించకమానదు. పర్యావరణాన్ని నాశనం చేయడానికి కంకణం కట్టుకున్నాట్లుగా ప్రవర్తిస్తున్నారు. తాజాగా హైదరాబాద్‌లో జరిగిన ఓ సంఘటన ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తోంది. గండిపేట వాసుల దప్పిక తీరుస్తున్న గండిపేట్ చెరువులో ఓ వ్యక్తి సెప్టిక్ ట్యాంకర్ ద్వారా మలమూత్ర వ్యర్థాలను వదిలే ప్రయత్నం చేశాడు. ఇది గమనించిన స్థానికులు వాటర్ బోర్డు అధికారులు ఫిర్యాదు చేశారు.
సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. నిన్న(బుధవారం) సింగరేణి కాలనీ, సైదాబాద్‌కి చెందిన శివ అనే వ్యక్తి గండిపేట్ చెరువులో సెప్టిక్ ట్యాంకర్ ద్వారా మలమూత్ర వ్యర్థాలను వదిలే ప్రయత్నం చేశాడు. ఇది గమనించిన స్థానికులు వాటర్ బోర్డు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై అధికారులు స్పందించారు. పోలీసులతో కలిసి సంఘటనా స్థలానికి వెళ్లారు. ఓ సెప్టిక్ ట్యాంకర్ హిమాయత్ నగర్ గ్రామంలోని ఎఫ్టీఎల్ పాయింట్ నెంబర్ 428 వద్ద ఉన్న ఉస్మాన్ సాగర్ రిజర్వాయర్‌లో మలమూత్ర వ్యర్థాలను పోస్తూ కనిపించింది. పోలీసులు శివను పట్టుకుని విచారించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# జర్నలిస్టుకు జర్నలిస్టే శత్రువా?


**●తూర్పు జర్నలిస్టులపై సీనియర్ల పక్షపాతం? ●డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపకాలపై అనుమానాల మబ్బు?**







నేటిధాత్రి, వరంగల్ :
వరంగల్ తూర్పు నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపకాల విషయంలో జర్నలిస్టుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. తూర్పు జర్నలిస్టులపై సీనియర్లు వ్యవస్థాపితంగా అన్యాయం చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. 30,20,10 సంవత్సరాల క్రైటీరియా పేరుతో కేవలం 80 మందితో ఫైనల్ లిస్ట్ చేస్తామని స్వయాన సీనియర్ జర్నలిస్టులు అనడం, పది యేండ్ల లోపు ఉన్నవారు ప్రశ్నార్థకం.. అర్హులైన పలువురు జర్నలిస్టులు ఆందోళనకు గురవుతున్నారు. ఇళ్ల పంపకాల ప్రక్రియలో "అశోక చక్రం"లా తిరుగుతున్న విధానం అనుమానాలకు తావిస్తోంది. యూనియన్ సంఘాల నాయకులు స్పష్టమైన సమాధానాలు చెప్పలేక బిక్క మొహం వేసుకుని దిక్కులు చూస్తున్న పరిస్థితి కనిపిస్తోంది.
కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి పిల్లల పెళ్లిళ్లు చేసే స్థాయిలో ఉన్నవారికే పెద్దపీట వేస్తూ, కూడు-గూడు లేని పేద తూర్పు జర్నలిస్టులను పక్కన పెట్టారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.
ఇళ్ల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న జర్నలిస్టుల మదిలో వేల ప్రశ్నలు మెదులుతున్నాయి. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపకాలపై సందిగ్ధత వీడకపోవడంతో ఆమాత్యులు ఎవరికి వరం ఇస్తారో, ఎవరు ఆగమవుతారో అన్న చర్చ జోరుగా సాగుతోంది.
పేద జర్నలిస్టుల కడుపు కొట్టి ఏమి సాధిస్తారో, ఏమి సంపాదిస్తారోనని ప్రశ్నిస్తున్నారు.
మొత్తంగా వరంగల్ తూర్పులో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపకాల పేరుతో ఊసరవెల్లి వ్యూహాలు సాగుతున్నాయన్న ఆరోపణలు బలపడుతున్నాయి. న్యాయమైన, పారదర్శకమైన విధానంతో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లు కేటాయించాలని తూర్పు జర్నలిస్టులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# వార్డు మెంబర్‌గా గెలిచిన ట్రాన్స్ జెండర్




నాగర్‌కర్నూల్, నేటిధాత్రి:
ట్రాన్స్ జెండర్ అంటే.. గృహప్రవేశాలు, శుభకార్యాలలో, రోడ్లపై వాహనాలు ఆపి డబ్బులు వసూలు చేస్తారని అంతా భావిస్తారు. కానీ, తాము ప్రజా సేవలోనూ ముందుంటామని ఈ ట్రాన్స్‌జెండర్ నిరూపిస్తున్నారు. పంచాయితీ ఎన్నికల్లో నిలవడమే కాకుండా.. జయకేతనం ఎగురవేశారు. నాగర్ కర్నూల్ జిల్లా చారగొండ మండలంలో మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా చారకొండ గ్రామపంచాయతీకి ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో 11వ వార్డు అభ్యర్థిగా పోటీ చేసిన ట్రాన్స్ జెండర్ నందిని ఎన్నికయ్యారు. ఈ పంచాయతీలో 12 వార్డులకు గాను 11వ వార్డుకు ఎస్సీ జర్నరల్ కేటాయించారు. ఈ వార్డు నుంచి కాంగ్రెస్ మద్దతుతో నందిని, బీఆర్ఎస్ నుంచి పెద్దాపూర్ వెంకటయ్య, బీఎస్పీ నుంచి మల్లేష్ పోటీ పడ్డారు. ఈ వార్డులో మొత్తం 372 ఓటర్లు ఉన్నారు. బుధవారం వెల్లడైన ఫలితాలలో నందిని.. బీఆర్ఎస్ అభ్యర్థిపై 64 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఆమె గెలుపుపై
గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన నందిని.. ట్రాన్స్‌జెండర్ మహిళలు ఓన్లీ నూతన గృహప్రవేశాలప్పుడు, శుభకార్యాలలో డబ్బులు వసూలు చేస్తారనే భావన ప్రజల్లో ఉంటుంది. కానీ, డబ్బులు వసూళ్లకే పరిమితం కాకుండా అన్నిట్లో మేమున్నామని చాటిచెప్పాలనే తన లక్ష్యమన్నారు. తనను ఆదర్శంగా తీసుకొని ట్రాన్స్‌జెండర్ మహిళలు అన్నింట్లోనూ ముందుండాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నా సేవలు గుర్తించి అవకాశం కల్పించిందని.. తనను గెలిపించిన గ్రామ ప్రజలకు నందిని కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచిన గ్రామ ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ.. గ్రామ అభివృద్ధి కోసం తోడ్పడతానన్నారు.

# చంద్రబాబుకు మరో అరుదైన గౌరవం



అమరావతి,నేటిధాత్రి: :
ఏపీ సీఎం చంద్రబాబుకు 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు లభించింది. ప్రముఖ ఆంగ్ల మీడియా సంస్థ 'ఎకనమిక్ టైమ్స్' ఈ పురస్కారాన్ని ప్రకటించింది. ఈ మేరకు మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్'లో వెల్లడించారు. 'చంద్రబాబుకు ఈ అవార్డు రావడం రాష్ట్రానికి గర్వకారణం. రాష్ట్రంతో పాటు మా కుటుంబానికి ఇది ఎంతో ప్రతిష్ఠాత్మకం. సంస్కరణలను చంద్రబాబు ధైర్యంగా ముందుకు తీసుకెళ్లారని జ్యూరీ ప్రశంసించింది. పాలనలో సంస్కరణ లు, వేగం, విశ్వాసంపై చూపిన నిబద్ధతకి ఈ అవార్డు నిదర్శనం. రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు నాయకత్వం దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తోంది. పెట్టుబడుల ఆకర్షణ, సంస్కరణాత్మక పాలనకు సీఎం స్ఫూర్తిగా నిలుస్తున్నదని లోకేశ్ పేర్కొన్నారు. ఇదిలావుంటే సీఎం చంద్రబాబుకి ఎకనమిక్ టైమ్స్ సంస్థ 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' పురస్కారాన్ని ప్రకటించడం సంతోషదాయకమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈమేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. చంద్రబాబు నాయకత్వ శైలి ఎంతో స్ఫూర్తినిస్తుంది. రాష్ట్రాభివృద్ధి కోసం, నవతరం భవిష్యత్తు కోసం ఆయన అమలు చేస్తున్న పాలనా విధానాలు, పారిశ్రామికవృద్ధికి చేపడుతున్న సంస్కరణలు కచ్చితంగా సత్ఫలితాలనిస్తాయి. ఆయనకు దక్కిన ఈ అవార్డు రాష్ట్రమంతటికీ గర్వ కారణంగా భావిస్తున్నాను. ఈ పురస్కారం ద్వారా రాష్ట్రానికి ఒక బ్రాండ్ ఇమేజ్ వస్తుందని పవన్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వ్యాపార అనుకూల విధానాల అమలు, పారిశ్రామిక సంస్కరణలు, రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షిస్తున్నందుకు గానూ.. 'బిజినెస్ రీ ఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు ముఖ్యమంత్రి చంద్రబాబును వరించింది. మార్చిలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా ఈ అవార్డును చంద్రబాబుకు ప్రదానం చేయనున్నారు. ముఖ్యమంత్రికి అవార్డు రావడం పట్ల మంత్రులు, అధికారుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. ఈ అవార్డు తనకు లభించడంపట్ల సహచర మంత్రులు, అధికారులు, కలెక్టర్ల సమష్టి కృషి అని సీఎం చంద్రబాబు అన్నారు.

# విజయఢంకా మోగించిన నూతన సర్పంచ్ లు

**నడికూడ, నేటిధాత్రి:**



మండలంలో నూతనంగా గెలపొందిన సర్పంచులు కౌకొండ గ్రామా సర్పంచ్ గా ఓదెల శ్రీలత భాస్కర్ బిఆర్ఎస్,సర్వపూర్ గ్రామ సర్పంచ్ గా భోగి శ్రీలత కాంగ్రెస్,ధర్మారం గ్రామ సర్పంచ్ గా భాషిక ఎల్లస్వామి కాంగ్రెస్, రామకృష్ణాపూర్ గ్రామ సర్పంచ్ గా పెండ్లి లక్ష్మీరాజు కాంగ్రెస్,నడికూడ గ్రామ సర్పంచ్ గా కుడ్ల మలహల్ రావు కాంగ్రెస్,రాయపర్తి గ్రామ సర్పంచ్ గా రాజ జగత్ ప్రకాష్ కాంగ్రెస్,నర్సక్కపల్లి గ్రామ సర్పంచ్ గా కోడెపాక ముత్యాలు బిఆర్ఎస్, చర్లపల్లి గ్రామ సర్పంచ్ గా బండి రేణుక శంకర్, బిఆర్ఎస్,ముస్త్యాలపల్లి గ్రామ సర్పంచ్ గా మేకమల్ల వెంకటేష్ ఇండిపెండెంట్, చౌటుపర్తి గ్రామ సర్పంచ్ గా ఓదెల రూప సమ్మయ్య కాంగ్రెస్,పులిగిల్ల గ్రామ సర్పంచ్ ఇనుగాల పద్మ ఐలోని బిఆర్ఎస్,వరికోల్ సర్పంచ్ దొగ్గేల కుమారస్వామి బిఆర్ఎస్, నార్లాపూర్ గ్రామ సర్పంచ్ పెద్దబోయిన రవీందర్ యాదవ్ కాంగ్రెస్, కంఠాత్మకూర్ సర్పంచ్ కొంగంటి తిరుపతి కాంగ్రెస్, గెలుపొందారు.

# నూతన సర్పంచిని సన్మానించిన జిల్లా అధ్యక్షుడు

▶▶ మెర సంఘం జిల్లా అధ్యక్షుడు మామిడి శెట్టి రవీందర్

**గణపురం, నేటిధాత్రి:**



గణపురం మండల కేంద్రంలో నూతన సర్పంచి కట్కూరి రాధిక శ్రీనివాస్ ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ వార్డ్ మెంబర్ అనిల్ ఎన్నికైన సందర్భంగా గణపురం మండల అధ్యక్షుడు వ్యవసాయ శాఖ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ గణపురం మాజీ మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండి చోటే మియా సర్పంచులకు దూడపాక శోభాశంకర్ నారగాని దేవేందర్ గౌడ్ వడ్లకొండ నారాయణ గౌడ్ వీరికి మేర సంఘం జిల్లా అధ్యక్షులు మామిడి శెట్టి రవీందర్ శాలువలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు గణపురం సర్పంచి కట్కూరి రాధిక శ్రీనివాస్ మాట్లాడుతూ మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి గెలిపించినందుకు ధన్యవాదములు తెలియజేశారు వీరితో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాయకపు రఘుపతి పోశాల మహేష్ గౌడ్ జానీ ముస్లిం సోదరులు పాల్గొన్నారు

# నేషనల్ హెరాల్డ్ కేసు రాజకీయ కక్ష సాధింపు

▶▶ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**భూపాలపల్లి నేటిధాత్రి:**



నేషనల్ హెరాల్డ్ కేసు.. కేవలం రాజకీయ కక్ష సాధింపు తప్ప మరొకటి కాదని.., సీబీఐ ఈడి లను ఉపయోగించి కాంగ్రెస్ నాయకులను, ముఖ్యంగా గాంధీ కుటుంబాన్ని వేధించాలని లక్ష్యంగా పెట్టుకున్నారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎద్దేవా చేశారు. భూపాలపల్లి మంజూరునగర్ లోని బీజేపీ కార్యాలయం ముందు డిసిసి అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరైనారు అనంతరం సింగరేణి ఏరియా ఆసుపత్రి సెంటర్ నుండి బీజేపీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ తీశారు. కొంతసేపు బీజేపీ ఆఫీస్ ముందు బైఠాయించి నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ ఫిర్యాదును కోర్టు కొట్టేసిందని, కేసులో ఎలాంటి ఆర్థిక లావాదేవీలు, ట్రాన్సాక్షన్లు లేవని కోర్టు స్పష్టం చేసిందని తెలిపారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీలపై కక్ష సాధింపు రాజకీయాలే లక్ష్యంగా ఈడీ కేసు నమోదు చేసిందని, బీజేపీ ప్రభుత్వమే ఈడీ,



సీబీఐ వంటి సంస్థలను రాజకీయ ఆయుధాలుగా వాడుతోందని ఆరోపించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో ప్రాపర్టీ ట్రాన్స్‌ఫర్ గానీ, అక్రమ ఆస్తుల గానీ లేవని, కోర్టు ఈడీకి చివాట్లు పెట్టి ఇలాంటి కేసులు పెట్టొద్దని హెచ్చరించిందన్నారు. స్వతంత్ర సంస్థలను పార్టీ ప్రయోజనాల కోసం వాడొద్దని స్పష్టమైన సందేశం ఇచ్చిందని, కాంగ్రెస్ నేతలపై తప్పుడు కేసులతో ప్రజల్లో అపనమ్మకం సృష్టించే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఈడీ చర్యల వెనుక బీజేపీ రాజకీయ దురాలోచన బయటపడిందని, ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో 2005లో ఉపాధి హామీ పథకం ప్రారంభం అయిందని, ఇప్పుడు పథకం పేరు మార్చి విక్సిత్ భారత్ □ జీ రామ్ జీగా నామకరణం చేశారన్నారు. మహాత్మా గాంధీ పేరు తొలగించడం ఆర్ఎస్ఎస్, బీజేపీ ఆలోచనకు నిదర్శనమని, పథకాన్ని బలపర్చకుండా నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పేదలు, దళితులు, మైనారిటీల సంక్షేమాన్ని పట్టించుకోని వైఖరి కేంద్రానిదని మండిపడ్డారు. కాంగ్రెస్ తీసుకొచ్చిన పథకాల మూలసూత్రాలను బీజేపీ చెరిపేస్తోందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆరోపణలు గుప్పించారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ చల్లూరు మధు పట్టణ అధ్యక్షుడు దేవాన్ దాట్ల శ్రీనివాస్ ముంజాల రవీందర్ క్యాథరాజు సాంబమూర్తి అప్పం కిషన్ తోట రంజిత్ విజయ్ మాలతి కోమల తదితరులు పాల్గొన్నారు

# గ్రామాభివృద్ధిపై దృష్టి సారించాలి...!

▶▶ వచ్చేది టిఆర్ఎస్ ప్రభుత్వమే

▶▶ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు

**జహీరాబాద్, నేటిధాత్రి:**



ఝరాసంగం, పంచాయతీ ఎన్నికలలో బి ఆర్ఎస్ పార్టీ తరపున సర్పంచులుగా గెలిచిన అభ్యర్థులు గ్రామాభివృద్ధిపై దృష్టి సారించాలని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు అన్నారు. మండలంలో బి ఆర్ఎస్ తరఫున గెలిచిన సర్పంచ్ అభ్యర్థులను జహీరాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాం కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వచ్చేది మన ప్రభుత్వమేనని ఇందుకు నిదర్శనం ఈ పంచాయతీ



ఎన్నికలేనని ఎమ్మెల్యే అన్నారు. 33 గ్రామపంచాయతీలో గాను 15 గ్రామపంచాయతీ బి ఆర్ఎస్ గెలవడం సంతోషమన్నారు. ఝరాసంగం మండల కేంద్రంలో ఉత్కంఠ భరితంగా సాగిన ఎన్నికల్లో ప్రజలు బి ఆర్ఎన్ బలపరిచిన సర్పంచ్ మరియు వార్డు సభ్యులను గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ రాయికోటి వినోద, ఉప సర్పంచ్ గడ్డం మమతలతో పాటు వార్డు సభ్యులను సన్మానించారు. అందరూ సమిష్టిగా ఉండి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో ఝరాసంగం మాజీ సర్పంచ్ బొగ్గుల జగదీశ్వర్, మాజీ ఎంపీపీ అధ్యక్షులు సంగీత సంగమేశ్వర్, మాజీ ఎంపీటీసీ రజిని ప్రియా సంతోష్ పాటిల్, నాయకులు ఏజాజ్ బాబా, శ్రీనివాస్ పటేల్, నాగన్న పటేల్, నాగన్న సజ్జన్ శెట్టి, ఉల్లాస్, సామెల్, సద్దాం, కేదార్ చౌతాయి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసి విజయం సాధించిన



**జహీరాబాద్, నేటిధాత్రి:**

కోహీర్ మండల్ మాచిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన నిబిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ సతీష్ రెడ్డి గారిని,ఉప సర్పంచ్ ,వార్డ్ మెంబర్ లు ఎమ్మెల్యే మాణిక్ రావు గారిని ,మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో కలవడం జరిగింది,నిఈ సందర్భంగా నూతన సర్పంచ్ ,ఉప సర్పంచ్ నిమరియు వార్డు మెంబర్ లను శాసనసభ్యులు శనికొనింటి మాణిక్ రావు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్,మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి,సీనియర్ నాయకులు నరసింహ రెడ్డి ,గ్రామ పార్టీ అధ్యక్షులు,ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# గ్రామ పంచాయతీ ఎన్నికలు: కొత్త సర్పంచుల ప్రమాణ స్వీకారం వాయిదా

**జహీరాబాద్, నేటిధాత్రి:**



తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల మూడో విడత పోలింగ్ ముగిసింది. మంచి ముహూర్తం లేదనే కారణంతో, నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారం డిసెంబర్ 20 నుండి డిసెంబర్ 22కు వాయిదా పడింది. దీంతో సోమవారం నాడు కొత్త పాలకవర్గాలు బాధ్యతలు స్వీకరించనున్నాయి. మూడు దశల్లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గణనీయమైన ఆధిక్యం సాధించింది. గ్రామ అభివృద్ధికి సర్పంచ్ విధులు కీలకం, ఇందులో ప్రభుత్వ పథకాల అమలు, మౌలిక సదుపాయాల పర్యవేక్షణ, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేయడం వంటివి ఉంటాయి.

# సర్పంచులను చంపింది మీరు కాదా కేటీఆర్.

▶▶ ఇరిగేషన్ బిల్లులు ఇచ్చి సర్పంచుల బిల్లులు పెండింగ్ లో పెట్టలేదా?

▶▶ మీరు బిల్లులు ఇవ్వనందుకు చాలా మంది సర్పంచులు చచ్చిపోలేదా?

▶▶ పాడి కౌశిక్ రెడ్డి ఎమోషనల్ బ్లాక్ మెయిల్ కు బ్రాండ్ అంబాసిడర్

▶▶ ఆయన్ని ఆదర్శంగా తీసుకొని ఛస్తామని బెదిరించి మీ వాళ్లు ఓట్లు అడిగారు.

▶▶ చస్తామని బెదిరించి గెలిచిన వారికి నిధులివ్వకుండా చంపుతానన్నాను.

▶▶ కేటీఆర్ విమర్శలపై స్పందించిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి.

**జడ్చర్ల, నేటిధాత్రి:**



రాష్ట్రంలో సర్పంచులను చంపింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, కమీషన్ల కక్కుర్తితో వేల కోట్ల రుపాయల ఇరిగేషన్ బిల్లులను చెల్లించిన బీఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచుల బిల్లులను చెల్లించకపోవడంతో అనేక మంది సర్పంచులు గుండెపోటుతో మరణించారని, కొందరు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారనే విషయాన్ని కేటీఆర్ గుర్తుంచుకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో సర్పంచులను చంపింది మీరు కాదా కేటీఆర్ అని ఆయన నిలదీసారు.పంచాయితీ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో గురువారం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అనిరుధ్ రెడ్డి మాట్లాడారు. తాను ఎన్నికల ప్రచార సమయంలో చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చంపుతామని బెదిరిస్తున్నారంటూ టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై అనిరుధ్ రెడ్డి స్పందిస్తూ, సర్పంచులను చంపిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని కేటీఆర్ గుర్తించాలని కోరారు. సర్పంచులు గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులను ఏళ్ల తరబడిగా చెల్లించకుండా పెండింగ్ లో పెట్టడం ద్వారా ఎంతో మంది సర్పంచుల చావుకు బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమైయిందని విమర్శించారు. బిల్లులు చెల్లించని కారణంగా కొందరు సర్పంచులు గుండె పోటుతో మరణించగా, మరికొందరు ఆత్మహత్యలు చేసుకున్నా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని, కమీషన్లు వస్తాయని ఇరిగేషన్ బిల్లులు చెల్లింపులపై చూపిన శ్రద్ధ సర్పంచుల బిల్లులపై చూపించలేదని తీవ్రంగా విమర్శించారు. సర్పంచుల మరణానికి కారణమైన కేటీఆర్ తనను విమర్శించడం సబబు కాదన్నారు. అలాగే పాడి కౌశిక్ రెడ్డి ఆయన ఎన్నికల సమయంలో తనకు ఓటు వేయకపోతే ఆత్మహత్య చేసుకుంటానని వీడియో పెట్టి ప్రజల్ని ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేయడానికి బ్రాండ్ అంబాసిడర్ గా మారారని విమర్శించారు. కౌశిక్ రెడ్డిని ఆదర్శంగా తీసుకున్న బీఆర్ఎస్ నేతలు పంచాయితీ ఎన్నికల్లో కూడా తమకు ఓటు వేయకపోతే తాము చచ్చిపోతామంటూ ప్రజలను ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేసి గెలవాలని ప్రయత్నించారని ఆరోపించారు. చచ్చిపోతామని బెదిరించిన వారు గెలిచి వస్తే అలాంటి వారికి నిధులు ఇవ్వకుండా చంపేస్తానని మాత్రమే తాను చెప్పానని స్పష్టం చేసారు. తాను సర్పంచులను కత్తితో పొడిచి చంపుతానని అనలేదు కదా?అని పేర్కొన్నారు. కొంత మంది బీఆర్ఎస్ అభ్యర్థులు స్కూళ్లకు వెళ్లే తమ పిల్లలతో కాళ్లు మొక్కించి ఓట్లు అడుక్కున్నారని అనిరుధ్ రెడ్డి చెప్పారు. అయితే ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేసినా రాష్ట్రంలో బీఆర్ఎస్ 10 శాతం సర్పంచ్ స్థానాలను కూడా నేరుగా గెలుచుకోలేకపోయిందని ఎద్దేవా చేసారు. ఇండిపెండెంట్లు గెలిచిన స్థానాలను కూడా తమ ఖాతాలో వేసుకొని జబ్బలు చరుచుకుంటున్నారని బీఆర్ఎస్ నేతలను అనిరుధ్ రెడ్డి ఎద్దేవా చేసారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ ఇచ్చిన తీర్పు విషయంగా మాట్లాడటానికి ఆయన నిరాకరించారు.

# శేఖపూర్ తండా సర్పంచ్ మోహన్ రాథోడ్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**జహీరాబాద్, నేటిధాత్రి:**

స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన శేఖపూర్ తండా సర్పంచ్ మోహన్ రాథోడ్ గారిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాణిక్ రావు జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాయకులు, ప్రజలు,బిఆర్ఎస్ పార్టీ పై నమ్మకం తో గెలిపించినందుకు ధన్యవాదాలు.అనునిత్యం అందుబాటులో ఉంటూ తండా ను అధివృధి పదం లో నడిపించడానికి నా యొక్క సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటాయి అని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో చిన రెడ్డి ,తండా మాజి ఎంపీటీసీ ప్రేమ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

# పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ జెడ్పిటిసి సాగర్.



**చిట్యాల, నేటిధాత్రి:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రం లోని బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు పాండ్రాల వీరస్వామి తండ్రిగారైన పాండ్రాల నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి యొక్క ప్రార్థిదేహానికి గురువారం రోజున పూలమాలవేసి నివాళి అర్పించి వారి యొక్క కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన చిట్యాల మండల మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, చిట్యాల సర్పంచి తౌటం లక్ష్మి, వారివెంట పిఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, బి ఆర్ ఎస్ యూత్ మండల అధ్యక్షులు 4 వార్డ్ వార్డు మెంబర్ తౌటం నవీన్, బి ఆర్ ఎస్ చిట్యాల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు, మండల ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేందర్, 2 వ వార్డు మెంబెర్ జెట్టి కుమారస్వామి, 3 వ వార్డు సభ్యులు పుల్ల నిర్మల సతీష్,జిల్లా మండల నాయకులు బైరంభద్రయ్య, పెరుమాండ్ల రవీందర్ గౌడ్,లాండే శివాజీ, మేడిపల్లి శ్రీనివాస్, బుర్ర రఘు, నేపాలి రాజేష్, వేజ్జు నాగరాజు, గుండు నగేష్,సోషల్ మీడియా వారియర్ సుశ్రుత్, బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఒక్క ఓటు తేడాతో ఘన విజయం సాధించిన అభ్యర్థి



**కరీంనగర్, నేటిధాత్రి:**

ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసిన ఉమ్మెత్తల శోభ రవీందర్ ఒకే ఒక్క ఓటు తేడాతో ఘన విజయం సాధించారు. వివరాల్లోకి వెళితే పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం దుబ్బ పల్లి గ్రామానికి చెందిన ఉమ్మెత్తల శోభా రవీందర్ రెడ్డి ఒకే ఒక్క ఓటు తేడాతో గెలుపొందారు. ఈసందర్భంగా ఉమ్మెత్తల శోభా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, పేదల సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాల సృష్టి వంటి అంశాలే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎన్నికల ఫలితాలు వెల్లడైన వెంటనే గ్రామంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. ఫలితాలు వెలువడిన అనంతరం సర్పంచ్ దంపతులను మరియు వార్డ్ మెంబర్ లను గ్రామ ప్రజలు ఘనంగా అభినందించారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని ఈసందర్భంగా ఉమ్మెత్తల శోభ రవీందర్ రెడ్డి తెలిపారు.

# వనపర్తి మార్కెట్ యార్డులో మినుముల రైతులకు తరుగు పేరుతో టోపీ



▶▶ మార్కెట్ యార్డును ఆకస్మిక తనిఖీ చేయాలి

**వనపర్తి, నేటిధాత్రి:**

వనపర్తి జిల్లా కేంద్రంలో చిట్యాల రోడ్ లో తరుగు పేరుతో మినుముల రైతును 50 కిలోల బస్తాకు దాదాపు రెండు కిలోల మినుములు తరుగు తీస్తున్నారని బుద్ధారం గ్రామానికి చెందిన రైతు గౌనికాడి అశోక్ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు చివరగా 17 కిలోల మినుముల కూడా రెండు కిలోల తరుగు తీశారని రైతు తెలిపారు కమిషన్ ఏజెంట్ లు మార్కెట్ కమిటీ అధికారులు కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్నారని రైతు అశోక్ ఆందోళన వ్యక్తం చేశారు రాత్రింబవళ్లు పండించిన మినుములకు దాదాపు 32 సంచుల కు 16 క్వింటాల్ మినుములకు 64 కిలోల మినుములు తరుగు పేరుతో రెండు కిలోల చొప్పున ఒక బస్తాకు తరుగు తీశారని రైతు అశోక్ కన్నీటి పర్యంతమయ్యారు . ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ వనపర్తి చిట్యాల మార్కెట్ యార్డులో ప్రభుత్వ మార్కెట్ సిబ్బంది పర్యవేక్షణ కాంటా దగ్గర ఉండకపోవడం సరైన తూకాలు చేయకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే వనపర్తి జిల్లా కలెక్టర్ ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి ఎమ్మెల్యే మెగా రెడ్డి వనపర్తి మార్కెట్ యార్డును ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తే మార్కెట్ కమిటీలో జరిగే అవినీతి అక్రమాలు అదేవిధంగా కమిషన్ ఏజెంట్ల అవకతవకలు టెండర్లు వేసే వ్యాపారస్తులు మార్కెట్ కమిటీ అధికారులతో మార్కెట్ ఏజెంట్లతో కుమ్మక్కై రైతులను నష్ట పరుస్తున్నారని రైతులు ఆంజనేయులు బాలస్వామి బుద్ధారం అశోక్ ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు రైతులకు న్యాయం చేయాలని వారు ప్రజాప్రతినిధులను కలెక్టర్ ను కోరారు

# గుండెపోటుతో వ్యక్తి మృతి




**గణపురం, నేటిధాత్రి:**

గణపురం మండలం బస్వరాజు పల్లి గ్రామంలో బూడిద స్వామి గుండెపోటుతో తెల్లవారుజామున మరణించారు తెలియగానే మాజీ సర్పంచ్ చెరుకు కుమారస్వామి గౌడ్ బిజెపి వార్డ్ మెంబర్ కుక్క ముడి రమేష్ వీరితో కుక్క ముడి సంపత్ కుక్క ముడి కుమార్ మిట్టపల్లి రమేష్ పైస విజేందర్ జీడి రాజకుమార్ మారేపల్లి నరసింగం నోముల బాబు తదితరులు పాల్గొన్నారు

# కొండపర్తిలో ఉపసర్పంచ్ పదవికి బహిరంగ బేరసారాలు

- అధికార పార్టీ నేతల ఆగడాలు భరించలేకనే ప్రతిపక్షం వైపు ప్రజల మొగ్గు
- రాజ్యాంగ బద్ధంగా దళితులకు దక్కే పదవిపై అగ్ర కుల కుట్రలు
- డబ్బులతో ప్రలోభాలు ఆత్మగౌరవంతో తిరస్కారం
- దళితులు నాయకులు కావద్దా? పదవులు అగ్రకులాల స్వంతమా?
- ఆకలినైనా భరిస్తాం ఆత్మగౌరవాన్ని మాత్రం అమ్ముకోం అంటున్న దళిత నేత ప్రణయ్
- పైసలు గల నేతల చేతిలో పరిహాస మవుతున్న ప్రజాస్వామ్యం

**ఐనవోలు, నేటిధాత్రి:**




అయినవోలు మండలం కొండపర్తి గ్రామంలో ఉపసర్పంచ్ పదవి చుట్టూ చోటుచేసుకున్న పరిణామాలు గ్రామీణ రాజకీయాల అసలైన ముఖచిత్రాన్ని బయటపెట్టాయి. ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం అన్న మాటలు ఎన్నికల వరకే పరిమితమని, పదవుల పంపకంలో మాత్రం కుల డబ్బు రాజకీయాలే రాజ్యమేలుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.గ్రామ ప్రజలు, ముఖ్యంగా 11వ వార్డు ఓటర్లు విశ్వాసంతో వేసిన ఓటును అధికార కూటములు పావుగా మార్చుకున్నాయని దళిత సంఘాలు మండిపడుతున్నాయి. టీఆర్ఎస్ బీజేపీ మద్దతుతో సర్పంచ్‌ను గెలిపిస్తే ఉపసర్పంచ్ పదవిని బీజేపీకి ఇస్తామని బహిరంగంగా హామీ ఇచ్చిన నేతలు, ఆ తర్వాత బీఆర్ఎస్‌కు చెందిన కొంతమంది వార్డు సభ్యులను కాంగ్రెస్ అభ్యర్థి వైపు తిప్పేలా 'బేరసార రాజకీయాలు' నడిపారన్న ఆరోపణలు సంచలనంగా మారాయి.దళిత మాదిగ సామాజిక వర్గానికి ఉపసర్పంచ్ పదవి రావడాన్ని అడ్డుకోవడమే లక్ష్యంగా అగ్రకుల రాజకీయాలు పనిచేశాయా? అన్న ప్రశ్నలు ఇప్పుడు గ్రామంలో చర్చకు వస్తున్నాయి. కేవలం ముగ్గురు సభ్యులే గెలిచిన కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్రకుల అభ్యర్థికి ఉపసర్పంచ్ పదవిని అప్పగించడం వెనుక బలమైన డబ్బు లావాదేవీలు జరిగాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ వ్యవహారంలో దళిత నాయకుడిని ఫోన్‌పే ద్వారా డబ్బులు పంపి ప్రలోభాలకు గురిచేయాలని ప్రయత్నించారని, అయితే ఆ మొత్తాన్ని వెంటనే తిరిగి పంపించి తన ఆత్మగౌరవాన్ని కాపాడుకున్నాడని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. "ఆకలినైనా భరిస్తాం…ఆత్మగౌరవాన్ని మాత్రం అమ్ముకోం" అన్న ఆయన మాటలు గ్రామ రాజకీయాల్లో ఇప్పుడు నినాదంగా మారాయి.ఎన్నికల సమయంలో దళితులను ఓటర్లుగా మాత్రమే గుర్తించే రాజకీయ నేతలు, పదవుల పంపకంలో మాత్రం దళిత నాయకత్వాన్ని అంగీకరించడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దళితులు నాయకులు కావద్దా? పదవులు అగ్రకులాల స్వంతమా? అనే ప్రశ్నలు సామాన్య ప్రజల్లోనూ వినిపిస్తున్నాయి.ఈ అన్యాయంపై ఈ నెల 20న జరిగే ప్రమాణస్వీకార కార్యక్రమం రోజున కొండపర్తి గ్రామంలో పెద్ద ఎత్తున నిరసన చేపట్టాలని దళిత నాయకులు పిలుపునిచ్చారు. దళిత సంఘాల నాయకులు, మేధావులు, యువకులు హాజరై దళిత సామాజిక వర్గానికి ఉపసర్పంచ్ పదవి దక్కే వరకు పోరాటం కొనసాగించాలని వారు స్పష్టం చేశారు.కొండపర్తిలో ఉపసర్పంచ్ పదవి ప్రజాస్వామ్యానికి కాదు… బేరసారాలకు బందీ అయిందా? అన్న ప్రశ్నతో ఈ వ్యవహారం ఇప్పుడు మండల రాజకీయాలను కుదిపేస్తోంది.

# పంచాయితీరాజ్ డైరెక్టర్ కు మహిళల అభినందనల వెల్లువ.

**మంగపేట, నేటిధాత్రి:**



రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ డైరెక్టర్ గా ఎంపిక అయిన గుమ్మడి సోమయ్యకు గురువారం మంగపేట మండల మహిళ నాయకురాళ్ల శాలువాలు పుష్ప గుచ్చాలను అందించి అభినందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి చింతా చంద్రావతి, కమలాపురం కాంగ్రెస్ గ్రామ కమిటీ ఉపాధ్యక్షురాలు పోలసాని సరళా రాణి మాట్లాడుతు కష్టానికి తగిన ఫలితం లభించిందని పార్టీని నమ్ముకున్న ఎవ్వరిని పార్టీ నిరాశపరచదని అన్నారు. అనంతరం స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అది రేణుక, అల్లాడి వైష్ణవి, అమ్మాయక్క మొదలైన మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

# చిట్యాల కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులుగా గంగాధర రవీందర్ నియామకం.



**చిట్యాల, నేటిధాత్రి:**

భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భట్టు కర్ణాకర్‌లి ఆదేశానుసారం చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి అధ్యక్షతన చిట్యాల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగాధర రవీందర్ ని చిట్యాల టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా గురువారం రోజున కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల సమక్షంలో నియమించడం జరిగింది తెలిపారు, అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా జిల్లాఅధ్యక్షులు బట్టు కర్ణాకర్ శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావులి ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో వారికి కండువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మధు వంశీ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్‌లి, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, మాజీ ఎంపీటీసీ కట్కూరి నరేందర్,మాజీ ఎంపీటీసీ తిరుపతి, కాంగ్రెస్ నాయకులు కొక్కుల సదానందం, కైతం మార్కండేయ, కొక్కుల రమేష్, ఆరేపల్లి నరసింహ రాములు, కిషన్, బుర్ర రాజుకుమార్ , అల్లం రాజు, నరేష్, ఉయ్యాల రమేష్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులలో పాల్గొన్న సిబ్బందిని అభినందించిన జిల్లా కలెక్టర్

**భూపాలపల్లి, నేటిధాత్రి:**



మూడు దశల్లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా, విజయవంతంగా ముగియడం పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎంపీడీఓలు, డీపీఓతో పాటు ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న అన్ని శాఖల అధికారులు, సిబ్బందిని అభినందించారు.రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించిన నాటి నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు అధికారులు సమన్వయంతో పనిచేయడం వల్లనే ఎన్నికలు సజావుగా నిర్వహించగలిగామని జిల్లా కలెక్టర్ తెలిపారు. పోలింగ్ రోజు భద్రతా ఏర్పాట్లు, ఓటర్లకు కల్పించిన సౌకర్యాలు, ఎన్నికల నిబంధనల కచ్చితమైన అమలు ఎన్నికల విజయానికి దోహదపడ్డాయని ఆయన పేర్కొన్నారు.గురువారం గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిసిన సందర్భంగా డీపీఓ, ఎంపీడీఓలు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను శాలువతో సన్మానించి, విజయవంతమైన ఎన్నికల నిర్వహణకు అందించిన మార్గదర్శకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రజలు చూపిన సహకారం అభినందనీయమని అన్నారు.ఈకార్యక్రమంలో డిపిఓ శ్రీలత, అన్ని మండలాల ఎంపిడిఓలు భాస్కర్, వెంకటేశ్వర్లు, అనిత, జయశ్రీ, రాం ప్రసాద్, తరుణి ప్రసాద్, వెంకటేశ్వర్లు, పవన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# అందరికీ అందుబాటులో ఉంటా



- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**గణపురం, నేటిధాత్రి:**

గణపురం మండలం గాంధీనగర్ భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గాంధీనగర్ గ్రామ సర్పంచి ఇంజపల్లి శ్రీనివాస్ ఉప సర్పంచ్ అభ్యర్థిగా బరిగేల శోభ-బిక్షపతి, వార్డు సభ్యులు 2 వ వార్డు అటికేటి మల్లికార్జున్, 3 వ వార్డ్ కామారపు రమాదేవి-ప్రవీణ్ 5 వ వార్డు మాదం భరత్, 8 వ వార్డ్ బొచ్చు అభిషేక్ , గార్లను ఈరోజు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో అందరికీ శాలువా కప్పి కృతజ్ఞతలు తెలియజేశారు. గాంధీనగర్ ప్రజలందరికీ పేరుపేరునా కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంపటి భువన సుందర్ గాంధీనగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు పోతరాజు సురేష్, తాజా మాజీ సర్పంచ్ మాదం మమతా సుధాకర్, యాదవ కులం పెద్దమనిషి పెంట చిరంజీవి, పోతరాజు నరేష్, ముడతన మురళి, బినవేనా రాజు, భూపాలపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు అప్పాల శ్రీనివాస్ ,గుంటి శంకర్, కుర్రి సుధాకర్, అటికేటి కిషోర్, పల్లెబోయిన నిఖిల్, అటికేటి అనిల్, పాల్గొన్నారు

# 15వ వార్డులో కంప చెట్లను తీసివేయిస్తున్న మాజీ కౌన్సిలర్ బండారు



**వనపర్తి, నేటిధాత్రి:**

వనపర్తి జిల్లా కేంద్రంలో 15వ వార్డ్ మారెమ్మ కుంట దగ్గర కంప చెట్లు పెరగడం చెత్తా ఉండడంవల్ల ప్రజలు తన దృష్టికి తెచ్చారని మాజి మున్సిపల్ కౌన్సిలర్ బండారు కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు వెంటనే మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ కు సమాచారం ఇచ్చానని జెసిబి సహాయంతో కంప చెట్లను తీసి వేయించారని కృష్ణ చెప్పారు ఈ మేరకు 15వ వార్డు ప్రజల తరఫున మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సిబ్బందికి ఒక ప్రకటన లోకృతజ్ఞతలు తెలిపారు ఈకార్యక్రమంలో ఆర్ ఎంపీ డాక్టర్ దానెల్ రాజు ఇలియాస్ వార్డు ప్రముఖులు పాల్గొన్నారని కృష్ణ చెప్పారు

# వైభవంగా అయ్యప్ప స్వాముల ఇరుముడుల కార్యక్రమం



**మంగపేట, నేటిధాత్రి:**

మంగపేట కేంద్రంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయం ( బ్రహ్మం గారి గుడి ) లోని అయ్యప్ప స్వాములు కుటీరంలో అయ్యప్ప స్వామి సన్నిధానంలోకి వెళ్ళుటకు దీక్షలు చేపట్టిన అయ్యప్ప మాలదారులు గురువారం స్థానిక పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో అత్యంత వైభవంగా ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. 41 రోజుల పాటు నియమ, నిష్టలతో కఠిన దీక్షలు చేసి, తమ కుటీరంలో ప్రతి రోజు ఉదయం, సాయంత్రం పూజలు నిర్వహించిన అయ్యప్పలు గురువారం ఉదయం స్వామియే శరణమయ్యప్ప అంటూ శరణు ఘోష చేస్తూ భక్తి పరవశం నడుమ వైభవముగా ఇరుముడి కార్యక్రమాన్ని కొనసాగించారు. గురు స్వాములు పొదెం కేశవరావు, ఎర్రం స్వామిల పర్యవేక్షణలో గురు స్వామి రవి స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మాలదారులకు ఇరుముడులు కట్టారు. ఇరుముడి కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన బంధువులు,మిత్రులతో ఆలయం ప్రాంగణ కోలాహలంగా మారింది. ఇరుముడి కార్యక్రమం అనంతరం భిక్ష కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం దేవాలయ వద్ద నుండి బయలుదేరిన అయ్యప్పలను భక్తులు, బంధువులు కలసి గ్రామ చివరి వరకు సాగనంపారు.

# శబరిమల బయల్దేరిన అయ్యప్ప మాలదారులు.



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**

హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి మాల ధరించి మండల దీక్ష ముగించుకున్న పులిమడుగు గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు శబరిమల యాత్రకు బయల్దేరారు. గురుస్వాములు మాలాదారులకు అత్యంత భక్తి శ్రద్ధలతో ఇరుముడి కట్టారు. అయ్యప్ప మాల ధరించిన ప్రతి భక్తుడు భక్తి మార్గములో నడుస్తూ నలుగురికి ఆదర్శప్రాయంగా నిలుస్తారని గురుస్వామి బానోతు శంకర్, భుక్య భోజియ అన్నారు. దీక్షను దిగ్విజయం చేయడంలో కుటుంబ సభ్యుల సహకారం ముఖ్యపాత్ర పోషిస్తుందని, యాత్ర శుభకరంగా జరగాలని మణికంఠుడిని వేడుకున్నారు గురుస్వాములు. శబరిమలకు ప్రయాణం అయినవారిలో సుమారు వందమంది స్వాములు ఉన్నారు.

# లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

- డిసెంబర్ 21న జరుగనున్న జాతీయ మెగా లోక్-అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి..
- రాజీపడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో కక్షిదారులు రాజీ పడవచ్చు..

రాజీ మార్గమే.. రాజ మార్గం!

- ఝరాసంగం పోలీస్ స్టేషన్ ఎస్ఐ క్రాంతి కుమార్

**జహీరాబాద్, నేటిధాత్రి:**



ఈ నెల 21న జరగనున్న జాతీయ మెగా లోక్-అదాలత్ ను ఉదేశించి ఝరాసంగం పోలీస్ స్టేషన్ ఎస్ఐ క్రాంతి కుమార్ పటేల్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. క్షణికావేశంలో చేసిన తప్పులను సరిదిద్దుకోవాడానికి లోక్-అదాలత్ అనేది ఒక మంచి అవకాశం అని, రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో కక్షిదారులు రాజీపడవచ్చు అన్నారు. అనవసర గొడవలకు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని, రాజీ కుదుర్చుకోవడం ద్వారా ఇరు వర్గాలు గెలుపొందినట్లు అవుతుంది అన్నారు. ఈ నెల 21 ఆదివారం జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కక్షిదారులకు సూచించడం జరిగింది. మండల వ్యాప్తంగా చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న, క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితం సంబంధిత కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ వంటి రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం అన్ని కేసులలో ఇరువర్గాల సమ్మతితో రాజీపడేలా చూడాలని అన్నారు.సైబర్ నేరాలకు సంభందించి, సైబర్ మోసగాళ్ల చేతిలో బాధితులు కోల్పోయిన డబ్బులు త్వరగా భాదితులకు అందే విధంగా చూడాలని, 25 వేల రూపాయల కంటే తక్కువ డబ్బు కోల్పోయిన కేసులలో లోక్-అదాలత్ ద్వారా ఫిర్యాదు తీసుకొని, ఎఫ్ఐఆర్ లేకుండానే రీఫండ్ ప్రక్రియా చేయాలని అధికారులకు సూచించడం జరిగింది. ఈ నెల 21న జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ విజయవంతం చేయాలని కానిస్టేబుల్ ప్రతి ఒక్కరు భాధ్యత యుతంగా వ్యవహరించి, రాజీ పడదగిన అన్ని కేసులలో ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి, వీలైనన్ని ఎక్కువ కేసులు రాజీపడేలా చూడాలన్నారు.

# ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించిన పోలీస్ సిబ్బంది

- జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

**భూపాలపల్లి, నేటిధాత్రి:**



జిల్లాలో నిర్వహించిన గ్రామపంచాయితీ ఎన్నికలు మూడు విడతలుగా పూర్తిగా శాంతియుత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి. అని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ప్రకటించారు. ప్రజల సహకారం, అధికారుల సమన్వయం, పోలీసు విభాగం కర్తవ్యనిష్ఠతో పనిచేయడం ఈ ఎన్నికల విజయానికి ప్రధాన కారణమని తెలిపారు.ఎన్నికల భద్రత కోసం అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, కానిస్టేబుళ్లు, హెూంగార్డులు, భూపాలపల్లి జిల్లా సిబ్బందితోపాటు ఇతర జిల్లాల నుండి వచ్చిన సిబ్బందితో సహా 950 మందికి పైగా పోలీసు సిబ్బంది విడత వారీగా విధులు నిర్వర్తించినట్లు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన రోజునుంచే జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణకు కఠిన చర్యలు చేపట్టినట్లు వివరించారు.జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన 4 చెక్‌పోస్టుల్లో వాహనాలపై క్షుణ్ణమైన తనిఖీలు నిర్వహించడంతో పాటు గ్రామాలలో రహదారులపై బాంబ్ స్క్వాడ్ టీములతో లతో విస్తృతంగా నిఘా కొనసాగించామని ఎస్పీ తెలిపారు. ఈ తనిఖీల్లో రూ.8,400 నగదు, రూ.14 లక్షల విలువైన మద్యం స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు, వివిధ చట్టవిరుద్ధ చర్యలకు సంబంధించి 107 కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.అదనంగా, గత ఎన్నికల్లో ఘర్షణలకు కారణమైన వ్యక్తులు, రౌడీషీటర్లు, అనుమానాస్పద వ్యక్తులపై ముందస్తు చర్యలుగా 139 కేసుల్లో 377 మందిని బైండోవర్ చేసినట్లు చెప్పారు.ఎన్నికల సమయంలో చలి, పగలు, రాత్రి అన్న తేడా లేకుండా కర్తవ్యదీక్షతో పనిచేసిన పోలీసు సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలు, వివిధ శాఖల అధికారులు, పోలీసు విభాగం అందరూ సమన్వయంతో పనిచేయడంతోనే ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ను సన్మానించిన ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం..



**జహీరాబాద్, నేటిధాత్రి:**

కోహిర్ మండలం మాచిరెడ్డిపల్లి గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన పి.సతీష్ రెడ్డి,ఉప సర్పంచ్ రవి,లను ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం పూలమాల,శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది,ఈ కార్యక్రమంలో నాయకులు పి.జి.ఈశ్వర్, నర్సింహరెడ్డి,మాజీ సర్పంచ్ లు అశోక్, ఏసురత్నం, పి.జి.మల్లేశం,కుమార్,జార్జ్,అరుణ్,తదితరులు పాల్గొన్నారు

# నార్లాపూర్ గ్రామ సర్పంచ్ పెద్ద బోయిన రవీందర్ యాదవ్ కి సన్మానం



**నడికూడ, నేటిధాత్రి:**

ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో మండలంలోని నార్లాపూర్ జనరల్ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన బడుగు బలహీన వర్గాల బీసీ బిడ్డ పెద్ద బోయిన రవీందర్ యాదవ్ కి శనిగరపు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి దోహదపడే పథకాలు,పాలసీలు పేద ప్రజలకి అందేలా ఒక బీసీ నాయకునిగా తనకి వచ్చిన అవకాశాన్ని గ్రామ అభివృద్ధికి తోడ్పాటును అందించే క్రమంలో మా సంపూర్ణ మద్దతు ఉంటుంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శనిగరపు లింగమూర్తి,బొల్లె శ్యామ్,ఓనగోని రామకృష్ణ, ఒనగొని రాజు,పులి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పాకాల ఆడిటోరియాన్ని వెంటనే ప్రారంభించాలి



▶▶ బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్..

▶▶ నిలిచిపోయిన ఆడిటోరియం ముందు బిఆర్ఎస్ నాయకుల ధర్నా

**నర్సంపేట, నేటిధాత్రి:**

బిఆర్ఎస్ ప్రభుత్వంలో నాటి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట పట్టణంలో ఐదు కోట్ల నిధులతో 90 శాతం పనులు పూర్తిచేసి ఉన్న పాకాల ఆడిటోరియాన్ని వెంటనే పూర్తిచేసి ప్రారంభించాలని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ డిమాండ్ చేశారు. అందుకు గాను నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్మాణంలో ఉన్న పాకాల ఆడిటోరియం వద్ద నిరసన,ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ నల్ల మనోహర్ రెడ్డి,డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సంపేట మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి కొరకు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాజీ మున్సిపల్ మంత్రి కేటీ రామారావు సహకారంతో కోట్లాది రూపాయల నిధులను తీసుకురావడం జరిగిందని కాగా అందులో భాగంగా కొన్ని అభివృద్ధి పనులను పూర్తి చేసి మరికొన్ని కార్యక్రమాలకు ఆనాటి మున్సిపాలిటీ పాలక మండలి చేత ప్రణాళిక రచించి తీర్మానాలు చేయడం జరిగిందన్నారు. టియుఎఫ్ఐడిసి పథకం ద్వారా 42 కోట్లా నిధులను పట్టణంలోని అన్ని వార్డులలో సమగ్ర అభివృద్ధి కొరకు సిసి రోడ్లు ,డ్రైనేజీ ,లాంటి మౌలిక సౌకర్యాలు కల్పించడానికి అలాగే కుమ్మరికుంట పార్కు,ఆడిటోరియం, వెజిటేబుల్ మార్కెట్, ఇంటిగ్రేటెడ్ వెజిటేబుల్ మార్కెట్ ,మేజర్ డ్రైనేజీ, రింగ్ రోడ్డు బస్తీ దవఖానాలు లాంటివి ,జంక్షన్ల అబివృద్ధి, సెంట్రీ లైటింగ్,లైబ్రరీ,మరియు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణ కార్యక్రమాల కొరకు నిధులను కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి రెండు సంవత్సరాలుగా నర్సంపేట మున్సిపాలిటీ అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడంతో పాటు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చిన నిధులను సక్రమంగా వినియోగించకుండా నిర్లక్ష్యం వహిస్తూ రాజకీయ లబ్ధి పొందడానికి ఇష్టానుసారంగా గత మున్సిపాలిటీ చేసిన తీర్మాన పనులను కాకుండా తన సొంత ఏజెన్సీ కోసం కాంట్రాక్టు పనులు చేయించుకోవడంతో పాటు పనులను మారుస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపాలిటీ కమిషనర్ మరియు అధికారులు కలిసి ఏదేచ్ఛగా అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ రాజకీయ లబ్ధి కోసం ఐస్టారీతిన పనులను మార్చుకుంటూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారన్నారు. ప్రజలు కట్టిన పన్నులను మున్సిపాలిటీ అభివృద్ధికి వినియోగించకుండా, కమిషన్ల కోసం వ్యక్తిగతంగా అభివృద్ధి పనుల పేరుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు పంచుకుంటూ అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అభివృద్ధి విషయంలో నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్టియు జిల్లా అధ్యక్షులు గోనెయువరాజు,మాజీ మండల అధ్యక్షులు మచ్చిక నరసయ్య, మాజీ కౌన్సిలర్స్, దేవోజు సదానందం గందె రజిత చంద్రమౌళి, పెండెం వెంకటేశ్వర్లు మండల శ్రీనివాస్ శివరాత్రి స్వామి,మాజీ ఎంపీటీసీలు,పట్టణ పార్టీ బాధ్యులు,పట్టణ విలీన గ్రామాల ప్రతినిధులు,30 వార్డుల అధ్యక్షులు,పట్టణ మహిళా నాయకురాలు,మైనార్టీ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మళ్లీ కేసీఆర్ పాలనే కావాలని కోరుకుంటున్న ప్రజలు..

▶▶ చెన్నూర్ లో మళ్ళీ గులాబీ జెండా ఎగరేస్తాం...

▶▶ పార్టీ గుర్తులపై పోటీ చేస్తే ఎవరి సత్తా ఏంటో చూపిస్తాం...

▶▶ చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**







పార్టీ గుర్తులపై పోటీలు నిర్వహిస్తే ఎవరి సత్తా ఏంటో చూపిస్తామని చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. గురువారం క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని బాల్క సుమన్ నివాసంలో మూడో విడతలో చెన్నూర్ నియోజకవర్గంలోని సర్పంచ్, వార్డ్ మెంబర్ ఎన్నికలలో గెలిచిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్ ల సమావేశం ఏర్పాటు చేసి వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడారు. నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేయాలని అన్నారు. పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయానికి కృషి చేసిన నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. రానున్న ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల్లో పార్టీ కేటాయించిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ఎన్నికల్లో ఓడిన వారికి పార్టీ మద్దతు ఉంటుందని తెలిపారు. గెలిచిన సర్పంచులకు తాయిలాలు ఇచ్చేందుకు కాంగ్రెస్ నాయకులు మంతనాలు చేస్తున్నారని, వాటిని తిప్పి కొట్టాలని అన్నారు. చెన్నూర్ ప్రాంతంలోని ముంపు గ్రామాల్లో కరకట్టలు కట్టాలని త్వరలో పాదయాత్ర చేపట్టబోతున్నానని తెలిపారు. తెరాస పట్ల ప్రజల్లో అభిమానం అలాగే ఉందని, మళ్లీ కెసిఆర్ పాలన కావాలని కోరుకుంటున్నారని అన్నారు. చెన్నూర్ లో తెరాస ప్రభుత్వంలోని అభివృద్ధి పనులు అన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం ఆపేసిందని జనవరి నెలలో పోరాటానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. సింగరేణి ప్రాంత ఖాళీ స్థలాల్లో పట్టాలు ఇవ్వడంలో అధికార పార్టీ విఫలం చెందిందని అన్నారు. మంచిర్యాల జిల్లాలో జడ్పీ చైర్మన్ పదవి కోసం పోటీకి సిద్ధంగా ఉన్నానని బాల్క సుమన్ పేర్కొన్నారు. మంత్రి ఇలాఖాలో ఇసుక దందాపై ఉన్న శ్రద్ధ ప్రజల బాగోగులపై లేదని విమర్శించారు. రాబోయే రోజుల్లో చెన్నూర్ లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ రాజా రమేష్, కార్యకర్తలు ,మాజీ కౌన్సిలర్లు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# సర్పంచ్ లను సన్మానించిన బిఆర్ఎస్ పార్టీ డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మానే రామకృష్ణ

**చర్ల, నేటిధాత్రి:**



చర్ల మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ దొడ్డి తాతారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో చర్ల మండలంలో బిఆర్ఎస్ పార్టీ అత్యధికంగా 9 పంచాయతీల్లో విజయం సాధించింది ఈ సందర్భంగా డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మానే రామకృష్ణ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లను వార్డు మెంబర్ లను ఈ విజయానికి కష్టపడి పని చేసేన సీనియర్ నాయకులను సన్మానించారు ఈ సందర్భంగా వారికి పార్టీ అన్నివిధాలుగా అండగా ఉంటుంది అని రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని కాబట్టి ఎవరు కూడా అధైర్య పడాల్సిన అవసరం లేదు అని అదేవిదంగా నిధులు కూడా ఎవరో దయతలచి ఇచ్చేవి కావు అని కేంద్ర ప్రభుత్వం నుండి నేరుగా వస్తాయి అని తెలిపారు అదేవిధంగా మండలంలో రాబోవు ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా ప్రతి సెగ్మెంట్ స్థానిక యువ నాయకత్వం కష్టపడి పనిచేసి ఇదే స్ఫూర్తితో మెజారిటీ స్థానాలు గెలిచేవిధంగా కృషి చేయాలి అని కోరారు ఈ సమావేశంలో మండల కో కన్వీనర్ అయినవోలు పవన్ కుమార్ మాజీ మండల అధ్యక్షులు సోయం రాజారావు మరియు వార్డు మెంబెర్స్ స్థానిక నాయకులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ నేతల పరామర్శ



▶▶ ఆర్థిక సాయం అందించిన జిల్లా కాంగ్రెస్ నాయకుడు బుర్ర రాజ్‌కుమార్ గౌడ్

**అయినవోలు, నేటిధాత్రి:**

ఐనవోలు మండలం రాంనగర్ గ్రామానికి చెందిన బుర్ర నవీన్, బుర్ర కళ్యాణ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల కాంగ్రెస్ పార్టీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. వర్ధన్నపేట నియోజకవర్గ శాసన సభ్యులు గౌరవ కె.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ నాయకుడు బుర్ర రాజ్‌కుమార్ గౌడ్ గారు మృతుల కుటుంబాలను పరామర్శించి, వారి బాధను పంచుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, పార్టీ తరఫున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బుర్ర రాజ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ, బాధిత కుటుంబాలకు అండగా నిలవడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి విషాద సమయంలో పార్టీ నాయకులు ప్రజల పక్కనే ఉంటారని తెలిపారు. ఈ పరామర్శ కార్యక్రమంలో రాంనగర్ గ్రామ సర్పంచ్ ఆకులపెల్లి స్వాతి, గ్రామ పార్టీ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు బొమ్మినేని రాకేష్ రెడ్డి, బుర్ర రాజశేఖర్ గౌడ్, వల్లాల నాగయ్య, బుర్ర యాదగిరి, ఆరెల్లి లక్ష్మయ్య, ఎల్లకుమార్, రంగారెడ్డి, బాలమల్లు, బర్ల యాదగిరి, ఆకులపెల్లి యాకయ్య, మూడిక రాజు, బర్ల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు. మృతుల కుటుంబాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.

# సర్పంచులను ఘనంగా సన్మానించిన రెవెన్యూ మినిస్టర్ పొంగులేటి



**చర్ల, నేటిధాత్రి:**

చర్ల స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లకు రెవెన్యూ మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేతులమీదగా కొత్తగూడెం క్యాంపు కార్యాలయంలో చర్ల మండలంకు సంబంధించిన 15మంది సర్పంచులకు మరియు ఉప సర్పంచ్ లకు ఘనంగా సన్మానించారు భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మరియు మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరుగగా ఈ కార్యక్రమంలో చర్ల ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ పరుచూరి రవి చర్ల మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీమలమర్రి మురళి పోలిన లంక రాజు ఇర్ప వసంత్ కొసరాజు కుమార్ రాజా పొట్రూ బ్రహ్మానంద రెడ్డి బోర పెద్ది రెడ్డి ముమ్మినేని అరవింద్ గుండేపూడి సతీష్ మాత పందు మరియు తదితరులు పాల్గొన్నారు

# సర్పంచు ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టు

▶▶ అభివృద్ధికి బి.ఆర్.ఎస్ పార్టీయే బ్రాండ్ అంబాసిడర్ అని నమ్మిన ప్రజలు

▶▶ డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ ▶▶ ఎమ్మెల్యే మాణిక్ రావు

**జహీరాబాద్, నేటిధాత్రి:**



గోడియారుపల్లి,ఎదులపల్లి,న్యామతాబాద్,మన్సూర్ నగర్ సర్పంచ్ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్ ఉప సర్పంచ్ %డ% వార్డ్ మెంబర్ లను, ముఖ్య నాయకులను, కార్యకర్తలను శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చైర్మన్ మాట్లాడుతూ ఎన్నికలలో వీరోచితంగా పోరాడి అధికార పార్టీకి ధీటుగా సమాధానం చెప్పిన నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమములో కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు ,మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, సీనియర్ నాయకులు భూమన్న,మాజి సర్పంచ్ లు ఎంపీటీసీ లు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ స్పీకర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన సర్పంచ్ వార్డు సభ్యులు.

**చిట్యాల, నేటిధాత్రి:**



చిట్యాల మండలం తిరుమలపూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మరియు వార్డు సభ్యులు గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని క్యాంప్ ఆఫీసుకు వచ్చిన తెలంగాణ తొలి సభాపతి శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో నూతనంగా గెలిచిన సర్పంచి వార్డు సభ్యులకు మధుసూదన చారి శాలువలు కప్పి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు సంపూర్ణంగా ఉంటాయని ఆయన నాయకులకు మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలోతిరుమలాపూర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ జన్నే సురేష్ ఉప సర్పంచ్ నల్ల అశోక్ వార్డు మెంబర్లు దాసారపు సురేష్ కొర్రి సుమత నల్ల పద్మ .గద్దల మౌనిక జన్నె రమేష్ నాయకులు,కార్యకర్తలు కానుగుల కొమురయ్య చేరాల సదానందం యండి శంషుద్దీన్ చక్రపాణి బిక్షపతి. నల్ల నవీన్ నవీన్. జనార్ధన్ ఓదెలు సాగర్. సతీష్ కంచర్ల కుమారస్వామి డబ్బాల జగదీష్ జోక్ బాను కంచు రాకేష్ జన్ని అన్వేష్ అల్లి పాషా చిలుకల కుమార్ ఇజ్జిగిరి ఆనందం తదితరులు పాల్గొన్నారు.

# అకాల మరణంతో ఇంట్లో పెద్ద దిక్కున కోల్పోయిన కుటుంబం

**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:**



తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో ఆకస్మికంగా అకాల మరణంతో జిల్లెల్ల గ్రామంలో వ్యవసాయ కూలీ మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయిఈ సందర్భంగా తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో వ్యవసాయ కూలీగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూజీవనం సాగిస్తున్నబచ్చపల్లి నాగవ్వ గత కొన్ని రోజులుగా. షుగర్ వ్యాధితోబాధపడుతుండగా. ఆయన భర్త కూడా పనిచేయలేనిపరిస్థితిలో ఉండగా కుటుంబ భారం అంతా అమ్మపై పడడంతో దొరికిన కాడల కూలిపని చేస్తూ వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటుందిఆమెకు ఇద్దరు కొడుకులు ఒక కూతురు ఉన్నారు. ఈరోజు ఉదయం తెల్లవారుజామున గుండెపోటు రావడంతో. నాగవ్వకన్నుమూశారు. కుటుంబంలో పెద్దదిక్కు కోల్పోవడంతో పనిచేసే వారు ఎవరూ లేకపోవడంతో వారి కుటుంబంలో విషాదఛాయలు అమ్ముకున్నాయిఅలాగే ప్రభుత్వపరంగా.ఆమె. కుటుంబానికి సహాయం చేయవలసిందిగా గ్రామంలోని ప్రజలు కోరుకుంటున్నారు దయచేసి ఎవరైనా వాళ్ళ కుటుంబ దీన పరిస్థితి చూసి వాళ్లని ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు

# సంగారెడ్డి జిల్లాలో ఉష్ణోగ్రత వివరాలు



**జహీరాబాద్, నేటిధాత్రి:**

కోహీర్ మండలంలో రోజురోజుకు ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడుతున్నాయి. గత 15 రోజులుగా సింగిల్ డిజిట్ లో ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాజాగా 7.3 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైనట్లు అధికారులు ప్రకటించారు. మల్ చల్మలో 8.7, న్యాల్కల్ లో 8.9, ఝరా సంగం, అల్గోల్ లో 9.1, మొగుడంపల్లి, సత్వార్ లో 9.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# నూతన సర్పంచ్ కు సన్మానం



▶▶ మున్నూరు కాపు సంఘం

**గణపురం, నేటిధాత్రి:**

గణపురం మండలం బుద్ధారం గ్రామపంచాయతీలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా సర్పంచ్ గా గెలుపొందిన మన మున్నూరు కాపు బిడ్డ విడిదినేని శ్రీలత అశోక్ దంపతులను గణపురం మున్నూరు కాపు పరపతి సంఘం ఆధ్వర్యంలో బొట్ల శ్రీనివాస్ పటేల్ అధ్యక్షతన పూల మొక్కను అందించి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పుప్పాల దీపక్ పటేల్ సంఘం సభ్యులు ఆవుల రవి కిరణ్ పటేల్, డాక్టర్ చెల్లుమల్ల సంపత్ పటేల్, తోట రవి పటేల్, బొట్ల రాజు పటేల్, కొవ్వూరి మహేందర్ పటేల్, తోట నవీన్ కుమార్ పటేల్ , పత్తెం రాజు పటేల్, చింతనిప్పుల సంపత్ పటేల్, సుంకరి రమేష్ పటేల్, వెలిశాల శశిధర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్లో మాజీ సర్పంచ్ ఫిర్యాదు



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో పోటీచేసిన అంకారపురవి తనపై అకారణంగా లేనిపోని అబండాలు వేసి ప్రజలకు అబద్ధాలు చెబుతూ నాపై ఆరోపణలు.చేసినారని. స్థానిక తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్లో అతనిపై బి ఆర్ ఎస్.పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమీరు చేసిన నిజమైన ఆరోపణలు అయితే నిరూపించాలని బహిరంగ చర్చకు రావాలని మేము సిద్ధంగా ఉన్నామని రావాలనిపిలుపునివ్వగా ముఖం చాటేయడంతో ఆ వ్యక్తిపై ఈరోజు స్థానిక తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్లో పరువు నష్టందావతో పాటు ఆయనపై కేసు పెట్టడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తూ. నాపై వ్యక్తిగతంగా ఆరోపణలు ఉంటే నిరూపించాలని నేను గత 20 సంవత్సరాలుగా తంగళ్ళపల్లి గ్రామ సర్పంచిగా పలు అభివృద్ధి పనుల్లో పాలుపంచుకొనిఅభివృద్ధి చేశానని నాపై లేనిపోని ఆరోపణలు చేసి నాపై అబద్దాలతో ప్రచారం చేస్తున్నామని. గ్రామంలో నేను వైకుంఠధామంలో. మొరంలో డబ్బులు లక్షల రూపాయలు సంపాదించాలని. అలాగే తంగళ్ళపల్లి గ్రామంలో ప్రజల అవసరాల ప్రతి ఇంటికి త్రాగునీరు అందించాలని గ్రామంలో మూడు వాటర్ ట్యాంకులు ఉండగా రెండింటిని నేను సర్పంచిగా ఉన్నప్పుడే నిర్మించాలని గ్రామ అభివృద్ధి కోసం నాకు సంబంధించిన కొన్ని భూములు అమ్మి తంగళ్ళపల్లి గ్రామ అభివృద్ధికి నా వంతు సహాయం చేశానని. నాకు డబ్బుపై వ్యామోహం లేదని నా పిల్లలు అందరూ సెటిల్ అయ్యారని నా కొడుకు అమెరికాలో ఉన్నారని నా కూతురు పెళ్లి అయిందని నాకు తంగళ్ళపల్లి గ్రామంలో ప్రజలు అండదండలు ఉన్నాయని. మొన్న జరిగిన ఎన్నికలలో ఓడిపోవడం బాధాకరమైన విషయమైనా నైతికంగా గెలిచింది నేనేనని ఎన్నికలలో గెలుపు ఓటములు సహజమని ఇకముందు కూడా గ్రామంలో గ్రామ పంచాయతీ అభివృద్ధిలో పాలు పంచుకుంటాననిఎటువంటి విషయాలనైనాఎదిరించి అడిగే బాధ్యత నాది అని అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్లేవిధంగా తంగళ్ళపల్లి.గ్రామ ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని ఏ అవసరం వచ్చిన ముందుండి ఆదుకుంటానని తెలియజేస్తూ నాపై చేసిన ఆరోపణలు నీవు నిరూపించాలని నీవెంత నీ వయసెంత నేను రాజకీయం చేసినప్పుడు నువ్వు ఎక్కడున్నావు ఇక ముందైనా నువ్వు చేసిన ఆరోపణలు రుజువుచేసేదమ్ము నీకుందా వెంటనే బహిరంగ చర్చకు రావాలని ఎన్నిసార్లు పిలిచిన రాలేదు ఇకముందు నీపై పరువు నష్టం దావతోపాటు కేసు పెడతానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి ఫిర్యాదు చేసిన వారిలో బిఆర్ఎస్.నాయకులు మాజీ ఎంపీపీపడిగలరాజు మానస. పాక్స్. వైస్ చైర్మన్ ఎగుమామిడివెంకట రమణారెడ్డి. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు. బండి జగన్. జగత్. కందుకూరి రామ గౌడ్. వెంగళరమేష్.నవీన్ రెడ్డి.నద్ద మనోహర్.భావనమూర్తి. అనిల్ గౌడ్.జంగాపల్లి పరశురాం. తంగళ్ళపల్లి మండల బిజెపి నాయకులు గజ బీంకర్ సంతోష్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

# ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు ప్రభుత్వం కుట్ర



**జహీరాబాద్, నేటిధాత్రి:**

ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి శంకర్ ఆరోపించారు. సంగారెడ్డిలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఈ పథకం కోసం కార్మికులతో కలిసి ఉద్యమిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు లక్ష్మి, గీత, సావిత్రి పాల్గొన్నారు..

# జహీరాబాద్ నియోజకవర్గం జహీరాబాద్ మండల్ అల్గోల్ గ్రామంలో

▶▶ 15 సంవత్సరాల కల సర్పంచ్ పోటీ



**జహీరాబాద్, నేటిధాత్రి:**

స్థానిక ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసిన శ్రీనివాస్ రెడ్డి 15 సంవత్సరాల రాజకీయ అనుభవంతో ఘనవిజయం సాధించారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేసిన శ్రీనివాస్ రెడ్డికి గ్రామ ప్రజలు కులమతాలకు అతీతంగా పూర్తి మద్దతు ఇచ్చారు. గతంలో చేపట్టిన అభివృద్ధి పనులు, పారదర్శక పాలన, ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఈ విజయంలో కీలక పాత్ర పోషించాయి. ఈ ఘనవిజయంతో అల్గోల్ గ్రామంలో టిఆర్ఎస్ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వెల్లివిరించగా, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

# బిజెపి కార్యాలయం ముందు ధర్నాలో ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి శివసేన రెడ్డి ఎమ్మెల్యేమెగా రెడ్డి

**వనపర్తి, నేటిధాత్రి:**

వనపర్తి జిల్లా కేంద్రంలో ఏఐ సీసీ పిలుపుమేరకు వనపర్తి లో ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు అనంతరం బిజెపి కార్యాలయం ముందు కొద్దిసేపు ధర్నా చేశారు ఈ సందర్భంగా ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచులను అధిక శాతంలో ప్రజలు గెలిపించారని నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు గెలిచిన సర్పంచులు ఉప సర్పంచులు వార్డు మెంబర్లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నదని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు దేశంలో స్వాతంత్ర పోరాటంలో అప్పటి దినపత్రికలు బ్రిటిష్ వారికి అనుకూలంగా వార్తలు ప్రచురించే వారిని అన్నారు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నేషనల్ హెరాల్డ్ పత్రిక ప్రజలకు తెలిసే విధంగా విలేకరులు వార్తలు రాసేవారని అన్నారు శ్రీమతి సోనియా గాంధీ రాహుల్ గాంధీ అప్పట్లో కేసులు పెట్టారని చిన్నారెడ్డి మెల్లి మెగా రెడ్డి శివసేన రెడ్డి పేర్కొన్నారు ఢిల్లీ హైకోర్టులో వారిపై పెట్టిన కేసులు కొట్టివేశారని వారు పేర్కొన్నారు దేశంలో ప్రజలు బిజెపి ప్రభుత్వానికి మూడుసార్లు అధికారం ఇచ్చారని ఎమ్మెల్యే మెగారెడ్డి పేర్కొన్నారు గాంధీ కుటుంబాన్ని అదేవిధంగా మహాత్మా గాంధీ ఫోటోతో



ఉన్న నోట్లను రద్దు చేయడానికి బిజెపి ప్రభుత్వం చూస్తున్నారని ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు ఈ ధర్నాలో టిపిసిసి టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య న్యాయవాది డి కిరణ్ కుమార్ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ అక్తర్ కాంగ్రెస్ పార్టీ నేతలు శ్రీరంగాపురం రాజేంద్రప్రసాద్ యాదవ్ చీర్ల ఘన పురం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రమేష్ చీర్ల జనార్దన్ కాంగ్రెస్ పార్టీ మీడియా సెల్ ఇంచార్జ్ డి వెంకటేష్ మున్సిపల్ మాజీ కోఆప్షన్ జి జె శ్రీనివాసులు మాజీ కౌన్సిలర్లు బ్రహ్మం కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు

# పాలిస్టర్ నడిపించే కార్మికులకు వెంటనే కూలి పెంచాలి

▶▶ పాలిస్టర్ వస్త్ర వ్యాపారం సంఘం వద్ద పెద్ద ఎత్తున ధర్నా

▶▶ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ముశం రమేష్



**సిరిసిల్ల, నేటిధాత్రి:**

డిసెంబర్ 23 మంగళవారం రోజున సిరిసిల్ల పాలిస్టర్ వస్త్ర వ్యాపార సంఘం వద్ద పాలిస్టర్ కార్మికుల,ఆసాముల, వార్పిన్, వైపని కార్మికుల కూలి పెంచాలని ధర్నా సమయం ఉదయం 10 గంటలకు ఈరోజు సిఐటియు కార్యాలయంలో పవర్లూమ్ అనుబంధ సంఘాల సమావేశం దూస అశోక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ముశం రమేష్ మాట్లాడుతూ పాలిస్టర్ నడిపించే కార్మికులకు ఆసాములకు వార్పిన్ వైపని కార్మికులకు వెంటనే కూలి పెంచాలని కోరుతూ ఈనెల డిసెంబర్ 23 మంగళవారం రోజున ఉదయం 10 గంటలకు పాలిస్టర్ వస్త్ర వ్యాపారం సంఘం వద్ద పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి ధర్నాలో కార్మికులు ఆసాములు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. పాలిస్టర్ కూలి అగ్రిమెంట్ ముగిసి రెండు సంవత్సరాలు కావస్తుంది అయినా కూడా యజమానులు కూలి పెంచడానికి ముందుకు రావడం లేదు ఇప్పటికే కూలి పెంచాలని అనేక దఫాలుగా యజమానులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది కానీ వారి నుండి ఎలాంటి స్పందన లేదు మార్కెట్ సరిగా లేదని గత సంవత్సరం కూలి తగ్గించిన యజమానులు ప్రస్తుతం మార్కెట్ మంచిగా ఉండి లాభాలు వస్తున్న కూడా కార్మికులకు ఆసాములకు కూలి పెంచడానికి ముందుకు రాకపోవడం చాలా దారుణమైన విషయమని అన్నారు.ప్రస్తుత ఇస్తున్న కూలి వల్ల నెలకు 8000 రూపాయలు కూడా రావడం లేదనీ అన్నారు.ఇవి కార్మికుల కుటుంబ పోషణకు ఏమాత్రం సరిపోతలేదన్నారు.కూలి సరిపోక పవర్లూమ్ కార్మికులు ఇతర వృత్తిలోకి వెళ్లిపోవడం జరుగుతుందనీ అన్నారు. యజమానులు కూలీ పెంచకుండా ఇదే వైకిరి కొనసాగిస్తే భవిష్యత్తులో కార్మికులు ఈ వృత్తిలో కొనసాగడం కష్టంగా మారుతుందనీ అన్నారు. ఈ విషయాన్ని యజమానులు అర్థం చేసుకొని కార్మికులకు సరియైన వేతనం వచ్చే విధంగా కూలీ పెంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ, ఆసాముల సంఘం నాయకులు దూస అశోక్, కోడం రవీందర్, వార్పిన్ యూనియన్ గౌరవాధ్యక్షులు ఉడుత రవి,వైఫని వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎలిగేటి శ్రీనివాస్, పవర్లూమ్ జిల్లా ఉపాధ్యక్షులు బెజ్జగం సురేష్, గడ్డం రాజశేఖర్, నాయకులు నందు పట్ల పోచమల్లు పాల్గొన్నారు.

# ద్రోహులను శిక్షించడమే బిజెపి ప్రభుత్వ లక్ష్యం

▶▶ చందుపట్ల కీర్తి రెడ్డి

▶▶ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి



**భూపాలపల్లి, నేటిధాత్రి:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా కీర్తి రెడ్డి మాట్లాడుతూ, నేషనల్ హెరాల్డ్ కేసులో రాహుల్ గాంధీ, సోనియా గాంధీ బెయిల్‌పై బయట ఉండటమే కాంగ్రెస్ పార్టీ అవినీతికి స్పష్టమైన నిదర్శనమని అన్నారు.ఈ కేసు రాజకీయ కక్షతో పెట్టినది కాదని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు చట్టబద్ధంగా సాగుతున్న విచారణేనని స్పష్టం చేశారు.స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో స్థాపించబడిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏ జె ఎల్) సంస్థకు వేల కోట్ల రూపాయల విలువైన ఆస్తులు ఉండగా, కేవలం 90 కోట్ల అప్పులనే కారణంగా చూపించి యంగ్ ఇండియన్ సంస్థకు బదిలీ చేయడం దేశ చరిత్రలోనే అతిపెద్ద ఆర్థిక దోపిడీగా అభివర్ణించారు. కేవలం 50 లక్షల రూపాయలతో సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి మెజారిటీ వాటా ఉన్న సంస్థ వేల కోట్ల ఆస్తులను తమ ఆధీనంలోకి తీసుకోవడం ఘోరమైన అవినీతి చర్యగా విమర్శించారు.ఈ కుంభకోణంపై సమాధానం చెప్పలేని కాంగ్రెస్ పార్టీ, ప్రజల దృష్టి మళ్లించేందుకు దేశవ్యాప్తంగా బీజేపీ కార్యాలయాల ఎదుట ధర్నాలకు పిలుపునివ్వడం రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శనమని అన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసు సుబ్రహ్మణ్యస్వామి అనే ప్రైవేట్ వ్యక్తి వేసిన కేసు అని, దీనికి భారతీయ జనతా పార్టీకి ఎలాంటి సంబంధం లేదని కీర్తి రెడ్డి స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకే దర్యాప్తు జరుగుతుందని, ఈడీ నోటీసులు కూడా చట్ట ప్రకారమే జారీ అయ్యాయని తెలిపారు.నిజంగా ఈ కేసులో నిర్దోషులైతే ధర్నాలు చేయకుండా కోర్టులో కేసు గెలిచి సంబరాలు చేసుకోవాలని కాంగ్రెస్ నేతలకు సూచించారు. కానీ దానికి బదులు రోడ్లపైకి వచ్చి రాజకీయ నాటకాలు చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీ తమ భయాన్ని మాత్రమే బయటపెడుతోందని విమర్శించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడే బీజేపీపై తప్పుడు ఆరోపణలు చేయడం ప్రజలు ఎప్పటికీ నమ్మరని స్పష్టం చేశారు.అంతేకాక, కాంగ్రెస్ కార్యకర్తలు తమ ఎమ్మెల్యేతో కలిసి బీజేపీ కార్యాలయాల ఎదుట ధర్నాలు చేసి అవాంఛనీయంగా ప్రవర్తించారని, ధర్నా ముగిసిన అనంతరం ఆ ప్రాంగణాన్ని బీజేపీ నాయకులు పసుపు నీటితో శుద్ధి చేయడం జరిగింది అని కీర్తి రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నం యుగదీశ్వర్, పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు, మాజీ కార్యవర్గ సభ్యులు జన్నే మొగిలి,రాష్ట్ర నాయకులు బట్టు రవి జిల్లా ఉపాధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగల రాజేందర్,పెండ్యాల రాజు,రాష్ట్ర నాయకులు దుప్పటి భద్రయ్య, జిల్లా కార్యదర్శి శివరాత్రి వేణు, భూక్య భాగ్య, కార్యాలయం కార్యదర్శి తిరుపతి, మీడియా కన్వీనర్ మునెందర్, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్ వివిధ మండలాల అధ్యక్షులు గీస సంపత్, నవీన్ రావు,రామకృష్ణ,అర్బన్ ప్రధాన కార్యదర్శి మనోహర్ రెడ్డి, నాయకులు నాంపల్లి కుమార్, రాజు నాయక్, మార్పునవేని రవీందర్, సేనాపతి, చక్క శంకర్, కొమరన్న,వంశీ, పొన్నం చందర్, రవీందర్,ముత్యం తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డి 23న ప్రభుత్వ ఐటిఐ లో అప్రెంటిస్ మేళా



**జహీరాబాద్, నేటిధాత్రి:**

సంగారెడ్డి ప్రభుత్వ ఐటిఐలో 23వ తేదీన ఉదయం 10 గంటలకు అప్రెంటిస్ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ తిరుపతి రెడ్డి తెలిపారు. జహీరాబాద్లోని మహీంద్రా అండ్ మహీంద్రా ఆటోమేటివ్ డివిజన్ కంపెనీలో ఉద్యోగ అవకాశాల కోసం ఈ మేళా ఏర్పాటు చేశారు. 18 నుంచి 25 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. అభ్యర్థులు తమ విద్యార్హత సర్టిఫికెట్లతో హాజరుకావాలని సూచించారు.

# అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే జి ఎస్ ఆర్



**భూపాలపల్లి, నేటిధాత్రి:**

భూపాలపల్లి కారల్ మార్క్స్ కాలనీలోని శ్రీ హరిహర చతుర్భావ అయ్యప్పస్వామి దేవాలయంలో జరిగిన అయ్యప్ప పడిపూజ – మహా అన్న ప్రసాద కార్యక్రమం అత్యంత కనులపండువగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, సౌహార్దాన్ని పెంపొందిస్తాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# తెలంగాణ గౌడ సంఘం మండల అధ్యక్షునిగా బుర్ర లక్ష్మణ్ గౌడ్.



**చిట్యాల, నేటిధాత్రి:**

తెలంగాణ గౌడ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన బుర్ర లక్ష్మణ్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ గౌడ్ ఆదేశానుసారం తెలంగాణ శ్రీపతి ప్రభాకర్ గౌడ్ నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. అనంతరం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ లక్ష్మణ్ గౌడ్ గత కొన్ని సంవత్సరాలుగా గౌడ్ ల హక్కుల కోసం సమస్యల కోసం ఏనలేని పోరాటాలు చేస్తూ..గౌడ్ లను ఐకమత్యం చేస్తూ..గౌడజాతి కోసం కృషి చేస్తున్నందుకు ఆయనను మండలాధ్యక్షుడుగా ప్రకటించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన బుర్ర లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బృహత్తరమైన బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ గౌడ్, జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మరింత బాధ్యతతో గౌడుల ఐక్యత కోసం, గౌడ సంఘం సమస్యల కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశుభ్రత వైద్య సిబ్బంది బాధ్యత



▶▶ డిఎంహెచ్ఓ డాక్టర్ తుకారం రాథోడ్

**చర్ల , నేటిధాత్రి:**

భద్రాద్రి జిల్లా వైద్యాధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ ఆదేశానుసారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చర్ల మండలం లోని కొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు శ్రమదానం సమిష్టి భోజనం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టుపక్కల శ్రమదానం చేశారు మొక్కలకు నీటిని అందించడం జరిగినది అనంతరం అందరు కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో భోజనం చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా పాల్గొన్న డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ శ్రీధర్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించిజిల్లా వైద్యాధికారి ప్రవేశపెట్టినటువంటి ప్రతినెల మూడోవ గురువారం శ్రమదానం సమిష్టి భోజనం కార్యక్రమం చాలా మంచి కార్యక్రమం ఈ కార్యక్రమం ద్వారా అందరూ కలిసికట్టుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరి శుభ్రపరచి మొక్కలు నాటడం మొక్కలకు నీరు పెట్టడం సమయం ఉంటే ఉల్లాసంగా ఆటలు ఆడడం అందరూ కలిసి భోజనం చేయడం ద్వారా తిరిగి అవిశ్రాంతం గా పనిచేస్తున్న




సిబ్బంది తిరిగి తమ విధులను సమర్థవంతంగా చేసుకోవచ్చని ఉద్యోగుల మధ్య స్నేహభావం పెరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సంతోషం గా పాల్గొన్న వైద్యసిబ్బంది ఆశ కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కొయ్యూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్య అధికారి డాక్టర్ హారిక మాట్లాడుతూ ఈ కార్యక్రమం నాలో మరియు మా వైద్య సిబ్బందిలో ఎంతో సంతోషాన్ని నింపినది అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో హోమియోపతి డాక్టర్ పూజ మొబైల్ డాక్టర్ సచిన్ హెల్త్ సూపర్వైజర్ రాంప్రసాద్ కనకదుర్గ మరియు వైద్య సిబ్బంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యే గండ్రను కలిసిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్



**భూపాలపల్లి, నేటిధాత్రి:**

భూపాలపల్లి నియోజకవర్గం మొగుళ్ళపల్లి మండల మాజీ జడ్పీటీసీ,పర్లపల్లి గ్రామ సర్పంచ్ జోరుక సదయ్య,మొగుళ్ళపల్లి గ్రామ వార్డు సభ్యులు శాయంపేట మండలం గోవిందాపురం గ్రామ సర్పంచ్ దాసి స్వాతి శ్రావణ్ కుమార్, ఉప సర్పంచ్ కల్వల నరేందర్, మైలారం గ్రామ సర్పంచ్ నూనె దివ్య తిరుపతి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వారికి అభినందనలు తెలిపి, వారిని శాలువాతో సత్కరించారు.అనంతరం ప్రజలు మీపై నమ్మకంతో మిమ్మల్ని సర్పంచ్ వార్డు సభ్యులుగా ఎన్నుకున్నారు.వారి యొక్క నమ్మకాన్ని విస్మరించకూడదని, గ్రామ అభివృద్ధికోసం పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పుష్కర ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించాలి

▶▶ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, నేటిధాత్రి:**

2027లో గోదావరి,2028లో కృష్ణా పుష్కరాలను పురస్కరించుకొని నది తీర ప్రాంతాలలో భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమర్థవంతంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పుష్కరాల నిర్వహణపై రాష్ట్ర దేవాదాయ శాఖ,ఎర్నెస్ట్ & యంగ్ సంస్థ ప్రతినిధులతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో ఉమ్మడి జిల్లా దేవాదాయ శాఖ అధికారి నవీన్ కుమార్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పుష్కరాల నిర్వహణపై రాష్ట్ర అధికారులు పలు సూచనలు చేశారని,ఏర్పాట్లు,సమన్వయ చర్యలపై సమీక్షించారని తెలిపారు.గోదావరి పుష్కరాలు-2027,కృష్ణా పుష్కరాలు-2028 లను సురక్షితంగా,సవ్యంగా, భక్తులకు అనుకూలంగా నిర్వహించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ క్రమంలో పుష్కరాల ప్రణాళిక, సమన్వయం,అమలు బాధ్యతలను ఎర్నెస్ట్ & యంగ్ సంస్థకు అప్పగించినట్లు తెలిపారు.దేవాదాయ శాఖకు అవసరమైన సమగ్ర వివరాలను అందిస్తామని, పుష్కర ఘాట్లపై క్షేత్ర స్థాయి పరిశీలనలు ఇప్పటికే నిర్వహించామని తెలిపారు. పుష్కరాల ఏర్పాట్లను సమర్థవంతంగా అమలు చేసేందుకు జిల్లా స్థాయిలో చర్యలు చేపట్టడం జరిగిందని, పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ ను జిల్లా నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని తెలిపారు.జిల్లాలో మొత్తం 11 ప్రాంతాల్లో పుష్కర ఘాట్లు ఉన్నాయని,భక్తుల సందర్శన సంఖ్య ఆధారంగా ఈ ఘాట్లను 3 టియర్స్‌గా విభజించడం జరిగిందని తెలిపారు.ఆయా ఘాట్ల అభివృద్ధి పనులు,మౌలిక సదుపాయాల కల్పనను పుణ్యక్షేత్రాల అభివృద్ధి, ఆలయాల పునరుద్ధరణ, స్నానఘాట్ల అభివృద్ధి, రహదారులు,త్రాగునీరు, పారిశుధ్యం,విద్యుత్, ఆరోగ్యం,భద్రత వంటి అంశాలపై సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అగ్రనేతలకు వేధింపులు

▶▶ నిరసనలకు కాంగ్రెస్ దిగడంతో ఉద్రిక్తత

**హైదరాబాద్, నేటిధాత్రి:**

నగరంలోని గాంధీభవన్ వద్ద భారీగా పోలీసులను మోహరించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌ను ఈడీ కేసులతో వేధిస్తున్నారని పార్టీ శ్రేణులు ఆరోపించాయి. ఈ నేపథ్యంలో ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన ర్యాలీకి సిద్ధమయ్యారు. భాజపా కార్యాలయం వరకు వెళ్లేందుకు పెద్దఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు తరలిరావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ నిరసనకు అనుమతి లేదని చెప్పారు. దీంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో పాటు ముఖ్యనేతలు గాంధీభవన్‌కు చేరుకున్నారు. నిరసనకు పోలీసుల నిరాకరించడంతో నేతలు అక్కడే బైఠాయించారు. భాజపాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# ప్రపంచ మెడిటేషన్ డే వాల్ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

▶▶ అంతర్జాతీయ ధ్యాన మహోత్సవంలో అందరూ పాల్గొనాలి.



**భూపాలపల్లి, నేటిధాత్రి:**

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రపంచానికి మార్గదర్శకత్వం వహిస్తున్న యోగ, మెడిటేషన్ లాంటి సనాతన ధర్మాలను ముందు తరాలకు అందించేందుకు నిర్వహిస్తున్న ప్రపంచ ధ్యాన మహోత్సవంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం హార్ట్ ఫుల్ నెస్ యోగ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ మెడిటేషన్ డే వాల్ పోస్టర్ ను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 21వ తేదీ సాయంత్రం 8 గంటలకు ప్రపంచ శాంతి కోరుతూ ధ్యానంలో కూర్చోవడం శుభ పరిణామం అన్నారు. ఒకే రోజు ఒకే సమయంలో లక్షలాదిమంది ఒకే ఆలోచనతో ధ్యానించడం మూలంగా ప్రపంచశాంతి నెలకొంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హార్ట్ ఫుల్ నెస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా నోడల్ కోఆర్డినేటర్ బొంగాని లక్ష్మణ్,, ఎస్ ఎన్ పీ. మంతెన సమ్మయ్య, యోగా ట్రైనర్ విష్ణు, అభ్యాసులు మాధవరెడ్డి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టాంజానియాలో నల్లగొండ వాసి మృతి

**నల్గొండ, నేటిధాత్రి:**

నల్గొండ జిల్లా మునుగోడు మండలం పలివెల గ్రామానికి చెందిన బడుగు రాజు (38) టాంజానియా దేశంలో గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయాన్ని అతడి సహచరులు రాజు కుటుంబ సభ్యులకు తెలియజేశారు. మృతదేహాన్ని స్వస్థలానికి తీసుకొచ్చేందుకు స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి.. మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి ఆ దేశ రాయబారులతో మాట్లాడుతున్నారు. బడుగు రాజు టాంజానియా రాజధాని దారుస్సలాంలో జియాలజిస్ట్‌గా పనిచేస్తున్నట్టు సమాచారం. ఆయన మరణవార్తతో గ్రామంలో విషాదం అలముకుంది. కటుఉంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు.

# ఆ పదిమందిని బీఆర్ఎస్ ఆహ్వానించాలి !



డెస్క్, నేటిధాత్రి:
ప్రజాప్రతినిధులు పార్టీలు మారడం అన్నది అనైతికమని అందరూ అనుకుంటున్నా..కాదని తేలిపోయింది. ఎవరు ఎటుపోయినా కిమ్మనకుండా ఉంటే మంచిది. దీనికోసం కోర్టులు, విచారణలు అవసరం లేదని తెలంగాణ ఎమ్మెల్యేల ఫిరాయింపులు స్పష్టం చేశాయి. నిజానికి ఫిరాయింపులకు ఏ పార్టీ కూడా మినహాయింపు కాదు. కాకపోతే దానికి రకరకాల పేర్లు పెట్టి పిలిచారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత టిఆర్ఎస్ అధినేతగా ఉన్న కెసిఆర్ ఆనాడు నిర్లజ్జగా ఇతర పార్టీల ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకున్నారు. అలాగే ఇద్దరు ఎమ్మెల్యేలను అకారణంగా అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయించారు. జర్మనీ పౌరసత్వం ఉన్న చెన్నమనేని రమేశ్‌ను రెండు పర్యాయాలు ఎమ్మెల్యేను చేసి కథ నడిపించారు. ఇవన్నీ అనైతికమైతే... పదిమంది పార్టీ మారడం కూడా అనైతికం అవుతుంది. లేదంటే చెల్లుకు చెల్లు అని సరిపెట్టుకోవాల్సిందే. ఇక ఎలాటూ ఆ పదిమంది తాము బిఆర్ఎస్‌లోనే ఉంటున్నామని చెప్పడం ద్వారా వారికి తిరిగి గులాబీ కండువా కప్పి తెలంగాణ భవన్‌లో సన్మానించాలి. ఇవన్నీ మరచి ఇప్పుడు తమ పార్టీకి చెందిన వారు కాంగ్రెస్‌లో చేరితే గగ్గోలు పెట్టారు. సుప్రీం తీర్పు, తరవాత స్పీకర్ తీర్పు దరిమిలా సమాజంలో పెద్దగా మార్పు కనిపించదు. ఎందుకంటే నైతికతకు తావులేని చోట తీర్పులు ఇలాగే ఉంటాయి. కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఇప్పుడు ఫిరాయింపులపై తేలిందంతే. ఎమ్మెల్యేలంతా తాము బిఆర్ఎస్‌లోనే ఉన్నామంటున్నారు. స్పీకర్ కూడా అదే చెప్పారు. కనుక ఈ పదిమంది ఎమ్మెల్యేలను స్వాగతించి, ప్రచారం చేసుకోవడం ద్వారా బిఆర్ఎస్ చతురత ప్రదర్శించాలి. ఆ పదిమందిని పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానించాలి. అప్పుడు వారి రంగు తెలుస్తుంది. ఇకపోతే రాజ్యాంగానికి అన్యాయం జరిగిందంటూ. ఓట్ చోరీ అంటూ గగ్గోలు పెడుతున్న కాంగ్రెస్ నేతలు ఇకనుంచి ఈ రకమైన అరుపులు మానేయాలి. రాజ్యాంగం ప్రకారం ముందు వారు నడవడం నేర్చుకోవాలి. రాహుల్ పార్లమెంట్‌లో ఒకమాట బయట మరోమాట మాట్లాడడం మానాలి. నీతిమాలిన రాజకీయాలను పక్కన పెట్టాలి . హర్యానాలో కాంగ్రెస్ నుంచి గెలిచి బీజేపీలో చేరిన ఎమ్మెల్యేలపై ఫిరాయింపు నిరోధక చట్టాన్ని ప్రయోగించి వెంటనే వారిపై అనర్హత వేటు వేయాలని ఆనాడు కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఫిరాయింపు చట్ట ప్రయోగానికి సాంకేతికత కంటే నైతికతే ప్రామాణికమని ఆ రాష్ట్ర శాసనసభ స్పీకర్‌కు సూచించింది. మరోవైపు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ భారత రాజ్యాంగ రక్షకుడిని తానే అన్నంతగా రాజ్యాంగ ప్రతిని చేతిలో పట్టుకొని రాష్ట్రాలు తిరుగుతూ ఫొటోలకు పోజులిస్తుంటారు. మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని కాలరాస్తోందని అంటున్నారు. ఒక్క మోడీయే కాదు..దేశమంతా ఇలాగే తగులబడింది. అధికారానికి అలవాటు పడ్డ పార్టీలు ఇంతకన్నా భిన్నంగా చేయలేవు. రాజ్యాంగ రక్షణ విషయంలో దేశమంతా ఒకే విధానం ఉండాలి. రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ సాంకేతిక కారణాలను చూపుతూ ఫిరాయింపు ఎమ్మెల్యేలు బిఆర్ఎస్‌లోనే ఉన్నారని తేల్చారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ దాఖలు చేసిన అనర్హత పిటిషన్లను కొట్టివేశారు. కారు గుర్తు మీద గెలిచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేల్లో ఐదుగురు గోడ దూకినట్లు నిర్ధారించేందుకు తగినన్ని భౌతిక ఆధారాలు లేవని, సాంకేతికంగా వారు బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నారని స్పీకర్ పేర్కొన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు (భద్రాచలం), బండ్ల కృష్ణమోహన్ రెడ్డి (గద్వాల), గూడెం మహిపాల్ రెడ్డి (పటాన్ చెరు), ప్రకాశ్ గౌడ్ (రాజేంద్రనగర్), అరికెపూడి గాంధీ (శేరిలింగంపల్లి)పై దాఖలైన పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. ఎమ్మెల్యేలు పార్టీ మారారని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేసిన ఆరోపణలను నిరూపించడానికి అవసరమైన ఆధారాలను సమర్పించలేదని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఇప్పుడు బిఆర్ఎస్ కూడా నైతికత ప్రదర్శించాలి. ఈ ఎమ్మెల్యేలను తిరిగి పార్టీలోకి ఆహ్వానించి గులాబీ కండువా కప్పాలి. అప్పుడు వారు వస్తారా లేదా అన్నది వారి ఇష్టం లేదంటే బిఆర్ఎస్‌లోనే మరో గ్రూపుగా అయినా ఉండిపోతారు. నిజానికి గతంలో వేములవాడ ఎమ్మెల్యే విషయంలో బిఆర్ఎస్ కూడా అనైతికతకు పాల్పడింది. ఆయనకు జర్మనీ పౌరసత్వం ఉందని తెలిసినా కులగజ్జితో ఎమ్మెల్యేను చేశారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా సకల సౌఖ్యాలు అనుభవించారు. దీనిపై ఆనాడు ఫిర్యాదు వచ్చిన వెంటనే కెసిఆర్ స్పందించలేదు. ఈ వ్యవహారం కోర్టుల్లో తేలడానికి పదేళ్లు పట్టింది. అందుకే పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారంటూ బీఆర్ఎస్ ఇచ్చిన ఫిర్యాదులపై వాదించే అధికారం బిఆర్ఎస్ నైతికంగా కోల్పోయింది. రాజకీయాల్లో కఠిన చట్టాలను తుంగలో తొక్కుతున్నదే ప్రజాప్రతినిధులు అన్నది మరచిపోరాదు. ఫిరాయింపులపై బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు మరి కొందరు ఎమ్మెల్యేలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఫిరాయింపుదారులను విచారించి వారిపై చర్యలు తీసుకోవడంలో జాప్యాన్ని ఆక్షేపించారు. స్పీకర్ సాగదీత ధోరణిపై సుప్రీంకోర్టు ధర్మాసనం పలుమార్లు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఫిరాయింపుపై మూడు నెలల్లో తేల్చాలని తొలుత జూలై 31న ఆదేశించింది. అక్టోబర్ 21తో గడువు ముగిసినా తేల్చక పోవడంపై కోర్టు సీరియస్ అయ్యింది. నవంబర్ 17న మరోసారి సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తెలంగాణ శాసనసభ స్పీకర్ కోర్టు ధికరణకు పాల్పడ్డారని సీరియస్ అయ్యింది. నాలుగు వారాల్లోగా విచారణ పూర్తిచేయాలని, లేదా నూతన సంవత్సర వేడుకలు ఎక్కడ జరుపుకోవాలను కుంటున్నారో నిర్ణయించుకోండి' అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేసింది. నిజానికి సుప్రీం కనుక తన తీర్పును స్పీకర్ కోర్టులోకి నెట్టకుండా నేరుగా నిర్ణయం తీసుకుని తీర్పు ఇచ్చివుంటే పరిస్థితి మరోలా ఉండేది. పక్కా అఫిడవిట్లు, ఫొటోలు, బహిరంగ ప్రకటనలు, సోషల్ మీడియా పోస్టులు, అనేక నెలలుగా కాంగ్రెస్ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేల భాగస్వామ్యాన్ని స్పష్టంగా నివేదించినా అవేవీ పరిగణనలోకి తీసుకోకుండా స్పీకర్ సాంకేతికంగా ఇప్పటికీ బీఆర్ఎస్‌తోనే ఉన్నారని పేర్కొనడంపై పెద్దగా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. పార్టీ ఫిరాయింపుల విషయంలో వెలువడిన నిర్ణయం రాజకీయ పార్టీలకు కనువిప్పు కావాలి. తమకు మాత్రం వ్యతిరేకమైన సందర్భాల్లో మాత్రమే స్పందించడం కాదు...ఎప్పుడూ ఒకేలా ఉండాలి. దీనికి భిన్నంగా ఏదో జరుగుతుందని కూడా ఎవరూ అనుకోవద్దు. ప్రజాజీవితంలో నైతిక విలువలు పూర్తిగా లుప్తమైన స్థితిలో ఇలాంటి అనైతికత ఓడుతుందని నైతికత గెలుస్తుందనీ ఎదురుచూడటం అత్యాశే అవుతుంది.

# నేరేడుపల్లి సర్పంచిగా మడికొండ ఇందిరా రాజు విజయం






నేటిధాత్రి, శాయంపేట.
హనుమకొండ జిల్లా శాయంపేట మండలం నేరేడుపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడవ విడతలో భాగంగా డిసెంబర్ 17న నిర్వహించగా, గ్రామ సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మడికొండ ఇందిరా రాజు 200 ఓట్లకు పైగా మెజారిటీతో గెలుపొందారు.నినిగ్రామ సర్పంచి పదవి ఎస్సీ మహిళకు రిజర్వు కావడంతో మొత్తం ఏడుగురు మహిళా అభ్యర్థులు బరిలోకి దిగగా, హోరాహోరీగా జరిగిన పోటీలో చివరకు మడికొండ ఇందిరా రాజు విజయాన్ని సాధించారు.నినివిజయం అనంతరం ఆమె మాట్లాడుతూ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణకు, అలాగే తనపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన నేరేడుపల్లి గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలందరినీ కలుపుకొని పనిచేస్తానని ఆమె హామీ ఇచ్చారు.నినిఇదిలా ఉండగా, నేరేడుపల్లి గ్రామ పంచాయతీలోని మొత్తం ఎనిమిది వార్డులకు జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన వార్డు సభ్యుల వివరాలు ఇలా ఉన్నాయి. మొదటి వార్డు నుంచి ఆకుతోట కవిత సతీష్, రెండవ వార్డు నుంచి కటకం రాజకుమార్, మూడవ వార్డు నుంచి కల్లెపు రాధ, నాలుగవ వార్డు నుంచి నాయకపు మానస రాజు, ఐదవ వార్డు నుంచి పోరండ్ల చరణ్, ఆరవ వార్డు నుంచి గైని ప్రవీణ్, ఏడవ వార్డు నుంచి ఏకెళ్ళి సందీప్, ఎనిమిదో వార్డు నుంచి సూర లక్ష్మి భాస్కర్ వార్డు మెంబర్లుగా గెలుపొందారు.నేరేడుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుతో కార్యకర్తల్లో ఉత్సాహం వెల్లివిరిసింది.


# పంచాయితీ ఎన్నికల్లో చిత్రవిచిత్రాలు

- పసుపు బియ్యంపై ప్రమాణాలు
- ఒకటి రెండు ఓట్లతో ఓటమి..గెలుపు
- టాస్ విజేతల్లో ఆనందోత్సాహాలు



హైదరాబాద్, నేటిధాత్రి
గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అనేక చిత్ర విచిత్రాలు జరిగాయి. ఒకే కుటుంబంలో కొందరు పరస్పరం పోటీ పడ్డారు. డబ్బులు ఇచ్చిన ఓటేయలేదని కొందరు ఆక్రోశించారు. పసుపు బియ్యం పట్టుకుని ప్రమాణం చేయించారు. దేవుడి ఫోటోమీద ప్రమాణాలు జరిగాయి. ఏతావాత ఓటింగ్ మాత్రం అద్భుతంగా సాగింది. ఒకటి, రెండు, మూడు ఇలా స్వల్ప ఓట్ల తేడాతో పలువురు అభ్యర్థులు గెలుపొందగా, మరికొందరు ఓటమి పాలయ్యారు. కొందరికి సమాన ఓట్లు రాగా టాస్ వేసి విజేతలను ప్రకటించారు. నిర్మల్ జిల్లా ముథోల్ మండలం రువ్వి గ్రామంలో ఒక్క ఓటుతో నక్క మల్లేశ్‌ను సర్పంచ్ పదవి వరించింది. మొదట ఒక్క ఓటు అధిక్యం రాగా, రీ కౌం టింగ్‌లోనూ మల్లేశ్‌ను గెలుపు వరించింది. బైంసా మండలం లింగా గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా సుష్మారాణి ఒక్క ఓటుతో గెలుపొందారు. వరంగల్ జిల్లా నర్సంపేట మండలం గుర్రాలగండిరాజపల్లి లో కాంగ్రెస్ అభ్యర్థి బూస నర్సయ్య ఒక్క ఓటుతో గెలిచారు. నెక్కొండ మండలం అమీన్‌పేటలో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి డెక్క చంద్రయ్య తొలుత ఒక్క ఓటుతో గెలువగా, ప్రత్యర్థులు రీ కౌంటింగ్‌కు డిమాండ్ చేశారు. చివరకు కలెక్టర్ జోక్యంతో ఇక్కడ ఫలితాన్ని ప్రకటించినట్టు సమాచారం. కాంగ్రెస్ బలపరిచిన డెక్క ఎల్లయ్యకు 256 ఓట్లు రాగా, బీఆర్ఎస్ బలపరిచిన డెక్క చంద్రయ్యకు 255 ఓట్లు వచ్చాయి. ఒక్క ఓటు తేడాతో ఎల్లయ్య గెలిచినట్టు అధికారులు ప్రకటించారు. నెక్కొండ మండలం సీతారాంపురంలో బీఆర్ఎస్ మద్దతునిచ్చిన అభ్యర్థి కట్కూరి విజయలక్ష్మి ఒక్క ఓటు తేడాతో విజయం సాధించారు. నెక్కొండ మండలం రెడ్యానాయక్‌తండాలో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి అంగోత్ ఉమ రెండు ఓట్ల తేడాతో గెలిచింది. నెక్కొండ మండలం మడిపెల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి అంగోత్ అనూష మూడు ఓట్ల తేడాతో గెలిచింది. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండ లం భూక్యాతండా సర్పంచ్ స్థానానికి తొలు త ఎనిమిది మంది నామినేషన్ వేశారు. కాంగ్రెస్ బలపరిచిన మదన్‌కు మద్దతు ఇవ్వాలని తండావాసుల నిర్ణయంతో ఆరుగురు విత్ డ్రా చేసుకున్నారు. చివరి రోజు బీఆర్ఎస్ బలపరిచిన రమావత్ శ్రీకాంత్ సైతం విత్ డ్రా చేసుకోవడానికి వెళ్లగా, మూడు నిమిషాలు ఆలస్యం కావడంతో అధికారులు లోపలికి అనుమతించలేదు. మూడో విడతతో మూడు ఓట్ల అధిక్యంతో శ్రీకాంత్ గెలిచాడు. అదృష్టం వరించిన అభ్యర్థులు నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని బెల్గాం తండా సర్పంచ్‌గా జాదవ్ గోకుల్‌దాస్ టాస్ ద్వారా ఎన్నికయ్యాడు. బెల్గాం తండా జీపీలో అనిల్, జాదవ్ గోకుల్‌కు 192 చొప్పున సమాన ఓట్లు వచ్చాయి. దీంతో టాస్ వేయగా అదృష్టం గోకుల్‌ను వరించింది. నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలంలోని కంఠం గ్రామంలో టాస్ ద్వారా సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అజ్గిరి సాయినాథ్ గెలుపొందారు. ఇబ్రహీంపేట్ జీపీ, బోర్లం క్యాంపు తండాలో ఇద్దరు వార్డు సభ్యులను టాస్ ద్వారా నిర్ణయించారు.

# తిరుపతి -మచిలీపట్నం కు రెండు ప్రత్యేక రైలు!



అమరావతి, నేటిధాత్రి:
క్రిస్మస్ పండగ సందర్భంగా ప్రయాణికుల రద్దీ, నేపథ్యంలో నేడు రేపు నగరానికి రెండు ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది, ఈ రైళ్లు తిరుపతి నుంచి కాచిగూడకు, మచిలీపట్నం నుంచి ఉమ్దానగర్‌కు మధ్య నడుస్తాయని తెలిపారు.
ప్రత్యేక రైలు (07296 నెంబర్) శుక్రవారం రాత్రి 7.40గంటలకు తిరుపతిలో బయల్దేరి రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, బాపట్ల, తెనాలి, గుంటూరు, మిర్యాలగూడ, నల్గొండ, చర్లపల్లి, మల్కాజిగిరి మీదుగా శనివారం ఉదయం 9.30 గంటలకు కాచిగూడ స్టేషన్‌కు చేరుకుంటుంది.
మరో ప్రత్యేక రైలు (07297 నెంబర్) గురువారం రాత్రి 9.15 గంటలకు మచిలీ పట్నం నుంచి బయలుదేరి గుడివాడ, విజయవాడ, గుంటూరు, మిర్యాలగూడ, నల్గొండ, చర్లపల్లి, మల్కాజిగిరి, కాచిగూడ స్టేషన్ల మీదుగా శుక్రవారం ఉదయం 9.45 గంటలకు ఉమ్దానగర్ స్టేషన్‌కు చేరుకుంటుందని సీపీఆర్వో శ్రీధర్ తెలిపారు.



# ఢిల్లీలో కాలుష్యానికి చెక్!

## నేటి నుండి కొత్త నిబంధనలు!

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం అత్యంత తీవ్రస్థాయికి చేరి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుంది ఈ క్రమంలోనే ఢిల్లీ ప్రభుత్వం కఠిన నియ మాలు తీసుకుంటుంది, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే లక్ష్యంతో గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ స్టేజ్ 4 ఆం క్షలు అమలు చేయనుంది, ఈ ఆంక్షలు లో భాగంగా బీఎస్-6 ప్రమాణాలు లేని ఇంజన్ వాహనాల ప్రవేశం పై నేటి నుంచి ఢిల్లీలో సం పూర్ణ నిషేధం విధించింది.. అంతేకాకుండా, పొల్యూష న్ అండర్ కంట్రోల్ పీయూసీ,సర్టిఫికెట్ లేని వాహనాలకు పెట్రోల్ బంకు ల్లో ఇంధనం నింపవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.ఈ నిర్ణయంతో ఢిల్లీ సరిహద్దు నగరాలైన గురుగ్రామ్, ఘజియాబాద్, ఫరీదాబాద్, నోయిడా నుంచి రోజూ రాకపోకలు సాగించే సుమారు 12 లక్షల వాహనాలపై ప్రత్యక్ష ప్రభావం పడనుంది.
ఇందులో ఘజియాబాద్ నుంచి 5.5 లక్షలు, నోయిడా నుంచి 4 లక్షలు, గురుగావ్ నుంచి 2 లక్షల వాహనాలు ఉన్నట్లు అంచనా. ఈ నిబంధనలను పక్కాగా అమలు చేసేందుకు ప్రభుత్వం 126 చెక్‌పోస్టుల వద్ద 580 మంది పోలీసు సిబ్బందిని, 37 ఎన్‌ఫోర్స్‌మెంట్ బృం దాలను మోహరించింది. పెట్రోల్ బంకుల వద్ద పీయూసీ నిబంధనను పర్యవేక్షించేందుకు రవాణా, మున్సిపల్, ఆహార శాఖల అధికారులను నియమించా రు. ఇప్పటికే ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ కెమెరాల ద్వారా పీయూసీ లేని వాహనాలను సులభంగా గుర్తించనున్నారు. శీతాకాలంలో ఢిల్లీ కాలుష్యంలో వాహనాల వాటా 25 శాతం వరకు ఉంటోందని అధ్యయనాలు తేల్చడంతో ప్రభుత్వం ఈ కఠిన నిర్ణయం తీసుకుంది.ఇప్పటికే ఢిల్లీలో ప్రాథమిక పాఠశాలలకు ప్రత్యక్ష తరగ తులను నిలిపివేయగా, కార్యాలయాలు 50 శాతం సిబ్బందితో పనిచేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. కాగా, బుధవారం సాయంత్రం ఢిల్లీ గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) 334గా 'చాలా పేలవం' కేటగిరీలో నమోదైంది. ఇదే అంశంపై ఇవాళ లోక్‌సభలో చర్చ జరగనుండగా, కేంద్ర పర్యావరణ మంత్రి భూపేం దర్ యాదవ్ సమాధానం ఇవ్వనున్నారు.

# బీజేపీ పార్టీ కార్యాలయాల ముట్టడికి ఏఐసీసీ పిలుపు!

## గాంధీభవన్ ను మోహరించిన పోలీసులు!



హైదరాబాద్, నేటిధాత్రి:
జాతీయ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరును మోడీ ప్రభుత్వం మారుస్తూ... ఇటీవల నిర్ణయం తీసుకుంది, ఈ నిర్ణయాన్ని కాంగ్రెస్ నేతలు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలోనే దేశవ్యాప్తంగా బిజెపి ఆఫీసుల ఎదుట భారీ ధర్నా చేపట్టాలని ఏఐసీసీ పిలుపునిచ్చింది, అలాగే నేషనల్ హెరాల్డ్ కేసు నేపథ్యంలో బిజెపి ఆఫీసుల ఎదుట ఈరోజు తెలంగాణ వ్యాప్తంగా ధర్నా నిర్వహించాలని నిర్వహించాలని టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, నిర్ణయించారు.
ఈ నేపథ్యంలో హైదరాబా ద్‌లోని గాంధీభవన్ వద్ద గురువారం ఉదయం నుండి భారీగా పోలీసులు మోహరించారు. అదేవిధంగా మరోవైపు నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద పోలీసులు బ్యారికేడ్లను ఏర్పాటు చేసి భద్రతను సమీక్షిస్తున్నారు. కాగా, నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ,రాహుల్ గాంధీ,కి కాస్త ఊరట లభించిన విషయం తెలిసిందే.
ఈ కేసులో ఆ ఇద్దరితో పాటు మరో ఐదుగురిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకు నేందుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. దీంతో చివరికి సత్యమే గెలిచిందని కాంగ్రెస్ నాయకులు కామెంట్ చేశారు.అయితే, బీజేపీ నేతృత్వం లోని కేంద్ర ప్రభుత్వం రాజకీయ ప్రతీకారంతో ఈడీ ని దుర్వినియోగం చేసి తమ నాయకులపై తప్పుడు కేసులు పెట్టిందని కాంగ్రెస్ ఆరోపిస్తుంది.
ఈ మేరకు దేశంలో అన్ని బీజేపీ కార్యాలయాలను ముట్టడించాలని ఏఐసీసీ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చింది. దీంతో రాష్ట్రంలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో గాంధీభవన్ నుంచి నాం పల్లి బిజెపి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించబో తున్నారు. ముందస్తు జాగ్రత్తగా కాంగ్రెస్, బీజేపీ కార్యాలయాల ఎదట భారీగా పోలీసులు బలగాలు, బ్యారికేడ్లను ఏర్పాటు చేయడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# సూక్మా జిల్లాలో ఎదురు కాల్పులు?

ములుగు జిల్లా, నేటిధాత్రి:
ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లా గొల్లపల్లి అటవీ ప్రాంతంలో గురువారం ఉదయం నుండి ఎదురు కాల్పులు జరుగుతున్నా యి,భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోలు మృతి చెందినట్లు తెలిసింది, మృతులు మహిళ ఉన్నట్టు సమాచారం. ఘటనా స్థలం నుంచి భారీగా మందు గుండు సామాగ్రి, ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. ఇరుపక్షాల మధ్య ఇంకా ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి, ఈ సంఘటన సంబంధించిన మరింత సమాచారం తెలియవలసి ఉంది

# రీకౌంటింగ్‌లోనూ ఒక్క ఓటుతో విజయం


## రంగాపూర్‌లో విజయం సాధించిన గంట రమేశ్



పెద్దపల్లి, నేటిధాత్రి:
ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనది. ఒక్క ఓటు ఎందరినో గెలిపిస్తుంది అంటుంటారు. సామాన్యుడికి ఓటు వజ్రాయుదం అన్నట్లు.. ఓటుతోనే ఏదైనా సాధించవచ్చని అన్నట్లు.. తలరాతలనే తారుమారు చేసేలా మారింది ఓటు. పెద్దపల్లి మండలం రంగాపూర్ సర్పంచ్ ఎన్నికల సందర్భంగా అదే ఆవిష్కృతమైంది.మూడో విడుత ఎన్నికల సందర్భంగా రంగాపూర్ గ్రామానికి సర్పంచ్ అభ్యర్థులుగా గంట రమేష్, కలబోయిన నరేందర్, ఈర్ల భువన్ తేజ్ పోటీ చేశారు. అయితే ఈ నెల 5న నామినేషన్లతో ప్రారంభమైన ఎన్నికల తంతు బుధవారం జరిగిన ఎన్నికలతో ముగిసింది.
ఇక్కడ ఒకే పార్టీలో ఒకే నాయకునికింద ప్రధాన అనుచరులుగా చలామణి అయినవారు ఇప్పుడు ప్రత్యర్థులుగా మారి ఎన్నికల్లో తలపడ్డారు. అయితే హోరాహోరీగా జరిగిన ఎన్నికల ప్రచారంతో టగ్ ఆఫ్ వార్ లా కొనసాగింది. ఈ క్రమంలో ఎన్నికలు జరుగగా కాంగ్రెస్ పార్టీలోనే పెద్దపల్లి ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావుకు ప్రదాన అనుచరులుగా ఉన్న ఇద్దరు నాయకులు ఆ గ్రామానికి మాజీ ప్రజాప్రతినిధులే కావడం విశేషం. అందులో ఒకరు గంట రమేష్ కాగా మరొకరు కలబోయిన మహేందర్ తమ్ముడు
నరేందర్. వీరిద్దరు కూడా అదే గ్రామానికి ఒకే పార్టీ నుంచి ఇద్దరు సర్పంచ్ అభ్యర్థులుగా రంగంలో దిగారు, గత వారం రోజులుగా హోరాహోరీ జరిగిన ప్రచారంలో పోలింగ్ జరిగింది. గంట రమేష్ బ్యాట్ గుర్తుకు 886 ఓట్లు , ప్రత్యర్థి కలబోయిన నరేందర్‌కు 884ఓట్లు వచ్చాయి. అలాగే మరో అభ్యర్థి ఈర్ల భువనతేజకు 5 ఓట్లు పోలవగా, ఒక ఓటు నోటాకు పడింది. పోలైన ఓట్లలో 15ఓట్లు చెల్లకుండా పోయాయి. కెవలం రెండు ఓట్లతో గంట రమేష్ గెలువడం ఇరువర్గాలను ఆందోళనకు గురి చేసింది. పోలైన 15 ఓట్లు చెల్లనివిగాపోవడంతో అవి మాకు సంబంధించినవే అయి ఉండవచ్చని బావించిన ప్రత్యర్థి వర్గంతో పాటు అభ్యర్థి కూడా రీకౌంటింగ్ చేయాలనిపట్టు బట్టడడంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి పోలైన ఓట్లకు రీ కౌంటింగ్ జరిపారు. రీ కౌంటింగ్ అనంతరం గంట రమేష్‌కు ఒక ఓటు తగ్గి 885, కలబోయిన నరేందర్‌కు 884 ఓట్లు వచ్చాయి. రీకౌంటింగ్ తర్వాత ఒక ఓటు తగ్గిపోయి ఒకే ఒక్క ఓటుతో గంట రమేష్ తన సమీప ప్రత్యర్థి కలబోయిన నరేందర్‌పై విజయం సాధించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. ఒక్క ఓటు ఇద్దరు అభ్యర్థులకు, వారి అనుచరగణానికీ గంటపాటు చెమటలు కక్కించింది.

# నాంపల్లి కోర్టుకు బాంబు బెదిరింపు..

## అప్రమత్తమైన పోలీసులు!




హైదరాబాద్, నేటిధాత్రి:
మహానగరంలోని నాంపల్లి కోర్టుకు బాంబు బెదిరింపు వచ్చింది, కోర్టులో బాంబు పెట్టామంటూ.. గుర్తు తెలియని వ్యక్తులు బెదిరింపులకు పాల్పడ్డారు ఈరోజు ఉదయం 11:30 గంటల ప్రాంతంలో బెదిరింపు ఈమెయిల్ పంపారు ఈరోజు రెండు గంటల సమయంలో కోర్టును పేల్చేస్తాం అంటూ దుండగులు ఆ మెయిల్ లో పేర్కొన్నారు.
దీంతో అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు, భద్రతా సిబ్బంది అలర్ట్ అయ్యి కోర్టు ప్రాంగణానికి చేరుకున్నారు. పరిస్థితి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని బాంబ్ స్క్వాడ్‌ను హుటాహుటిన అక్కడికి పంపించారు.న్యాయస్థానం చుట్టుపక్కల ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు ప్రారంభించారు. భద్రతా చర్యల్లో భాగంగా కోర్టు పరిసరాల్లో ఉన్న న్యాయవాదులు, సిబ్బంది, ప్రజలను బయటకు తరలించారు. కోర్టు ప్రాంగణం మొత్తం ఖాళీ చేసి భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ ఘటనతో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తీవ్ర భయాం దోళనకు గురయ్యారు.

# బీజేపీ వైఖరిపై నిరసన

హన్మకొండ, నేటిధాత్రి:
నేషనల్ హెరాల్డ్ కేసుకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు హనుమకొండలోని అంబేద్కర్ సెంటర్ లో నిరసన చేపట్టారు.
సోనియా గాంధీ మరియు రాహుల్ గాంధీలను నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ ద్వారా విచారించడం కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్య అని కాంగ్రెస్ ఆరోపిస్తోంది.
ఢిల్లీ కోర్టు ఈ కేసు విషయంలో కొన్ని అంశాలను తప్పుపట్టిన నేపథ్యంలో, ఆ విషయాలను ప్రజలకు వివరించడానికి కాంగ్రెస్ నాయకులు ఈ
నిరసన చేపట్టారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విపక్ష నేతలపై దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తోందని నాయకులు ఈ సందర్భంగా ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఒక బ్యానర్‌ను ప్రదర్శించారు. నిరసన తీవ్రతరం కావడంతో పోలీసులు నిరసనకారులను అడ్డుకోవడం మరియు కొందరిని అదుపులోకి తీసుకోవడం జరిగింది.నాయకులు పోలీసుల చర్యను ప్రతిఘటిస్తూ నిరసన కొనసాగించారు.





# వల్లభనేని వంశీపై మరో కేసు నమోదు



విజయవాడ, నేటిధాత్రి:
వైసీపీ కీలక నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఊహించని షాక్ తగిలింది. మాచవరం పోలీస్ స్టేషన్‌లో వల్లభనేని వంశీపై గురువారం కేసు నమోదైంది. సునీల్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుతో వంశీపై కేసు నమోదు చేశారు. 2024లో జులైలో తనపై వంశీ ఆయన అనుచరులు దాడికి పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. వంశీతో సహా మరో ఎనిమిది మందిపై మాచవరం పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా, సత్యవర్ధన్‌ను వంశీ అండ్ కో కిడ్నాప్ చేసి దాడి చేశారని పోలీసులు గుర్తించారు. ఈ కేసులో వల్లభనేని వంశీ జైల్లో ఉండి బెయిల్‌పై బయటకు వచ్చిన విషయం తెలిసిందే. 2023లో గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి జరిగింది. అయితే ఈ దాడిలో ప్రధాన సాక్షిగా సత్యవర్ధన్ ఉన్నారు. ఈ ఘటనలో ఆయన ఇచ్చిన ఫిర్యాదే కీలకంగా మారింది. ఈ క్రమంలో సత్యవర్ధన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకే వల్లభనేని వంశీతో పాటు ఆయన అనుచరులపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపారు. 2024 జులైలో తనపై వంశీ అండ్ కో దాడికి పాల్పడ్డారని ఫిర్యాదులో సత్యవర్ధన్ తెలిపారు. దీంతో వంశీతో పాటు మరో ఎనిమిది మందిపై మాచవరం పోలీసులు కేసు నమోదు చేశారు.

# ఆ గ్రామంలో పెద్దమనుషులకు అధికారం

మహబూబ్‌నగర్, నేటిధాత్రి:



మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండలంలోని తిరుమలగిరి గ్రామంలో బుధవారం మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారు రాంజీ నాయక్ బీఆర్ఎస్ పార్టీ జగన్ నాయక్ పై గెలుపొందారు. గెలుపొందిన మిగతా వార్డు సభ్యులు ఉప సర్పంచ్ గా నాలుగో వార్డులో కేవలం ఒక్క ఓటుతో గెలిచిన తిరుమలయ్య ఎన్నుకున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో అనుభవజ్ఞులైన నాయకులను ఎన్నుకున్నారు. అనుభవజ్ఞులతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాంజీ నాయక్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి సహకారంతో వచ్చే బడ్జెట్‌తో పాటు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. అభివృద్ధి తన ధ్యేయమన్నారు. తనపై నమ్మకంతో ఓటు వేసిన ఓటర్లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# బి.ఆర్.ఎస్ పార్టీలోనే ఉన్నానని నిరూపించుకోండి శేరిలింగంపల్లి ఎమ్మెల్యేకు పార్టీ శ్రేణుల సవాల్

శేరిలింగంపల్లి, నేటిధాత్రి:



శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే రాజకీయ వైఖరిపై స్థానిక బి.ఆర్.ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు తీవ్రంగా స్పందించారు. ఎమ్మెల్యే ప్రస్తుతం ఏ పార్టీలో ఉన్నారనే విషయంపై స్పష్టత ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతా రెడ్డి, సామ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ భవన్‌లో ఈనెల 21వ తేదీన కేసీఆర్ అధ్యక్షతన జరిగే పార్టీ సమావేశానికి ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ కండువా కప్పుకొని హాజరుకావాలని కోరారు. ఒకవేళ హాజరు కాకపోతే, ప్రజలు ఆయనను పార్టీలో ఉన్నారని ఎలా నమ్ముతారని వారు ప్రశ్నించారు. ?గజులరామారం సర్వే నంబర్ 307, శంపిగూడ సర్వే నంబర్ 57 లోని భూములను కాపాడుకోవడానికే ఎమ్మెల్యే కాంగ్రెస్‌లో చేరారని ప్రజలు భావిస్తున్నారని వారు ఆరోపించారు. కుకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు తనపై వచ్చిన ఆరోపణలపై విచారణ కోరినట్లుగానే, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే కూడా తనపై వచ్చిన ఆరోపణలపై ప్రభుత్వం మరియు విజిలెన్స్ ద్వారా విచారణ కోరి తన నిజాయితీని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లో చేరానని చెప్పడం ప్రజలను మోసం చేయడమేనని వారు విమర్శించారు. ఒకవేళ ఎమ్మెల్యే గారు బి.ఆర్.ఎస్ పార్టీలో లేనట్లయితే, వెంటనే తన పదవికి రాజీనామా చేసి మళ్ళీ ప్రజల తీర్పు కోరాలని బి.ఆర్.ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రజలు తమ ఓటు ద్వారా ఇచ్చిన అధికారాన్ని గౌరవించాలని, లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో శేరిలింగంపల్లి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని వారు హెచ్చరించారు. హూహూబిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీకాంత్, రవి యాదవ్, రోజా, సంగారెడ్డి, వాలా హరీష్, మల్లారెడ్డి, శ్రీకాంత్, గోకరాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


# ఆ గ్రామంలో పెద్దమనుషులకు అధికారం.

మహబూబ్‌నగర్, నేటిధాత్రి:

మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండలంలోని తిరుమలగిరి గ్రామంలో బుధవారం మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారు రాంజీ నాయక్ బీఆర్ఎస్ పార్టీ జగన్ నాయక్ పై గెలుపొందారు. గెలుపొందిన మిగతా వార్డు సభ్యులు ఉప సర్పంచ్ గా నాలుగో వార్డులో కేవలం ఒక్క ఓటుతో గెలిచిన తిరుమలయ్య ఎన్నుకున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో అనుభవజ్ఞులైన నాయకులను ఎన్నుకున్నారు. అనుభవజ్ఞులతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాంజీ నాయక్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి సహకారంతో వచ్చే బడ్జెట్‌తో పాటు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. అభివృద్ధి తన ధ్యేయమన్నారు. తనపై నమ్మకంతో ఓటు వేసిన ఓటర్లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.




# అకాల మరణం చెందిన కుటుంబాలకు కాంగ్రెస్ అండ



▶▶ బండి సుధాకర్ గౌడ్ పరామర్శ, ఆర్థిక సాయం

ఐనవోలు, నేటిధాత్రి:

పంతిని గ్రామంలో అకాల మరణం చెందిన నాలుగు కుటుంబాలకు టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ సూచనలతో కాంగ్రెస్ పార్టీ తరఫున పరామర్శ చేసి ఆర్థిక సహాయం అందజేశారు. వర్ధన్నపేట శాసన సభ్యులు కే.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు, ప్రజా సమస్యలపై ఎప్పుడూ ముందుండే బండి సుధాకర్ గౌడ్ దిశానిర్దేశంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా పంతిని గ్రామానికి చెందిన మామిడాల కోమల, వెంకటలక్ష్మి (మేర), దండాని ఉప్పలయ్య, కట్టెబు నారాయణ చారి కుటుంబాలను మాజీ ఉప సర్పంచ్ బండి మహేందర్ గౌడ్ పరామర్శించి కాంగ్రెస్ పార్టీ తరఫున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిర్ర శ్రీనివాస్ గౌడ్, దండాని ఎల్లకుమార్, బండి రమేష్, బరిగెల స్వామి, సమ్మెట రాజు, నమ్మరి ఎల్లకుమార్, మేకల సుధాకర్, చిర్ర శ్రీధర్, కంకర శ్రీనివాస్, బుల్లె రవి, దండాని సంతోష్, దండాని రాము, మేకల ప్రశాంత్, శాగంటి రాజు, గద్దల బాబు, ఉప్పరి రాజు, నమ్మరి అఖిల్, దండాని బాలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందనీ, అకాల మరణాలతో దుఃఖంలో ఉన్న కుటుంబాలకు పార్టీ పూర్తి స్థాయిలో సహాయం అందిస్తుందని తెలిపారు.

# వనరాలు లేకున్నా సేవలందిస్తున్న డాక్టర్లు, సిబ్బంది

▶▶ 750 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అవసరం

కొత్తగూడెం, నేటిధాత్రి:



కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో బెడ్లు, మందులు, మౌలిక వసతుల కొరత తీవ్రంగా ఉన్నప్పటికీ డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది రోగులకు నిబద్ధతతో సేవలు అందిస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన సౌకర్యాలు లేకపోవటంతో



ఆసుపత్రి నిర్వహణలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తగూడెం వంటి గిరిజన, గనుల ప్రాంతానికి కనీసం 650 పడకల ఆసుపత్రి అవసరం ఉన్నప్పటికీ ఇప్పటికీ పాత ఆసుపత్రినే విస్తరిస్తూ కొనసాగుతున్నారని విమర్శలు వస్తున్నాయి. అవసరమైన మౌలిక వసతులు, ఆధునిక వైద్య సదుపాయాలు లేకపోవటంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సూపర్ స్పెషాలిటీ సేవలు లేవు కార్డియాలజీ, నెఫ్రాలజీ, యూరాలజీ వంటి కీలక విభాగాలకు సంబంధించిన చికిత్స కోసం రోగులు వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. దీని వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారంపడుతోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిపై తగిన చొరవ కనిపించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కొత్తగూడెంలో 750 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి మంత్రులు ప్రత్యేకంగా కృషి చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. డాక్టర్ల కొరత, స్థలాభావం పిడియాట్రిక్ విభాగంలో తొమ్మిది మంది డాక్టర్లు అవసరమైతే ప్రస్తుతం ఇద్దరే పనిచేస్తున్నారని సమాచారం. అలాగే ఎక్స్‌రే, ఎంఆర్ఐ స్కాన్ వంటి కీలక పరీక్షలు ఏర్పాటు చేయడానికి కూడా సరైన స్థలం లేకపోవటం ఆందోళన కలిగిస్తోంది. ఉద్యోగ భద్రత లేని సిబ్బంది ఆసుపత్రిలో కేర్ టేకర్స్, సెక్యూరిటీ, శానిటేషన్ వర్కర్లు, స్వీపర్లు, క్లీనర్లు కలిపి సుమారు 250 మంది పనిచేస్తున్నప్పటికీ వారికి ఉద్యోగ భద్రత లేదని తెలుస్తోంది. కనీసం హెల్త్ పాలసీ కూడా లేని పరిస్థితి ఉందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరోనా మహమ్మారి సమయంలో ప్రాణాలకు తెగించి పనిచేసినప్పటికీ వారికి ఎలాంటి పదోన్నతులు, ప్రయోజనాలు దక్కలేదని వారు వాపోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి కొత్తగూడెంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా చాలా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇదే పరిస్థితి కొనసాగుతోందని ఆరోగ్య రంగ నిపుణులు పేర్కొంటున్నారు. కొత్తగూడెంలోని ముగ్గురు మంత్రులు ఆసుపత్రి అభివృద్ధి విషయంలో ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

# తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు

తంగళ్ళపల్లి, నేటిధాత్రి:



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో హెడ్ క్వార్టర్స్ లో ఉన్న ఐకెపి కేంద్రంలో ఈరోజు దాదాపుగా. 9.600. క్వింటాళ్ల వరి కొనుగోలు విజయవంతంగా పూర్తి చేశారని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింహ గౌడ్. ఐకెపి సెంటర్లో పలువురికి శాలువాలతో సన్మానం చేస్తూ కొనుగోలుకు సంబంధించి రైతులకు సహకరించిన అందరికి ధన్యవాదాలు తెలుపుతూ ఈ సందర్భంగా తెలియజేస్తూ. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో గల హెడ్ క్వార్టర్స్ లో ఉన్న ఐకెపి కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు సజావుగా నిర్వహించడంతో. పాటు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు సజావుగా పనిచేశాయని. ఇందులో భాగంగా ఐకెపి కేంద్ర నిర్వాహలను. రైతులను అభినందించారు. వరి ధాన్యం రవాణా సకాలంలో జరిగేలా సహకరించినందుకు. లారీ డ్రైవర్లను ప్రత్యేకంగా శాలువాలతో సత్కరించారు. ఇట్టి కార్యక్రమంలో. మాజీ సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి. ఐకెపి సెంటర్ మహిళలు .గుడ్డి రేణుక. శైలజ. రైతులు తదితరులు పాల్గొన్నారు

# కొత్త సర్పంచులకు మాజీ ఎమ్మెల్యే సర్పంచులకు సన్మానం.

బాలానగర్, నేటిధాత్రి:



మహబూబ్ నగర్ జిల్లా బాలానగర్ మండలంలో రెండు రోజుల క్రితం మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల్లో మండలంలోని 14 గ్రామాలలో బీఆర్ఎస్ మద్దతుదారులు కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులపై స్వల్ప మెజారిటీతో గెలిచారు. గురువారం జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే చర్లకోల లక్ష్మారెడ్డి మండలంలోని పెద్దాయపల్లి చౌరస్తాలో నూతనంగా గెలుపొందిన సర్పంచులకు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ కనుమరుగవుతాదని అన్న నాయకులకు గ్రామపంచాయతీ ఎన్నికలు నిదర్శనం అన్నారు. ఈ ఎన్నికలతో ప్రజల్లో బీఆర్ఎస్ పార్టీపై ఉన్న నమ్మకం బలం చేకూర్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నూతన సర్పంచులు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్నా ఎందుకు చేస్తున్నారో వారికే తెలియదు

▶▶ రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి

సిరిసిల్ల, నేటిధాత్రి:




రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని బీజేపీ కార్యాలయం సమీపంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి మీడియాతో మాట్లాడుతూ.. ఈరోజు కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ జిల్లా పార్టీ కార్యాలయాల ముందు ధర్నా చేయాలని పిలుపునిచ్చిందట అది ఎందుకో కాంగ్రెస్ పార్టీ వాళ్ళకే తెలియదనీ అన్నారు. ఈరోజు నేషనల్ హెరాల్డ్ కేసు ఏదైతే ఉందో అది వేసిన వ్యక్తి సుబ్రహ్మణ్యస్వామి దానికి బిజెపి పార్టీకి ఏమైనా సంబంధం ఉందా అని ప్రశ్నించారు? సుప్రీంకోర్టు ధర్మాసనం ఏం ఆర్డర్ ఇచ్చిందంటే ఒక్క ప్రైవేటు వ్యక్తి కేసు వేసిండో అందులో సుప్రీంకోర్టు ఏం ఆర్డర్ ఇచ్చిందని అన్నారు. ప్రభుత్వ సంస్థల ద్వారా విచారణ చేయమని ఆర్డర్ ఇస్తే ప్రభుత్వ సంస్థలైన ఈడి దానికి సంబంధించిన సంస్థలు విచారణ ప్రారంభించాయని అన్నారు. అందులో భాగంగా ఆ విచారణలో ఉన్న వ్యక్తికి విచారణకు రావాలని నోటీస్ జారీ చేశాయని అన్నారు. ఆ నోటీస్ జారీ చేసిన విధానం ఏదైతే ఉన్నదో.. ఎఫ్ఐఆర్ కాకుండా ఆ నోటీస్ జారీ చేయగా ఎఫ్ . ఐ.ఆర్ చేసి జారీ చేయాలని నోటీసు ఇవ్వాలని కోర్టు పేర్కొంది. దానికి ధర్నాలు ఎందుకో నాకు అర్థం కాలేదని అన్నారు. ఆ కేసులో నిర్దోసులుగా కేసు గెలిస్తే సంబరాలు చేసుకోవాలి కానీ ఈ ధర్నాలు ఎందుకని నాకు అర్థం కాలేదు అంటూ మండిపడ్డారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని కాంగ్రెస్ పార్టీ తీరును తప్పుపట్టారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నా చేస్తే బిజెపి నాయకులను పార్టీ కార్యాలయంలో బంధించడం ఎంతవరకు సమంజసం అంటూ ప్రశ్నించారు. అరెస్టు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# సంఖ్యాబలం ఉండడంతోనే అవిశ్వాసం

▶▶ మేయర్ స్రవంతిపై అవిశ్వాసంపై కోటంరెడ్డి

నెల్లూరు, నేటిధాత్రి:

సంఖ్యా బలం ఉండటంతో మేయర్ స్రవంతిపై అవిశ్వాస తీర్మానం పెట్టామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. గురువారం నాడు మున్సిపల్ కార్పొరేషన్ ఇన్‌ఛార్జ్ మేయర్‌గా డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రూప్‌కుమార్‌కు ఎమ్మెల్యే కోటంరెడ్డి, కార్పొరేటర్లు, నేతలు అభినందనలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అవిశ్వాసం పెట్టిన తర్వాత స్రవంతి రాజీనామా చేశారని.. రాజీనామాను ప్రభుత్వం ఆమోదించిందని తెలిపారు. కౌన్సిల్ వీరీటింగ్‌లో కూడా సభ్యులు ఆమె రాజీనామాను ఆమోదించారన్నారు. కొత్త మేయర్ వచ్చే వరకు ఇన్‌ఛార్జి మేయర్‌గా రూప్ కుమార్ ఉంటారని… ఆయన కార్పొరేషన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని కోరారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో నూటికి నూరు శాతం గెలిచేలా పనిచేస్తామని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అవిశ్వాసంతో తమకు సంబంధం లేదని వైసీపీ జిల్లా నేతలు చెబితే… ఓ కమెడియన్ వచ్చి హంగామా చేశారని ఇన్‌ఛార్జ్ మేయర్ రూప్ కుమార్ అన్నారు. తోలుబొమ్మలాటలో కేటుగాళ్లులాగా వచ్చారంటూ వ్యాఖ్యలు చేశారు. కిక్ ఉండాలంటూ కొందరిని లాక్కునే ప్రయత్నం చేసి, నవ్వుల పాలయ్యారన్నారు. చట్టం గురించి అవగాహన లేని కొంత మంది అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కొత్త మేయర్ ఎన్నిక చట్ట ప్రకారం జరుగుతుందని తెలిపారు. కొత్త మేయర్ వచ్చే వరకు తాత్కాలిక మేయర్ ఉంటారని ఇన్‌ఛార్జ్ మేయర్ రూప్ కుమార్ పేర్కొన్నారు.

# జిల్లా పరిషత్ ఎన్నికలకు సిద్ధం కావాలి.. బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపు

హైదరాబాద్, నేటిధాత్రి:



జిల్లా పరిషత్ ఎన్నికలకు సిద్ధం కావాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం ప్రారంభమైందని, భవిష్యత్తులో సాధించబోయే అఖండ విజయాలకు యాదాద్రి భువనగిరి జిల్లా గడ్డ పునాది వేసిందని కేటీఆర్ స్పష్టం చేశారు. జిల్లా పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల అభినందన సభలో పాల్గొని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపారు. పెద్దలు చెప్పినట్లు ఎక్కడైతే అధికారం పోగొట్టుకున్నామో, అక్కడే వెతుక్కోవాలని, ఈరోజు సర్పంచ్ ఎన్నికల ఫలితాలు ఆ ఉత్సాహాన్ని ఇస్తున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. రెండేళ్ల కిందట అసెంబ్లీ ఎన్నికల్లో కొద్దిపాటి ఓట్ల తేడాతో నిరాశ ఎదురైనా, నేడు భువనగిరిలో 56 మంది, ఆలేరులో 74 మంది, మునుగోడులో 15 మంది, తుంగతుర్తిలో 9 మంది, నకిరేకల్‌లో 7 మంది.. ఇలా జిల్లావ్యాప్తంగా మొత్తం 161 మంది సర్పంచులను గెలిపించుకోవడం సామాన్య విషయం కాదని ఆయన కొనియాడారు.

▶▶ **కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గలీజుగా రాజకీయం….** ఈ విజయం రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులకు వెయ్యి ఏనుగుల బలాన్ని ఇచ్చిందని, లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులతో గులాబీ జెండా మళ్లీ రెపరెపలాడుతుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయం అత్యంత గలీజుగా మారిందని కేటీఆర్ మండిపడ్డారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో బీఆర్ఎస్ కార్యకర్తలపై జరుగుతున్న దాడులను ఆయన తీవ్రంగా ఖండిరచారు. నూతన్‌కల్ మండలంలో మల్లయ్య యాదవ్‌ను కిరాతకంగా చంపడం, నల్గొండలో అభ్యర్థిపై దాడి చేసి అమానవీయంగా మూత్రం తాగించి అవమానించడం వంటి ఘటనలు కాంగ్రెస్ నాయకుల వికృత మనస్తత్వానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ ఎప్పుడూ ఇలాంటి చిల్లర రాజకీయాలకు తావివ్వలేదని గుర్తు చేశారు. అధికారులు కూడా అధికార పక్షానికి కొమ్ముకాస్తూ, గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థులను దొంగతనంగా ఓడిరచే ప్రయత్నం చేస్తున్నారని, 150కిపైగా గ్రామాల్లో జరుగుతున్న ఈ అన్యాయంపై కోర్టుల ద్వారా న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు.

▶▶ **పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిప్పులు..** పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లోకి వెళ్లామని సిగ్గు లేకుండా మైకుల్లో చెబుతున్న కడియం శ్రీహరి వంటి నాయకులు, అసెంబ్లీలో ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని హీనస్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. 70 ఏళ్ల వయసులో సంపాదించుకున్న గౌరవాన్ని రేవంత్ రెడ్డి సంకలో చేరి నాశనం చేసుకున్నారని, గబ్బిలాలు సూరు పట్టుకుని వేలాడినట్లు వీరి పరిస్థితి తయారైందని ఘాటుగా విమర్శించారు. స్పీకర్ కూడా ముఖ్యమంత్రి చెప్పినట్లు ఆడుతూ, ఫిరాయింపులు కనపడనట్లు నటిస్తున్నారని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి మూడు ఫీట్లు ఉన్నా ముప్పై ఫీట్ల డైలాగులు కొడతారని, కానీ క్షేత్రస్థాయిలో ప్రజలు మోసపోయామని గ్రహిస్తున్నారని కేటీఆర్ అన్నారు.

▶▶ **రైతుబంధు రాక అల్లాడుతున్నరు..** తులం బంగారం ఇస్తామని, పింఛన్లు పెంచుతామని లంగ మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు రైతుబంధు రాక రైతులు అల్లాడుతున్నారని పేర్కొన్నారు. తినే పళ్లెంలో మన్ను పోసుకున్నామని, పాలిచ్చే బర్రెను వదిలి తన్నే దున్నపోతును తెచ్చుకున్నామని ప్రజలు బాధపడుతున్నారని వ్యాఖ్యానించారు. వచ్చే జిల్లా పరిషత్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని, భువనగిరి కోటపై గులాబీ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. సర్పంచులు, ఎంపీటీసీలు సమన్వయంతో పనిచేయాలని, పార్టీ బీ-ఫామ్ మీద జరిగే ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు తిరుగులేని విజయం అందించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు ఎవరి అత్త సొమ్ము కాదని, అవి రాజ్యాంగబద్ధంగా ప్రజలకు అందాల్సిన హక్కులని, ఏ ఎమ్మెల్యే వాటిని ఆపలేదని భరోసా ఇచ్చారు. గత పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ, ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లా సాధించిన అభివృద్ధిని కేటీఆర్ వివరించారు.

# రేవంత్‌కు దిమ్మ తిరిగేలా పల్లె ప్రజలు తీర్పునిచ్చారు : హరీశ్‌రావు

హైదరాబాద్, నేటిధాత్రి:



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి దిమ్మ తిరిగేలా తెలంగాణ పల్లె ప్రజలు తీర్పును ఇచ్చారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం అన్నారు. మెదక్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో గెలిచిన నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమానికి హాజరమయ్యారు. ఈ సందర్భంగా సర్పంచులను సత్కరించి, అభినందించారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. గెలిచిన సభ్యులందరికీ శిరస్సు వంచి అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. ఇది మామూలు విజయం కాదని, ఎప్పుడైనా ఏ రాష్ట్రంలోనైనా రూలింగ్ పార్టీ సర్పంచ్‌లు 80 నుంచి 90 శాతం గెలుస్తారని.. కాంగ్రెస్ అధికారంలో ఉంటే బీఆర్ఎస్ పార్టీ 40 శాతం సర్పంచులను గెలిచిందని.. అంటే ఇది దేనికి సంకేతం? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఒకవైపు రేవంత్ రెడ్డి కాలికి బలపం కట్టుకొని తిరిగిండని.. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ జిల్లా జిల్లాలు తిరిగినా కూడా జనం బండకేసి కొట్టారన్నారు. గుద్దుడు గుద్దితే 4వేల సర్పంచులను బీఆర్ఎస్ గెలిచిందన్నారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో రేవంత్‌కు మైండ్ బ్లాక్..సింబల్ లేని సర్పంచ్ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి గూబ గుయ్యిమనిపిచ్చింద్రని, రేపు జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో సీఎం రేవంత్‌కు మైండ్ బ్లాక్ అవుతుందన్నారు. బీఆర్ఎస్ సర్పంచ్ విజయం చూసి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టే ధైర్యం రేవంత్ రెడ్డి చేయడని.. 90 శాతం గెలవాల్సిన అధికార పార్టీ 50శాతం లోపే పరిమితమైందన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ అని మోసం చేసిండని, రైతుబంధు అని మోసం, రైతులకు యూరియా ఇయ్యకుండా తిప్పలు, రుణమాఫీ సగం మందికి కూడా కాలేదన్నారు. సన్న వడ్లకు బోనస్ ఎగ్గొట్టినవని.. దళిత బంధు బంద్ అయ్యిందని.. కేసీఆర్ కిట్టు బంద్ అయ్యిందన్నారు. చెరువుల్లో చాపలు వేస్తలేరని, గొర్రెల పంపిణీ పథకం బంద్ అయ్యిందన్నారు. ఆడోళ్ళకి ఫ్రీ బస్ అని మొగవాళ్ళకి డబల్ టికెట్ కొడుతున్నాడు రేవంత్ రెడ్డి అని.. కేసీఆర్ ఉన్నప్పుడు వడ్లమ్మడానికి ఎప్పుడైనా తిప్పలు అయిందా? యూరియా కావాలంటే తిప్పలు అయినాయా ? అన్న హరీశ్‌రావు.. మళ్లీ కేసీఆర్ సార్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. గెలుపు అనేది మన బాధ్యతను పెంచుతుందని.. ఊర్లో ఉండి కష్టపడి పని చేసుకోవాలని, ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలని, బాధ్యతను నిలబెట్టుకోవాలని కొత్ సర్పంచులకు పిలుపునిచ్చారు. శిక్షణ కార్యక్రమం పెట్టుకుందాం..సర్పంచుల అధికారాలపై శిక్షణా కార్యక్రమం పెట్టుకుందామని, ఓడిన వాళ్లు నిరాశ చెందొద్దని, భవిష్యత్తు ఉంటుందన్నారు. గెలిచిన వాళ్ళు బాధ్యతతో పని చేయాలి మళ్లీ గెలవాలని, రెండేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే ఒకరు పోలింగ్ బూత్ దగ్గర కూర్చొని వంగి వంగి దండాలు పెట్టి ఓట్లు అడిగింద్రని, యూరియా దొరికనప్పుడు ఎందుకు కుర్చీ వేసుకుని కూర్చోలేదు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అంటూ ప్రశ్నించారు. పగలు రాత్రి రైతులు లైన్లో నిల్చోని యూరియా కోసం తిప్పలు పడ్డప్పుడు.. గురుకులాల్లో పురుగులన్నం మాకొద్దని రోడ్లపై ధర్నా చేసినప్పుడు.. కొనుగోలు కేంద్రాల్లో వడ్లు కొననప్పుడు కుర్చీ వేసుకొని కూసోలేదు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అంటూ హరీశ్‌రావు నిలదీశారు. అక్క చెల్లెలకు మహాలక్ష్మి కింద రూ. 60వేలు రేవంత్ బాకీపడ్డాడని.. సీఎం ఇంటి ముందు కుర్చీ వేసుకుని కూర్చొని వసూలు చేయాల్సింది పోయి కుర్చీలు వేసుకొని కూర్చుని ఓట్లు అడుగుతారా? అంటూ విమర్శించారు. తెలివైనోళ్లు కాబట్టే.. కాంగ్రెస్‌ను బండకేసి కొట్టారు..ప్రజలు తెలివైనోళ్లని.. అందుకే కాంగ్రెస్‌ను బండకేసి కొట్టి.. బీఆర్ఎస్‌ను గెలిపించారన్నారు. రేవంత్ రెడ్డి ఫుట్‌బాల్ షోకుల కోసం రూ. 5కోట్లతో గ్రౌండ్ కట్టించుకోవడం కాదు.. మెస్సీతో ఫుట్‌బాల్ ఆడడానికి రూ. 100 కోట్లు ఖర్చు చేసినవ్ అంటూ విమర్శించారు. అందాల పోటీ కోసం రూ. 100 కోట్లు ఖర్చు చేశావంటూ మండిపడ్డారు. నువ్వు నీ మనుమడు క్రికెట్ ఆడడానికి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తారా? అంటూ నిలదీశారు. ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని, మెదక్ గణపురానికి, పాపన్నపేటకి నీళ్లు ఇస్తారా? లేదా చెప్పడం లేదని, కేసీఆర్ ఉన్నప్పుడు మెదక్ జిల్లాలోని అన్ని మండలాలకు నీళ్లు వచ్చాయా లేదా? అన్నారు. గణపురం ఆనకట్టను బీఆర్ఎస్సే ఆధునీకీకరించిందని, బావుల దగ్గర రాత్రిపూట కరెంటు ఉండడం లేదని.. మళ్లీ పాత కాంగ్రెస్ రోజులు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెద్దాం..రైతుల పక్షాన నిలబడుదామని, ఆరు గ్యారెంటీల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెద్దామని సర్పంచులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసుకుందామని.. మన సర్పంచ్లను వార్డు మెంబర్లను ఎవరైనా ఇబ్బంది పెట్టితే నాకు ఒక మెసేజ్ పెట్టాలని.. తాను డైరెక్ట్ మీకు అండగా ఉంటానన్నారు. సర్పంచుల జోలికొస్తే బీఆర్ఎస్ పార్టీ ఊరుకోదని, మిమ్మల్ని తిప్పలు పెడితే రాసి పెట్టుకోండి.. రెండేళ్ల తర్వాత వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే వడ్డీతో సహా చెల్లిద్దామన్నారు. పదేండ్లు రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేశామని, ఈ సారి మన ప్రభుత్వం వచ్చినంక అభివృద్ధి కోసం పని చేస్తామన్నారు. మన జోలికి వచ్చినోళ్ల పని పట్టడానికి కూడా పని చేస్తామన్నారు. అధికారులు న్యాయంగా, ధర్మంగా చేయాలని.. ఏకపక్షంగా పనిచేస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక మీ పని పడతామంటూ హెచ్చరించారు.








# అల్లు అర్జున్ సిస్టర్‌గా మృణాల్ ఠాకూర్?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కబోయే భారీ చిత్రంపై బన్నీ ఫ్యాన్స్‌తో పాటు సినీ ఇండస్ట్రీలోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ ప్రాజెక్ట్ అనౌన్స్‌మెంట్ వచ్చినప్పటి నుంచే అధికారిక అప్‌డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా ఈ సినిమాకు సంబంధించిన మరో క్రేజీ టాక్ సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. ఈ మూవీలో బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్ కీలక పాత్రలో కనిపించనున్నట్టు ఇప్పటికే వార్తలు వచ్చాయి. అయితే తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం, మృణాల్ ఠాకూర్ ఈ సినిమాలో అల్లు అర్జున్‌కు సిస్టర్ రోల్‌లో నటించబోతున్నారట. ఈ పాత్ర కథలో చాలా కీలకమైనదిగా, బలమైన ఎమోషనల్ టోన్‌తో సాగుతుందని టాక్. అన్న-చెల్లెల మధ్య బంధం, భావోద్వేగాలను అట్లీ తన మార్క్ స్టైల్‌లో చూపించబోతున్నాడని, ఈ పాత్ర ప్రేక్షకులను బాగా కనెక్ట్ చేస్తుందని అంటున్నారు. అయితే ఇది అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది. నిజంగా మృణాల్ సిస్టర్ రోల్‌లో కనిపిస్తారా? లేక మరో షేడ్స్ ఉన్న క్యారెక్టర్‌లో వస్తారా? అన్నది వేచి చూడాల్సిందే.ఇక ఈ సినిమాకు సంబంధించిన మరో హైలైట్ ఏమిటంటే.. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పడుకోణె ఇందులో మెయిన్ హీరోయిన్‌గా నటించనుండగా, జాన్వీ కపూర్ మరో కీలక హీరోయిన్ పాత్రలో కనిపించనుంది. ఒకే సినిమాలో ఇంతమంది స్టార్ హీరోయిన్లు ఉండటం వల్ల ఈ ప్రాజెక్ట్‌పై మరింత క్రేజ్ పెరుగుతోంది.కథ విషయానికి వస్తే.. మాఫియా బ్యాక్‌డ్రాప్‌లో ఓ డాన్ చుట్టూ తిరిగే పవర్‌ఫుల్ కథను అట్లీ సిద్ధం చేశాడట. యాక్షన్, ఎమోషన్, డ్రామా అన్నీ సమపాళ్లలో ఉండేలా స్క్రిప్ట్‌ను రూపొందించినట్టు సమాచారం. అల్లు అర్జున్‌ను ఇప్పటివరకు ఎప్పుడూ చూడని విధంగా, ఒక కొత్త షేడ్స్ ఉన్న పాత్రలో చూపించేందుకు అట్లీ ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్టు తెలుస్తోంది. ఈ భారీ ప్రాజెక్ట్‌ను సన్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ప్రొడక్షన్ వ్యాల్యూస్ విషయంలో ఏ మాత్రం రాజీ పడకుండా, హాలీవుడ్ రేంజ్‌లో సినిమాను తెరకెక్కించేందుకు ప్లాన్ చేస్తున్నారట. అంతేకాదు, ఈ సినిమాలో కొన్ని ప్రత్యేక గెస్ట్ రోల్స్ కూడా ఉండబోతున్నాయని టాక్. వాటి కోసం అట్లీ పలువురు స్టార్ నటులను సంప్రదించనున్నారని సమాచారం. ఆ గెస్ట్ రోల్స్‌లో ఎవరు కనిపిస్తారన్నది మరో ఆసక్తికర అంశంగా మారింది.








# అందరూ అన్నం తింటారు.. నేను మాత్రం..

తనకు సినిమా అంటే అమితమైన పిచ్చి అని ఒక విధంగా చెప్పాలంటే తీరని ఆకలి వంటిందని హీరోయిన్ సిద్ధి ఇద్నానీ అన్నారు.ఇటీవల జరిగిన ఒక సినిమా కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ, 'స్వల్ప విరామం తర్వాత తమిళంలోకి రీ ఎంట్రీ ఇస్తున్నాను. సినిమా అంటే అమితమైన ఇష్టం. ఈ కారణంగానే అదనపు బాధ్యత ఉందని భావిస్తాను. నా తొలి సినిమా పూర్తికాగానే కొంత విశ్రాంతి అవసరమైంది. అందుకే ఈ గ్యాప్ వచ్చింది. సినిమా ఇండస్ట్రీలో ఎంతో ముఖ్యమైనది ఆకలి. అందరూ అన్నం తింటారు.. నేను మాత్రం.. సినిమాలు ఎక్కువ చేయాలనే ఆకలితో ఉన్నా. ఇంకా బాగా చేయాలన్న తపనతో ఉన్నాను. ఇక్కడ సెటిల్ అయ్యామనే భావన ఏమాత్రం మనసులోకి దరిచేరనీయరాదు. హీరోయిన్ అనే ట్యాగ్ రాగానే డ్యూయట్, లవ్, రొమాన్స్, ముద్దు సన్నివేశాలు ఇలాంటివన్నీ చేయాలి. కానీ, వీటిలో ఏ ఒక్కదానిలో ఇష్టం లేదు. బలమైన కథా పాత్రల్లో చేసి, మంచి గుర్తింపు పొందాలన్నదే నా లక్ష్యం' అన్నారు.

# హద్దుమీరిన అభిమానం

## నిధి అగర్వాల్‌కు చేదు అనుభవం



టాలీవుడ్ హీరోయిన్ నిధి అగర్వాల్‌కు హైదరాబాద్‌లో ఊహించని చేదు అనుభవం ఎదురైంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న 'ది రాజా సాబ్' చిత్రంలో నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా నుంచి రెండో సింగిల్‌ను బుధవారం హైదరాబాద్ కేపీహెచ్‌బీలోని లూలు మాల్‌లో ఘనంగా విడుదల చేశారు. ప్రభాస్ నిధి అగర్వాల్ మధ్య చిత్రీకరించిన ఈ పాటలో ఇద్దరి మధ్య కెమిస్ట్రీతో పాటు విజువల్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. అయితే సాంగ్ లాంచ్ ఈవెంట్ ముగిసిన అనంతరం నిధి అగర్వాల్‌కు అభిమానుల వల్ల ఇబ్బందికర పరిస్థితి ఎదురైంది.కార్యక్రమం పూర్తయ్యాక కారు వద్దకు వెళ్తున్న సమయంలో పెద్ద సంఖ్యలో అభిమానులు ఆమెను చుట్టుముట్టారు. ఫోటోలు, సెల్ఫీల కోసం అత్యుత్సాహంతో ముందుకు రావడంతో గందరగోళం ఏర్పడింది. కొంతమంది అభిమానులు ఆమెపై పడిపోయినంత పని చేయడంతో నిధి తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. బాడీగార్డుల సహాయంతో చివరకు ఆమె ఎలాగోలా కారులోకి చేరుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, ఆ సమయంలో నిధి ఎంత ఇబ్బంది పడ్డారో ఆమె ముఖంలో స్పష్టంగా కనిపిస్తోందని నెటిజన్లు వ్యాఖ్యానిస్తున్నారు. గతంలో కూడా నిధి ఇలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నారు.నినినిధి అగర్వాల్ సినీ ప్రయాణం విషయానికి వస్తే, ఆమె తొలి చిత్రం 'సవ్యసాచి'. ఆ సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోయినా, నిధి మాత్రం తన అందం, అభినయం, డాన్స్‌తో ప్రేక్షకుల మనసు గెలుచుకున్నారు. అనంతరం పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో రామ్ పోతినేని హీరోగా తెరకెక్కిన 'ఇస్మార్ట్ శంకర్'తో ఆమెకు బ్లాక్‌బస్టర్ హిట్ లభించింది. ఈ విజయంతో టాలీవుడ్‌లో నిధి అగర్వాల్ టాప్ హీరోయిన్ల జాబితాలో చోటు దక్కించుకున్నారు. ఇటీవల పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన 'హరి హర వీరమల్లు'లో కీలక పాత్రలో కనిపించిన ఆమె, ప్రస్తుతం ప్రభాస్‌తో కలిసి 'ది రాజా సాబ్'లో నటిస్తూ మరోసారి భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు రానున్నారు.

# రెండు ఓటిటిల్లోకి సంతాన ప్రాప్తిరస్తు


ప్రేమ, కెరీర్, రిలేషన్‌షిప్స్ మాత్రమే కాదు, ఈతరం చెప్పలేనంత సున్నితమైన సమస్యలతో కూడా సంఘర్షణ పడుతోంది. అందులో ఒకటి సంతాన లేమి. బయటికి మాట్లాడాలంటే సంకోచం, లోపల వేల సందేహాలు, వందల ఒత్తిడులు. అలాంటి సున్నితమైన విషయాన్ని కథగా మలచుకున్న సినిమా 'సంతాన ప్రాప్తిరస్తు'. విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా నటించిన ఈ సినిమాకు సంజీవ్ రెడ్డి దర్శకత్వం వహించాడు. నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఇప్పుడి ఇదే చిత్రం తాజాగా రెండు ఓటీటీల్లో విడుదల కానుంది. 'అమెజాన్ ప్రైమ్ వీడియో', 'జియో హాట్‌స్టార్'లో ఈ నెల 19 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. చైతన్య (విక్రాంత్) సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. ఓ ఎగ్జామ్ సెంటర్ లో కల్యాణి (చాందిని చౌదరి) ను చూసి ప్రేమలో పడతాడు. ఇద్దరూ దగ్గరౌతారు. కల్యాణి తండ్రి ఈశ్వరరావు (మురళీధర్ గౌడ్) వీరి ప్రేమని వ్యతిరేకించడంతో ఇద్దరూ పారిపోయి పెళ్లి చేసుకుంటారు. త్వరగా బిడ్డని కనేస్తే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని భావిస్తాడు చైతు. కాకపోతే పిల్లల విషయంలో తన ప్రయత్నాలు ఫలించవు. దీంతో ఓ సంతాన సాఫల్య కేంద్రాన్ని ఆశ్రయిస్తాడు. వైద్య పరీక్షలు చేయించుకోగా చైతన్యకి ఓ సమస్య ఉన్నట్లు బయట పడుతుంది. తర్వాత ఏం జరిగింది? తన సమస్య కారణంగా చైతన్య ఎలాంటి పరిస్థితులు ఎదురుకున్నాడు? చివరకు చైతన్య, కల్యాణికి పిల్లలు పుట్టారా లేదా ?అనేది మిగతా కథ.

# రవితేజ మూవీకి చిరు వాయిస్ ఓవర్




మాస్ మహారాజా రవితేజ హీరోగా ఇటీవల చాలా చిత్రాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. అందులో ఏ చిత్రం కూడా పెద్దగా ప్రేక్షకులని అలరించలేకపోయింది. ఇప్పుడు ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన దర్శకుడు కిశోర్ తిరుమల దర్శకత్వంలో చేస్తున్న తాజా చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. ఇప్పటికే ఈ సినిమా అనౌన్స్‌మెంట్ నుంచే ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేపుతోంది. ఈ చిత్రంలో రవితేజ సరసన ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతి హీరోయిన్లుగా నటిస్తుండగా, ఫుల్ లెంగ్త్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు బలమైన ఎమోషన్ కూడా ఉంటుందని టాక్ వినిపిస్తోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాలో రవితేజ పాత్రను ప్రత్యేకంగా పరిచయం చేస్తూ మెగాస్టార్ చిరంజీవి తన స్వరంతో వాయిస్ ఓవర్ ఇవ్వబోతున్నారని తెలుస్తోంది. సినిమాలో కీలకమైన సందర్భాల్లో రవితేజ పాత్ర గురించి వచ్చే వాయిస్ ఓవర్‌ను చిరంజీవి చెప్పనున్నారని, ఇది కథకు మరింత వెయిట్ పెంచడమే కాకుండా సినిమాపై బలమైన ముద్ర వేయబోతుందని ఫిల్మ్ నగర్ వర్గాలు చెబుతున్నాయి. చిరంజీవి వాయిస్ ఓవర్ ఉండటం వల్లే సినిమాపై అంచనాలు మరో స్థాయికి చేరుకున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోవైపు ఈ చిత్రానికి సంబంధించిన డిజిటల్, శాటిలైట్ హక్కుల డీల్స్ కూడా భారీ ధరకు పూర్తయ్యాయి. ప్రముఖ జీ గ్రూప్ ఈ సినిమా హక్కులను భారీ మొత్తానికి సొంతం చేసుకున్నట్లు సమాచారం. థియేట్రికల్ రిలీజ్ తర్వాత జీ5 ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లో ఈ సినిమా స్ట్రీమింగ్‌కు రానుండగా, శాటిలైట్ ప్రసారాన్ని జీ తెలుగు మరియు జీ సినిమా ఛానల్స్ నిర్వహించనున్నాయి. జీ స్టూడియోస్ సమర్పణలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే భీమ్స్ మ్యూజిక్‌పై ఉన్న క్రేజ్‌కు తోడు రవితేజ ఎనర్జీ, కిశోర్ తిరుమల కథనం కలిసి ఈ సినిమాను హిట్ ట్రాక్‌లో నిలబెడతాయనే నమ్మకం వ్యక్తమవుతోంది. ఫ్యామిలీ ఆడియన్స్‌తో పాటు మాస్ ప్రేక్షకులను కూడా ఆకట్టుకునే అంశాలతో 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సిద్ధమవుతోందని, రిలీజ్ దగ్గరపడే కొద్దీ ఈ సినిమాపై అంచనాలు మరింత పెరుగుతున్నాయని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# ధురంధర్‌తో సత్తా చాటిన అక్షయ్ ఖన్నా



'ధురంధర్' వంటి సూపర్ హిట్ సినిమాతో సీనియర్ నటుడు అక్షయ్ ఖన్నా క్రేజ్ మరోసారి ఆకాశాన్ని తాకింది. రణవీర్ సింగ్ హీరోగా నటించిన ఈ సినిమాలో అక్షయ్ ఖన్నా రెహ్మాన్ డకైట్ అనే పవర్‌ఫుల్ నెగటివ్ పాత్రలో నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. విలన్ అయినప్పటికీ హీరోకంటే ఎక్కువ ప్రశంసలు దక్కడం ఆయన నటనకు నిదర్శనంగా మారింది. ప్రతి సీన్‌లో తనదైన స్టైల్, ఇంపాక్ట్‌తో మెరిసిన అక్షయ్ ఖన్నా 'ధురంధర్' సినిమాకు ప్రధాన బలంగా నిలిచారు. ఇదే ఏడాది ప్రారంభంలో విక్కీ కౌశల్ హీరోగా నటించిన 'చావా' సినిమాలో ఔరంగజేబు పాత్రలో అద్భుతమైన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకున్న ఆయన, ఇప్పుడు 'ధురంధర్'తో మరోసారి తన సత్తా చాటారు. కథ, పాత్ర ఏదైనా సరే.. తెరపై కనిపిస్తే తనదైన ముద్ర వేయడం అక్షయ్ ఖన్నాకే చెల్లింది అని అభిమానులు అభిప్రాయపడుతున్నారు.

ఇక సినిమాలతో పాటు అక్షయ్ ఖన్నా వ్యక్తిగత జీవితం కూడా తరచూ చర్చకు వస్తుంటుంది. ప్రస్తుతం ఆయన వయసు సుమారు 50 సంవత్సరాలు. అయినప్పటికీ ఇప్పటివరకు పెళ్లి చేసుకోలేదు. దీనిపై గతంలో ఓ మీడియా ఇంటర్వ్యూలో అక్షయ్ ఖన్నా చాలా స్పష్టంగా మాట్లాడారు. 'నాకు బాధ్యతలు వద్దు. నేను ఒంటరిగా ఉండటానికే ఇష్టపడతాను. ఎవరి గురించి ఆందోళన చెందకుండా నా జీవితాన్ని నేను ఆస్వాదించాలనుకుంటాను. నాకు ఇప్పుడు ఉన్న జీవితం చాలా బాగుంది. దాన్ని ఎందుకు మార్చుకోవాలని ఆయన వ్యాఖ్యానించారు. అక్షయ్ ఖన్నా ప్రముఖ బాలీవుడ్ నటుడు వినోద్ ఖన్నా కుమారుడు. 2025 నాటికి ఆయన మొత్తం ఆస్తులు సుమారు రూ.167 కోట్లుగా అంచనా వేయబడుతున్నాయి. దేశంలోని పలు ప్రాంతాల్లో బంగ్లాలు, విలాసవంతమైన కార్లు ఆయన సొంతం. సినిమాలతో పాటు రియల్ ఎస్టేట్ పెట్టుబడుల ద్వారా కూడా భారీగా సంపాదిస్తున్నారు. నటుడిగా, వ్యక్తిగా తనదైన మార్గంలో ముందుకు సాగుతున్న అక్షయ్ ఖన్నా, పెళ్లి లేకుండానే సంతృప్తికరమైన జీవితాన్ని గడుపుతూ బాలీవుడ్‌లో తన ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకుంటున్నారు. 'ధురంధర్' విజయంతో ఆయనకు మరిన్ని ఆసక్తికర పాత్రలు రావడం ఖాయమని సినీ వర్గాలు భావిస్తున్నాయి.



# త్యాగాలెవరివి.. భోగాలెవరికి!!





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

## త్యాగాలకు ఎదురుచూపులు.. బోగాలకు అవకాశవాదులు!! పార్టీలన్నీ రంగులు మార్చే ఊసరవెల్లులే!

- 14 ఏళ్లు ఉద్యమానికి అక్కరకొచ్చిన వాళ్ళు పాలనకు పనికిరాలేదు.
- "జై తెలంగాణా" అని ఒక్కనాడు అనని వాళ్ళు పదవులు పొందారు?
- ఆస్తులమ్ముకొని పార్టీ కోసం పని చేసిన వాళ్ళు బికారిలైండ్రు?
- కనీసం గుర్తింపు రాక మానసికంగా కుంగిపోయిండ్రు?
- పదేళ్లు ఆశతో ఎదురుచూసిన వాళ్లు ఎంతో మంది వున్నారు!

- ఇంకా "బీఆర్ఎస్" పెద్దల పల్లకి మోస్తూనే వున్నారు?
- ఆశల పల్లకిలో ఊరేగుతున్నారు?
- పార్టీ పెద్దలు ఇంకా మభ్యపెడుతూనే వున్నారు?
- ఉద్యమ కాలంలో జైలు పాలైనవారు పదవులు దక్కక కుమిలి పోతున్నారు?
- మధ్యలో వచ్చిన వారు పదవులు దక్కించుకున్నారు?
- పార్టీలో పెత్తనం వాళ్లే చేస్తున్నారు?
- మంచి రోజుల్లోస్తాయని ఉద్యమ కారులను ఇంకా మోసం చేస్తూనే వున్నారు?
- "కాంగ్రెస్" పార్టీ అందుకు ఏమీ తీసిపోలేదు?
- "బిఆర్ఎస్" కంటే గొప్పగా కార్యకర్తలను గుర్తించింది లేదు?
- పదేళ్లు "బీఆర్ఎస్" మీద కొట్లాడిన వాళ్ళు వున్నారు?
- రాష్ట్ర స్థాయిలో "బీఆర్ఎస్" ను ఎండగట్టిన వారున్నారు?
- "బీఆర్ఎస్" కు వ్యతిరేకంగా, నిజాలు రాసి జైలు పాలైన జర్నలిస్టులున్నారు?
- అందరికంటే ఎక్కువగా జైలు జీవితం అనుభవించిన "అనంచిన్ని" వెంకటేశ్వర రావు వున్నారు?
- ఒక సారి కాదు నాలుగు సార్లు జైలు పాలయ్యారు?
- ప్రతిపక్షం లో వున్నప్పుడు అందరూ అక్కరకొచ్చారు?
- అధికారం లోకి వచ్చాక అందర్నీ మర్చిపోయారు?
- పార్టీలంటే అంతే... త్యాగాలు చేసిన వారి గతి ఇంతే!!
- అన్ని పార్టీలు ఆ తాను ముక్కలే?
- అవసరం తీరాక కరివేపాకులుగా తీసి పడిసుడే?



- "అనంచిన్ని" మీద భౌతిక దాడులు చేశారు?
- ప్రాణాలు తీయాలనీ అనేక సార్లు ప్రయత్నించారు?
- మార్పు కోసం "అనంచిన్ని" కాంగ్రెస్ పార్టీకి సపోర్ట్ చేశారు?
- మనతొలి వెలుగు "రఘు" కు ఏం దక్కింది?
- తెలంగాణా "విఠల్" కు ఏ పదవి వచ్చింది?
- "క్రాంతి దళ్ పృథ్వీరాజ్ యాదవ్" కృషి ఎందుకు మర్చిపోయారు?
- ప్రాణాలకు తెగించి నిజాలు రాసారు?
- "కల్వకుంట్ల" అవినీతిని చీల్చి చెండాడారు?
- అధికారం లోకి వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోయింది?

**హైదరాబాద్, నేటిధాత్రి:**
రాజకీయ పార్టీలను చూసి రంగులు మార్చే ఊసరవెల్లులు కూడా సిగ్గుపడతాయని ఊరికే అనలేదు. అందుకు ఆ పార్టీ, ఈ పార్టీ అనే తేడా లేదు. అన్ని పార్టీలు ఆ తాను ముక్కలే. ఆ జాడ లెక్కలే. ఎందుకంటే పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఉద్యమకారులకు పెద్ద పీట దక్కలేదు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో బిఆర్ఎస్‌తో కొట్లాడిన వారికి స్దానం దక్కలేదు. రాజకీయంగా పార్టీల నాయకులకు కూడా కొన్ని సార్లు దిక్కులేకుండాపోయింది. కేసిఆర్ జై తెలంగాణ అన్న నాడు తనతో ఎవరూ లేరని చెప్పారు. కాని కేసిఆర్ నిలబడానికి పెద్ద పెద్ద నాయకులు ఎవరూ రాలేదు. కేసిఆర్ పంచన ఎవరూ పెద్ద నాయకులు చేరలేదు. ఒక్క మాటలో చెప్పాలంటే కేసిఆర్ నమ్మడానికి ఏ నాయకుడు ఇష్టపడలేదు. కేసిఆర్‌ను నమ్మింది తెలంగాణ ఆకాంక్ష వాదులు. తెలంగాణ కోసం పోరాటం చేయాలన్న కసి వున్న వాళ్లు కేసిఆర్‌ను ఆదరించారు. అంతే కాని కేసిఆర్ వారిని ఆదరించలేదు. కేసిఆర్ వారికి రాజకీయం నేర్పలేదు. తెలంగాణ వాదులంటే పోరాట యోదులు. ఉద్యమకారులు. దోపడినీ ఎదిరించే వాళ్లు. అన్యాయాన్ని ప్రశ్నించేవారు. అలాంటి వారు కేసిఆర్‌కు అండగా నిలిచారు. ఆయన పోరాటాన్ని ఆదరించారు. తెలంగాణ ఉద్యమాన్ని ఎంతగా ఆదరించారో, పోరాటంలో పాలు పంచుకున్నారో కేసిఆర్‌కు అంతే ధైర్యమిచ్చారు. అందుకే కేసిఆర్ ముందు నిలబడగాలిగారు. అదే తెలంగాణ ప్రజల్లో సామాన్యులు ఆయన వెనక నిలబడకపోతే ఏ ఒక్క నాయకుడు కేసిఆర్ దరి చేరకపోయేవారు. నిజం చెప్పాలంటే కేసిఆర్ జనం నుంచి విచ్చిన నాయకుడు కాదు. రాజకీయం తయారు చేసిన నాయకుడు. కాని ఉద్యమ పుణ్యాన తెలంగాణ వాదులు తయారు చేసిన నాయకుడయ్యారు. ఉద్యమకారుడని చెప్పుకోవడానికి ప్రజలే అవకాశం కల్పించారు. పద్నాలుగేళ్లపాటు కేసిఆర్‌కు తోడుగా, అండగా నిలిచారు. జీవితాలను త్యాగం చేశారు. సర్వం కోల్పోయారు. కేసిఆర్‌ను నమ్మి జీవితాలను కొవ్వొత్తులు చేసుకున్నారు. వస్తుందో రాదో తెలియని తెలంగాణ కోసం కష్టపడ్డారు. తెలంగాణ వచ్చింది. కాని కేసిఆర్‌కు మాత్రమే పదవులు వచ్చాయి. కేసిఆర్‌ను ఉదమ్మ శిఖరం చేసిన వారికి ఏమొచ్చింది? కేసిఆర్‌కు పేరొచ్చింది. కేసిఆర్‌కు కీర్తి వచ్చింది. త్యాగధనుడు అనే బిరుదొచ్చింది. ఇంకా ఇంకా చాలా వచ్చాయి. ఆస్దులొచ్చాయి. అధికారాలొచ్చాయి. తెలంగాణ మొదటి పాలకుడుగా అవకాశం వచ్చింది. రెండుసార్లు తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యే అదృష్టం కలిగింది. కాని అసలు సిసలు ఉద్యమకారులకు ఏం మిగిలింది. కేసిఆర్ పదవులు తీసుకోకపోతే ఏ ఒక్క ఉద్యమకారుడు తమకు పదవులు రాలేదని అనుకునేవారు కాదు. కేసిఆర్‌తోపాటు కేటిఆర్, హరీష్, కవిత, ఆఖరుకు సంతోష్‌కు కూడా రాజ్యాంగబద్ద పదువులు అందాయి. పాలనలో కీలకభాగస్తులయ్యారు. పది సంవత్సరాలు పాటు ఆ నలుగురు ఆడింది ఆట, పాడింది పాట అయ్యింది. పద్నాలుగేళ్లపాటు ఉద్యమం సాగించిన వారిలో కేవలం పది శాతం మందికి కూడా రాజకీయ పదవులు రాలేదు. రాజ్యాంగ పదువులు దక్కలేదు. ఇతరత్రా ఎలాంటి గుర్తింపు, గౌరవాలు దక్కలేదు. అసలు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరులకే పూర్తి స్దాయి న్యాయం జరగలేదు. ఉద్యమ సమయంలో ప్రతిసారి పద్నాలుగు వందల మంది బిడ్డలు ఆత్మ బలిదానాలు చేసుకున్నారని పదే పదే చెప్పి కేసిఆర్ పదేళ్లలో మొత్తం అమరులను గుర్తించలేదు. ఆఖరుకు 2014 ఎన్నికల సమయంలో కూడా చెప్పుకున్నారు. నాలుగు వందల మంది అమరులను గుర్తించి మమ అనిపించారు. తర్వాత ఇతర అమరుల జాబితా అందుబాటులోకి రావడం లేదని చేతులు దులుపుకున్నారు. గుర్తించిన ఆ నాలుగు వందలమందికి కేవలం పది లక్షలిచ్చారు. డబుల్ బెడ్ రూంలన్నారు. ఉద్యోమన్నారు. ఎంత మందికి డబుల్ బెడ్ రూంలు వచ్చాయోతెలియదు. తెలంగాణ కోసం అమరులైన కుటుంబాలను ఒక్కసారి పిలిస్తే ఆ కుటుంబాలే ప్రభుత్వం వద్దకు వచ్చేవి. ఇంత చిన్న పని చేయకుండా జాబితా దొరకడం లేదని ఉద్యమ కారులను మోసం చేశారు. వారి త్యాగాల పునాదుల మీద అదికారంలోకి వచ్చి పదేళ్లు పాలించారు. ఇక అటు ఉద్యమం కోసం, ఇటు పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలు, నాయకులు, మేదావులను గాలికి వదిలేశారు. అదికారంలోకి రాగానే టిఆర్ఎస్ ఉద్యమ పార్టీ కాదని, ఫక్తు రాజకీయ పార్టీ అని చెప్పి పార్టీ నాయకులనే మోసం చేశారు. ఉద్యమానికి పనికి వచ్చిన నాయకులు, పరిపాలనలో పనికి రాకుండాపోయారు. తొలి ప్రభుత్వం ఏర్పాటులో కూడా తెలంగాణను తీవ్రంగా వ్యతిరేకించి వారిని కూడా క్యాబినేట్‌లోకి చేర్చుకున్నారు. కేసిఆర్ ఎలా హైదరబాద్‌లో తిరుగుతావో చూస్తానని హెచ్చరించిన తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మంత్రిని చేశారు. జై తెలంగాణ అని ఏనాడు అనని తుమ్మల నాగేశ్వరరావును మంత్రిని చేశారు. ఇక ఇక రాజకీయం జీవితం ఆగిపోయిందనుకున్న తరుణంలో పదవితో ఊపిరి పోశారు. ఆసుపత్రిలో వైద్యం చేయించుకుంటున్న తుమ్మలను కలిసి, ఎమ్మెల్సీ ఇచ్చి, మంత్రిని చేశారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకొని తన రాజకీయానికి తిరుగులేని నాయకత్వ సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నారు. అయినా తెలంగాణ సమాజం భరించింది. కాని ఎంతో మంది ఉద్యమ కారుల జీవితాలు ఆగమయ్యాయి. వారికి పదవులు అందని ద్రాక్షలుగా మిగిలాయి. అలాంటి వారిని ఇంకా మోసం చేస్తూనే వున్నారు. పదువుల ఆశలు కల్పిస్తూనే వున్నారు. ఉద్యమ కాలం తొలిరోజుల నుంచి ఇప్పటిదాక తెలంగాణ కోసం జీవితం త్యాగం చేసిన మేదావులు, ఉద్యమకారులు కూడా చాలా మంది వున్నారు. ఉద్యమమే ఊపిరిగా బతికిన వాళ్లు, ఇంకాతెలంగాణ కాపాలా దారుల పాత్ర పోషిస్తూనేవున్నారు. అన్యాయాన్ని ఎదిరిస్తూనే వున్నారు. పద్నాలుగేళ్లపాటు తెలంగాణ కోసం కేసిఆర్‌కు సహకరించారు. తెలంగాణ తెర్లు కాకుండా చూడడం కోసం పదేళ్లపాటు కేసిఆర్‌ను ఎదిరించారు. మలిదశ ఉద్యమం పురుడుపోసుకున్న తొలి రోజుల్లోనే ఉస్మానియా యూనివర్సిటీ నుంచి తొలిసారి అరెస్టై పేరునే తెలంగాణ విఠల్ అని గుర్తింపు పొందిన ఉద్యమ కారుడు ఏ ప్రభుత్వానికి కనిపించలేదు. బిఆర్ఎస్ పాలనలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను ప్రశ్నించినప్పుడు విఠల్ కాంగ్రెస్ వారికి కావాల్సి వచ్చింది. ఆయన సేవలు అవసరమయ్యాయి. అదికారంలోకి వచ్చి రెండేళ్లయినా విఠల్‌ను పలకరించిన వారు లేరు. పిలిచి గౌరవించిన వారు లేరు. అధికారం కోసం దీపాదాస్ మున్షి లాంటి వారు కూడా విఠల్ ఇంటికి వచ్చారు. తెలంగాణలో మార్పు రావాలి. ఆ మార్పుకు మీ సహాకారం కావాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వస్తే తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటౌతుందన్న నమ్మకంతో విఠల్ సుమారు 40 నియోజకవర్గాలలో అలుపెరగని ప్రచారం, ప్రయత్నం చేశారు. తెలంగాణ సమాజాన్ని చైతన్యం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో భాగం పంచుకున్నారు. అదికారంలోకి వచ్చాక కాంగ్రెస్ నాయకులు విఠల్‌ను మర్చిపోయారు. అలాగే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని నిత్యం తన అక్షరాలతో చీల్చి చెండాడిన పాత్రికేయ దిగ్గజం, విశ్లేషకులు అనం చిన్ని వెంకటేశ్వరరావు చేసిన త్యాగం అంతా ఇంతా కాదు. ఆయన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా బిఆర్ఎస్ మీద అక్షర పోరాటం చేశారు. విశ్లేషకులుగా ప్రధాన మీడియా స్రవంతి నుంచి సోషల్ మీడియా వరకు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని నిత్యం తూర్పార పట్టారు. అనేక పరిశోధనాత్మక కథనాల ద్వారా కేసిఆర్ ప్రభుత్వంలో జరిగిన అన్యాయాలు, అక్రమాలు, ఆర్ధిక దోపిడీని గురించి రాశారు. తెలంగాణ సమాజం ముందు వుంచారు. అందుకు పగ పట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వం పలుసార్లు అరెస్టు చేసింది. ఏకంగా ఒకసారి 80 రోజులకు పైగా జైలు పాలు చేసింది. అలా అనేకసార్లు జైలు జీవితం అనుభవించిన ఏకైక జర్నలిస్టు అనం చిన్ని వెంకటేశ్వరరావు. కాంగ్రెస్ పార్టీ కోసం ఆయన చేసిన కృషి అంతా ఇంతా కాదు. బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని తన అక్షరాలతో నిలబెట్టి కడిగేసిన వ్యక్తి అనం చిన్న వెంకటేశ్వరరావు. ఇప్పటికీ బిఆర్ఎస్ పార్టీ ఎక్కడికిపోయారు మేదావులారా? అంటూ చూపించే పోస్టర్‌లో మొదటి వ్యక్తి అనం చిన్నివెంకటేశ్వరరావు. అనేకసార్లు ఆయనపై హత్యాయత్నాలు జరిగాయి. ఏకంగా ఎప్పుడో ఎన్ కౌంటర్ చేస్తారేమో అనే అనుమానం కూడా కలిగింది. ఉదయం వేళ వాకింగ్‌కు వెళ్తుంటే ఎత్తుకుపోయిన సందర్భాలున్నాయి. అలా బిఆర్ఎస్ మీద పోరాటం చేస్తూ, కాంగ్రెస్ అదికారంలోకి రావడానికి ప్రాణాలకు తెగించిన అనం చిన్ని వెంకటేశ్వరరావుకు గుర్తింపేది. తెలంగాణలో కాంగ్రెస్ వల్లనే ప్రజా పరిపాలన సాధ్యమని నమ్మిన అనం చిన్ని వెంకటేశ్వరరావుకు ఏం మిగిలింది. ఆయన పదవుల కోసం ఏనాడు ఆశపడలేదు. పదవుల కోసం వెంపర్లాడలేదు. అయినా ప్రభుత్వం గుర్తింపు కూడా ఇవ్వకపోవడం విచారకరం. అలాగే బిఆర్ఎస్ మీద యుద్దం చేసిన తొలి వెలుగు రఘు కూడా ప్రాణాలకు తెగించి పనిచేశారు. అరెస్టులు చేసినా, బెదిరింపులకు గురిచేసినా వెరవలేదు. జైలుజీవితానికి కూడా భయపడలేదు. ఎన్ని కేసులు పెట్టుకుంటారో పెట్టుకోండని సవాలు విసిరారు. బిఆర్ఎస్‌ను ఓడించేదాకా అక్షర పోరాటం చేశారు. మరో తెలంగాణ ఉద్యమ కారుడు పృద్వీరాజ్ ఇప్పటికీ తెలంగాణ అస్దిత్వం కోసం ఆరాటపడుతున్న ఉద్యమకారులలో ఒకరు. ఆయన కూడా బిఆర్ఎస్ మీద అలుపెరగని పోరాటం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి కృషి చేశారు. కాని కాంగ్రెస్ ప్రభుత్వంలో పదవులు అందుకుంటున్న వాళ్లు తెలంగాణ ఉద్యమకారులు కాదు. కాంగ్రెస్ కోసం పనిచేసిన వాళ్లు కాదు. కేవలం అటు ముచ్చట్లు ఇటు, ఇటు ముచ్చట్లు అటు చెప్పి చెవులు కొరికే బ్యాచ్‌కు పదవులు వస్తున్నాయి. త్యాగాలు ఒకరికి, బోగాలు మరొకరి అంటే ఇదే!!

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999